# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక జూన్ 2011 ₹ 20



మాయ జూదం

# మిసిమి

మాసపత్రిక

"All that we are is the product of what we have thought"
- *Dammapada.*

**సంపుటి 22** **జూన్ 2011** **సంచిక 6**



*ప్రధాన సంపాదకుడు*
చెన్నూరు ఆంజనేయ రెడ్డి

*రెసిడెంట్ ఎడిటర్*
వల్లభనేని అశ్వినీకుమార్

*సహాయ సంపాదకుడు*
కాంౖడేగుల నాగేశ్వర రావు

*సమాలోచక మండలి*
అన్నపరెడ్డి బుద్ధఘోషుడు
డాక్టర్ జె. లక్ష్మిరెడ్డి
డాక్టర్ జయధీర్ తిరుమల రావు
డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి
కుర్రా జితేంద్రబాబు
ముంగర జాషువ

*సంస్థాపక సంపాదకులు*
**రవీంద్రనాథ్ ఆలపాటి**



*Printed & Published by*
Bapanna Alapati
at **Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536
E-mail : misimi_monthly@yahoo.in
Visit us at : www.misimi-monthly.com

ప్రతి : ₹20 సంవత్సరానికి : ₹200
విదేశాలకు ప్రతి : $ 2.50 సంవత్సరానికి : $ 25
e-magazine : www.kinige.com

*మీ చందా* **మిసిమి** *పేర పై చిరునామాకు పంపండి.*
మరిన్ని వివరాలకు 64వ పుట చూడండి.


# ఈ నెల...


కమ్మతెమ్మెరలు ........ 3

ఆనంద కుమారస్వామి ........ 5
- *కాంౖడేగుల నాగేశ్వర రావు*

పదాలు, పథాలూ ఓ పదేళ్ళూ-2 ........ 10
- *వేగుంట మోహనప్రసాద్*

చారిత్రక నాటకాలు ........ 15
- *విరియాల లక్ష్మీపతి*

కన్నడ వచన సాహిత్యం ........ 18
- *దీవి సుబ్బారావు*

ముళ్ళపొద - పూలబాట ........ 23
- *కనగిరి విమలమ్మ*

ప్రసార మాధ్యమాల పతనం ........ 25
- *కులదీప్ నాయర్*

గాన గంధర్వ - బాలమురళీ కృష్ణ ........ 32
- *పాలగుమ్మి విశ్వనాథం*

నోబెల్ బహుమతి కథ ........ 41
- *'మిసిమి'*

శంకరంబాడి సుందరాచారి లేఖ ........ 46

ప్రేమించడం సులువే - పెళ్ళే కష్టం! ........ 49
- *కె. రామలక్ష్మి*

ఆరోహణ-4 ........ 52
- *ముక్తవరం పార్థసారథి*

చదవండి (పుస్తక పరిచయం) ........ 61


*ముఖచిత్రం* : హంసలేఖ
*రెండవ అట్ట* : మాయ జూదం
*మూడవ అట్ట* : కష్టాల కౌగిలి

***నల-దమయంతి** ప్రణయ కథనం:*
*వి.ఏ.జెకోస్కాజి రష్యన్ అనువాదానికి (1954) ఫెన్‌బర్గ్ వేసిన అపురూప చిత్రాలు...*

*చివరి అట్ట* : అందాలరాశి ఎలిజబెత్ టేలర్

*(వివరాలు 48వ పేజీలో)*

ఏడాది క్రితం **మిసిమి** సంపాదకులం సంచిక తీరుతెన్నులు పునర్మూల్యాంకనం చేయ సంకల్పించి, అభిప్రాయాలు, ఆలోచనలు పంచుకుని చర్చలు చేశాము.

తరువాత పరిమాణం, పరిమితులు నియమించుకుని నూతనరీతిలో పాఠకుల ముందుకు **మిసిమి**ని తీసుకువచ్చాము. మార్పులు ఆహ్లాదకరంగా వున్నాయని, వ్యాసాలు చదివేందుకు సరళంగావున్నాయని, విషయసూచికలు సమాజహితం కోరే విధంగా ఉన్నాయని, రూపురేఖలు కనులకింపుగా వున్నాయనీ ఎక్కువ శాతం పాఠకులు తమ ఉత్తరాల ద్వారా తెలియజేశారు. ఇంత మార్పు అవసరమా? ఇది మేధావుల పత్రిక కదా అన్నవారూ లేకపోలేదు. ఇప్పటికి పన్నెండు సంచికలు క్రొత్తమూసలో వచ్చినా, మేము ప్రతినెలా ఒక పరీక్షగానే చూస్తున్నాము. ఈ ప్రస్థానంలో ఎందరో రచయితలు, వ్యాసకర్తలు **మిసిమి** కి సహకరించి ప్రోత్సహించారు. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ–వారి సహకారాన్ని ఆహ్వానిస్తున్నాము.

మేము ముఖ్యంగా దృష్టిపెట్టింది–తెలుగునుడికారం, జాతిచరిత్ర, వ్యక్తుల కథనాలు, ప్రపంచ, జాతీయ సాహిత్యం–ఇవేగాక సంగీత, నాటక, నృత్యరూపకాలపై కూడా వీలయినంత సమాచారం అందించాలనే ప్రయత్నం చేస్తున్నాము. అయితే సాహిత్యపరంగా ఎటువంటి కొరత రాకపోయినా, మిగతా సారస్వత శాఖలపరమైన రచనలు అంతగా అందుబాటులో లేకపోవటం–ఆ విధంగా పాఠకులకు పూర్తి న్యాయం చేయలేకపోతున్నామనే ఇబ్బందికి గురికాక తప్పటంలేదు. నాటకం, శాస్త్రీయ సంగీతం–వివిధ నాట్యరీతుల గురించి వ్రాసేవారిని గుర్తించి వారి సహకారాన్ని పొందటం మాకు సంకటంగానే వుంటోంది.

ఇక భాష విషయంలో ప్రత్యేకంగా చెప్పవలసింది ఏముంది? ఇప్పటికీ నన్నయ్య, తిక్కనాది ప్రబంధకవుల కవితారీతులు – శ్రీనాథ, సోమనాథకవుల ప్రౌఢిమను తెలియజెప్పే విశ్వవిద్యాలయ సెమినార్ పత్రాలే వస్తున్నాయి–లేదా గురజాడ అప్పారావు కన్యాశుల్కం, శ్రీరంగపు శ్రీనివాసరావు మహాప్రస్థానమే ప్రధాన వస్తువులైన ‘ఆధునిక’ వ్యాసకర్తల రచనలూ వస్తున్నాయి. గురు–శిష్య ప్రచార వ్యాసపరంపరలకు అంతగా ఎదురు చూడవలసిన పని వుండటం లేదు.

గత దశాబ్దపు కవితారీతులు–కథా సంకలనాలు, నవలా పోకడల గురించి మదింపుజేసే ప్రయత్నం కూడా చేస్తున్నాము. ఇప్పటికి వచన కవితల తీరుతెన్నులు మూల్యాంకనం కొంతవరకు ఇవ్వగలిగాము. ఇంకా కథ–నవలల విషయాలలో మా ప్రయత్నం–అభ్యర్థనలతోనే నడుస్తోంది.

ఎంతో ఉత్సాహంతో ‘కవిత’లను ప్రోత్సహించాం. ఉద్విగ్నత, భావసాంద్రత ఏ విధంగా వుంటే పాఠకులను చదివించగలమో తీరూ–తెన్నూ చూపే కవితలను అందించాం. లబ్ధ ప్రతిష్ఠుల కవితావాహినులే మమ్మలను ముంచెత్తుతున్నాయి గాని, మా ప్రయత్నం అంతగా సఫలం కాలేదనే అంగీకరిస్తున్నాము.

ఈ సంచికలో ప్రముఖమైన ప్రసంగ వ్యాసం కులదీప్ నాయర్‌ది. అఖండ భారతాన్ని చీలికలవడం కళ్లారా చూసిన పాత్రికేయుడు–మహాత్ముని చివరి క్షణాలను దగ్గరగా చూడగలిగిన ప్రత్యక్ష సాక్షి–నేటి ప్రసార మాధ్యమాల దుస్థితి–దిగజారుడు తనం గురించి ఆయన ఆవేదన అర్థం చేసుకోవచ్చు. అంతకంటే దారుణం–ఏ దేశ స్వాతంత్ర్యం కోసం–స్వపరిపాలనకోసం అసువులు బాసిన బాపు–ఆశయం ఇప్పటి ప్రజాస్వామ్యపు విపరీత ధోరణులు–వాక్ స్వాతంత్ర్యం పేరుతో మాధ్యమాలు సృష్టిస్తున్న గందరగోళ పరిస్థితులు, అదే దేశాన్ని ఎంత అధోగతికి మళ్లిస్తున్నాయో ఆలోచిస్తే–‘సత్యాగ్రహం’ కలుగుతుంది. ప్రపంచంలో మరోచోట ప్రజాస్వామ్యం కోసం తిరుగుబాట్లు జరుగుతున్నాయి–మనదేశంలో ప్రజాస్వామ్యపు దుష్పరిపాలనపై హజారే లాంటి వాళ్లు తిరుగుబాటు చేయాల్సివస్తోంది!



**మిసిమి** పుటలను విలువైన, కాలాతీతమైన పరిశోధక, చారిత్రక, మానవశాస్త్రపరమైన రచనలతో పరిపుష్టం చేయాలని, ‘చింతనాత్మక సారస్వతం’తో పాఠకులకు మరింత చేరువకావాలనే ప్రయత్నంతో మరో సంవత్సరంలో ఈ **‘పునర్వికాస సంచిక’**తో అడుగు పెడుతున్నాము.

**– సంపాదకులు**

# కమ్మతెమ్మెరలు

**ఉ**త్తరాలతో పలకరించే పాఠకులకు అభివందనాలు. ఎంతో ఆసక్తితో
**మిసిమి** చదివి మీ అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్రాస్తున్నందుకు
మా ఆనందాన్ని తెలుపుతూ, చేవగలిగిన ఉత్తరానికి **'వేమన ఉపదేశామృతం'**
పుస్తకం బహుమానంగా పంపుతున్నాము!

✶ "...ఆలపాటి రవీంద్రనాథ్ అందించిన 'మిసిమి' సాంప్రదాయాన్ని ఇప్పటికీ అద్భుతంగా, నిరంతరాయంగా పాఠకులకు అందిస్తున్నందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఇప్పుడు అభ్యుదయకరమైన విలువలతో వస్తున్న సంచికలు సమయబద్ధంగా నా చేతికి అందుతున్నాయి. ప్రతిసంచిక ఎంతో రుచికరమైన భోజనంలా, వీనులవిందైన స్వర సమ్మేళనంలా, కనులపండుగైన ఇంద్రధనుస్సులా కంటికి, బుద్ధికి, హృదయానికి ఆనందాన్నిస్తున్నది. వ్యాసాలన్నీ విలువైన సమాచారంతో, సరళమైన భాషతో మారుతున్న కాలంతో సమాంతరంగావున్నా–మేథోపరంగా రాజీ పడకుండానే సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తున్నాయి.

...ఇప్పటి సంచికలోని ముళ్ళపూడి వెంకటరమణ, మిక్కిలినేని రాధాకృష్ణల వ్యక్తిత్వాలను ఎంతో మెలుకువతో ఆవిష్కరించారు.. ఎప్పటివో ఫోటోలు వారి డ్రాయింగులు ప్రేమతో చూపించారు... ఇంక మీరు ముద్రించే అట్టమీది బొమ్మలు కళాత్మకంగా, కంటికింపుగా వుంటున్నాయి.

... రామలక్ష్మి 'పెళ్లిగోల' చదవటానికి హాయిగా వుంది. ఆమె 'తెలుగు స్వతంత్ర'లో అప్పటిగొప్ప పాత్రికేయులు ఖాసా సుబ్బారావు సంపాదకత్వంలో పనిచేశారు... ఈ గొలుసు కత ఇంకావుందా?

...రవీంద్రనాథ్ సంప్రదాయాన్ని శ్రద్ధగా కొనసాగిస్తున్నందుకు, *'మిసిమి'ని సాహితీ ప్రపంచంలో ఒక శక్తిగా నిలబెడుతున్నందుకు నా అభినందనలు...*" **– పి. వామనరావు,** *సంపాదకులు :* న్యూ స్వతంత్రటైమ్స్, హైదరాబాద్.

✶ "...నేను 'మిసిమి' పత్రికకు చందాదారునిగా చేరాను. అందువల్ల పత్రిక ప్రతి నెల ఠంచనుగా ఒకటో తేదికి వచ్చేస్తుంది. *ఏదో ఆషామాషీ పత్రికలాగా పక్కన పడేద్దామంటే కుదరకుండా, దాని నిండా ఆసక్తికరమైన, విజ్ఞాన దాయకమైన సమకాలీన విషయాలపై చవులూరించు వ్యాసాలు అచ్చేస్తారు. చదవక తప్పదు.* ఒకసారి చదివితే ప్రతీసారి అదే రంధి. కానీ, ఈ పత్రికలో అక్షర ప్రమాణము మధ్యతరగతి బ్రతుకు విలువలాగ కుంచించుకు పోతూంది. మరి మా దృష్టి లోపము రాజకీయ కలల బేహరుల (స్విస్) బాంకు అక్కౌంట్‌లా పెరిగిపోతుంది. The twain shall never meet అన్నట్టుంది మా పరిస్థితి. అందుచేత ఒక సలహా ఇవ్వదలిచాను మీకు. అడగక ఇచ్చిన సలహా వద్దు అనకుండా ఆలోచించమని ప్రార్థన. 67 ఏళ్ళు, ఆరునెలల 17 రోజులు దాటిన చందాదారులకు ఉచితముగా ఒక magnifier అనగా భూతద్దము ఇస్తే భేషుగ్గా ఉంటుంది. వయోపరిమాణము కచ్చితముగా పాటింపవలెనని ప్రార్థన. నా వయసేమిటో తెలిసిపోయుంటుంది.

...విషయానికొస్తే, ముఖ్యంగా లగడపాటి వారి "ఎక్కడ గొట్టో అక్కడ నట్టు" నన్నాకర్షించింది. గొట్టు అంటే కష్టమనీ, తద్వారా bore అనీ, నట్టంటే ఆగుతూ, ఆగుతూ అదే break లతో అని ఇప్పటికీ ఉచ్ఛతమ గణితాచార్యులకు స్వానుభవము మీద తెలిసినదే. "బాబూ అక్కరకు రాని చుట్టము" పద్యం చెప్పు అంటే, "నట్టు నట్టుగా వచ్చు" అన్న జవాబు సామాన్యమే. జాషువాగారి పద్యంలో పెరుగుతోటకూర వాడకం ఆశ్చర్యము రెండు కారణాలవల్ల. ఒకటి ఆ భావానికి వాడే పదము సామాన్యంగా "నేతిబీరకాయలో నెయ్యి." నేతిబీరకాయను మరాఠీలో 'పార్శీ దోడ్కా' అంటారు.

వాళ్ళ నుడికారములో కూడా దీనిని ఇదే విధంగా ఉపయోగించటం కద్దు. పెరుగుతోటకూర పెరుగువలె నున్ననైనదని కాదు, పెరగటానికి దోహదమని–పెరుగు తోటకూర, బలహీనులకుపమానంగా తోటకూర కాడవలె వేలాడుతున్నదంటారు. రెండు కూరలు వేరు తోటలవి...” **– ఆచార్య సముద్రాల వేంకట కృష్ణ,** విశాఖ.

✶ “...డా॥ కొత్త సచ్చిదానందమూర్తిగారి రచనలను తెలుగులో పరిశీలనపరంగా, సరళమైన అనువాదంగా ప్రచురించిన పాఠకులకు ఉపయోగపడుతుంది. వారి ప్రచురణలు ఎక్కువ ఇంగ్లీషులో ఉన్నవని తలంచెదను (నోరు తిరగని పదాలను సరళంగా మార్పు చేయటం అవసరం. ఉదా: శ్రుత్యర్థను – శుతి అర్థంగానో మరో సరళమైన పదం వాడిన బాగుండేది). *భారతీయ ముస్లింలు* – యధార్థాలను కప్పిపుచ్చుట జరిగింది. గోదా సంఘటన – న్యాయస్థానం తీర్పు, పార్లమెంటుపై ముస్లింల ఉగ్రవాదుల దాడులు – బాంబు ప్రేలుళ్లు, దేవాలయాలపై దాడులు, ఎవరి ద్వారా జరుగుతున్నవి? ఈ నిజాలను కప్పిపుచ్చలేము. ఇటువంటి రచనలను ‘మిసిమి’ ప్రచురించుట విరమించు కోవటం మంచిది. *నెపోలియన్ గురించి మరికొన్ని వివరాలు*–వ్యాసరూపంలో తీసికొని రావటం ఆశిస్తాను. *ప్రార్థన* – వయస్సుతో నిమిత్తంలేకుండా, చదివిన తర్వాత నవ్వకుండా ఉండలేము. ఇటువంటివి ముందుకూడా రెండు మూడు శీర్షికలు వస్తే ఆనందిస్తాము. *వాణిజ్యపరమైన ప్రకటనలులేని మాసపత్రిక తెలుగులో ‘మిసిమి’ ఒక్కటేనేమో.* అట్టలపై వస్తున్న చిత్రాలను, నేను భద్రపరచి, అభిరుచి ఉన్న విద్యార్థులకు (విదేశాలలోని మనవాళ్ళకు) పంపుతున్నాను...” **– కె. శేషగిరిరావు,** చెన్నై.

✶ “...పుస్తక పరిచయంలో ప్రాప్తిస్థానం వేస్తేనే ఆంధ్రేతర ప్రాంతాలలో ఉన్న పాఠకులకు సదుపాయంగా వుంటుంది. ఖరీదు, పుట సంఖ్య కూడా ఉండాలి.

‘తెలుగు పదాలు’లో సందిగ్ధ పద చర్చ చేశారు లగడపాటి సంగయ్య. వీరేకాదు, తక్కిన జిజ్ఞాసువులు చేయదగిన పని ఇది. అయితే సంగయ్య ‘పామిడి’ విషయంలో పొరబడ్డారు. వారు ఊహించినట్టు ఇందు దశావతార ప్రసక్తి లేదు. కేవలం వామన, రామ, కృష్ణ, కలికి – నాలుగవతారాలే వున్నవి. ‘చెలగి వసుధ గొలిచిన నీ పాదము’ అన్నదానికి ‘రాక్షసుని చెరనుండి విడివడి నిను భూదేవి పూజించిన’ అన్న అర్థం చెప్పుకుంటే వరాహావతారంతో అయిదవతారాలు. అంతకన్న దారుణమైన పొరపాటు ‘పామిడి’ పదమునకు ‘రికాబు’ అన్న అర్థం చెప్పటం. ఈ ‘పామిడి’కి అడ్డమార లేక, ఉద్దండముగా అన్న అర్థం 35 సంవత్సరాల కిందటనే సముద్రాల లక్ష్మణయ్య చెప్పటమేకాక అన్నమయ్య సంకీర్తనలో మరొక దానిని యెత్తిచూపారు “పామిడి కోరికలకు బంట్లైన వారలు (7–27).” శ్రీహరి నిఘంటువులో అర్థము ఇవ్వలేదు కాని మరొక సంకీర్తన ఉదహరించారు.

*“బూమెల నీవాడుకొన్న బొమ్మచారి తనమెల్ల ‘పామిడి’ గొల్లతలందే పచ్చిదేరేంబదరా!”* ఈ మూడు సంకీర్తనలలోనూ లక్ష్మణయ్యగారి అర్థాలే సమంజసం. రికాబు అన్న అర్థంచెప్పడం హాస్యాస్పదమే...” **– వి.ఎ.కె. రంగారావు,** మద్రాస్.

✶ “...విశ్వవిజేత ‘నెపోలియన్ బొనాపార్టీ’ ముఖచిత్రం వెలువడిన మార్చి నెల (2011) ‘మిసిమి’ మాసపత్రిక ఆసాంతం ఉత్సాహంగా చదివించేదిగా ఉంది. ప్రాచీన సాహిత్యం–చరిత్ర, కళలు, ప్రపంచ సాహిత్యం వగైరాలతో పరిచయంలేనివారికి ఓ మార్గదర్శిగా, గతానికి, వర్తమానానికి వారధిగా ఉండి, సమాజ హితంగా, సంఘశ్రేయోభిలాషిగా ఉండి, చాలా ప్రయోజనకారిగా, మాసపత్రిక(లో)లతో *‘చింతనాత్మక సారస్వతం’ అనే పదానికి వందకి వందశాతం అర్థవంతంగా నిలచి తన స్థానాన్ని పదిలపర్చుకొంది.* పత్రికను ఇంత చక్కగా, ఆకర్షణీయంగాను వెలువరిస్తున్నందుకు నా అభినందనలు. మాది పల్లెటూరు, మా మండలంలో నా ఒక్కనికే ‘మిసిమి’ వస్తుంది. నా కర్తవ్యంగా ‘మిసిమి’ మా గ్రామంలో చదువుకున్న వారితో – మండలంలో ఆసక్తివున్న వారితో చదివించి, మళ్లీ తెచ్చుకుని భద్రపరుచుకుంటున్నాను...” **– వసుమర్తి మురళీకృష్ణ,** అర్తమూరు, బంటుమిల్లి మండలం.

✶ “...‘మిసిమి’ (ఏప్రిల్ 2011) సంచిక 15వ పేజీ ఫోటోలో ‘జముకుల కథ’ చెపుతున్న పట్టంశెట్టి ఉమామహేశ్వరరావు అని రాశారు. ఇది పొరబాటు. జముకుల కథ చెప్పింది మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారు. పట్టంశెట్టి, మాచినేని అటూ, ఇటూ వుండాలి. అప్పుడు ఆ ప్రదర్శన నేను చూశాను. జముకల కథ విన్నాను. ఆకాశవాణి విజయవాడ కేంద్రంనించి కూడా ఆ కథ ఒకసారి ప్రసారమైంది...” **– చలసాని ప్రసాద్,** విశాఖపట్నం.

అణువణువునా భారతీయత మూర్తీభవించిన

# ఆనంద కుమారస్వామి

*- కాండ్రేగుల నాగేశ్వర రావు*



**తా**త్వికుడు, చరిత్రకారుడు, బహుభాషావేత్త, చిత్రకారుడు, ఓరియంటల్ కళలపై సాధికారిత కలిగిన ఒక వ్యవస్థ యొక్క మానవరూపం “ఆనంద కెంటిష్ కుమార స్వామి.” 20వ శతాబ్దపు ప్రారంభ దశలో భారతీయ కళలు, పశ్చిమ దేశపు కళలకంటే తక్కువ స్థాయివి కలవనే అభిప్రాయం విజ్ఞులనుంచి, పామరుల వరకు ఉండేది. ఆసియా దేశపు కళలు, వాఙ్మయం మిగిలిన దేశాలకంటే ప్రాచీనమైనవని, భిన్నమైనవని, అవి ఒక తాత్విక భావజాలంతో ముడిపడి యున్నాయని, ఐరోపాదేశపు కళలతో వీటిని పోల్చకూడదని, ఒకవేళ పోల్చితే అవి వాటికంటే ప్రమాణాలలో రవ్వంత ఎక్కువేనని పాశ్చాత్యుల అభిప్రాయాలను చీల్చి చెండాడడానికి తన కలాన్ని బాణంగా ఎక్కుపెట్టిన మేధావి కుమారస్వామి. అభిప్రాయాలను ఆవేశపూరితంగా చెప్పటమే కాదు, సోపపత్తికంగా నిరూపించి, ఒక విధంగా చెప్పాలంటే వాళ్ళ కళ్ళు తెరిపించిన వాడతను.

విచిత్రమేమిటంటే ఆయన పదహారణాల భారతీయుడు కాడు, అచ్చంగా ఆసియావాసీ కాడు. పాక్, పశ్చిమల సంగమం వలన జన్మించినవాడు. తల్లి ఎలిజబెత్ క్లే బుబై ఇంగ్లండ్ దేశపు వనిత. తండ్రి ముత్తు కుమారస్వామి ఆగర్భ శ్రీమంతుడు, గొప్ప విద్యావేత్త. భారతీయ వారసత్వం కలిగిన సిలోన్ దేశ నివాసి. ‘లింకన్స్ ఇన్’ అన్న ‘బార్’ (లాయర్ల కూటమి)లో తూర్పుదేశంనుంచి ప్రవేశార్హత గలిగినవాడు. బ్రిటిష్ ప్రభుత్వనుంచి ‘నైట్ హుడ్’ను పొందిన మొట్టమొదటి ఆసియా దేశపు నివాసి, గ్రీక్, లాటిన్, పాళీ, సంస్కృతం, హిబ్రూ, ఇంగ్లీషు భాషలో నిష్ణాతుడు. ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ప్రముఖులతని సహవాసీలు. ఈ ప్రతిభావంతుని కుమారునిగా ఆనందకుమారస్వామి ఆగష్టు 22, 1877వ సంత్సరంలో సిలోన్‌లోని కొలంబోలో జన్మించాడు. ముత్తు కుమారస్వామి 43 సంవత్సరాల వయస్సులో అకస్మికంగా మరణించాడు. అప్పటికి ఆనందుని వయస్సు రెండు సంవత్సరాలు. తల్లి ఆనంద్‌ను తీసుకొని ఇంగ్లండ్ చేరుకుంది.

అక్కడ ఆనందు ‘గ్లోసెస్టర్‌షైర్’ లోని ‘వైక్లిఫ్’ కాలేజీలో చదివాడు. సైన్స్, భూగర్భశాస్త్రం అభిమాన విషయాలుగా చదువు కొనసాగింది. చదువులో అగ్రగామిగా నిలిచాడు. 23 సంవత్సరాల వయస్సులో భార్యయిన ఎథిల్ మేరీను తీసుకొని సిలోన్ చేరుకున్నాడు. ఆమె గొప్ప ఛాయా గ్రాహకురాలు. ఆనంద్ వ్రాసిన ‘మధ్యయుగపు సింహళదేశ కళ’ అన్న పుస్తకంలో ఆమె తీసిన ఛాయా చిత్రాలెన్నో వున్నాయి.

ఒక భూగర్భ శాస్త్రజ్ఞునిగా ఆనందకుమారస్వామి సిలోన్ దేశంలో వాడవాడలా కాలినడకన, రెండెడ్లబండిమీద ప్రయాణం చేస్తూ ఖనిజాలపై పరిశోధనలు సాగించాడు. 1904వ సంవత్సరంలో ‘థోరియం’ ‘యురేనియం’ కలసిన ‘థోరినౌట్ అనే కొత్త ఖనిజాన్ని కనుగొన్నాడు. అతని పరిశోధనలకు మెచ్చిన ప్రభుత్వం అతనిని ‘మినరలాజికల్ సొసైటీ’కి డైరెక్టరుగా నియమించింది. అతని పరిశోధనలను గుర్తిస్తూ లండన్ యూనివర్సిటీ 1906వ సంవత్సరంలో

డాక్టరేట్ ప్రధానం చేసింది. లండన్ యూనివర్సిటీలో ఈ గౌరవం పొందిన మొదటి వ్యక్తి కుమారస్వామి కావటం విశేషం. గుర్తింపు లభించటంతో అతను మరింతగా పరిశోధనలో నిమగ్నుడైనాడు.

సిలోన్ మినరలాజికల్ సర్వే ద్వారా ఖనిజాలకు సంబంధించిన ఎన్నో శాస్త్రీయ విషయాలను బయటకు తెచ్చాడు. ఈ విస్తృత పరిశోధనలలో దేశమంతా తిరగటంతో దేశంలో ఖనిజ సంపదేకాదు, కళాసంపద కూడా మెండుగా వుందని గ్రహించాడు. క్రమేపీ అటువైపుకు కూడా దృష్టిసారించటం మొదలయింది.

ప్రాచీన శిల్పకళా విశేషాలే కాకుండా, దారిలో కనిపించే కుమ్మరి కుండలు, వడ్రంగి కొయ్య పనితనం, కంసాలిచేతిలో లోహం దిద్దుకుంటున్న రూపాలను నిశితంగా పరిశీలించాడు. ఎన్నో యేండ్లుగా వారసత్వంగా వస్తూ ఎప్పటికప్పుడు కొత్త మెరుగులు దిద్దుకుంటున్న చేతిపనివారల కళావిశేషాల ప్రతిభకు నిరాజనం పట్టాడు. వీటిలో తనకు నచ్చిన వాటిని సేకరించాడు. ఇది ప్రపంచ ప్రజలందరికీ చాటి చెప్పాలని కంకణం కట్టుకున్నాడు.

సిలోన్ ముఖ్యపట్టణమయిన క్యాండీలో ఒక సభలో మాట్లాడుతూ, "రెండువేల సంవత్సరాలనాటి మన కళా ఔన్నత్యం, పశ్చిమదేశాల వ్యాపార ధోరణిలో నాశనమయ్యే ప్రమాదం ముంచుకొస్తుంది. మన కళావారసత్వాన్ని, జాతీయ సంపదను మనం రక్షించుకోవటమే కాదు, వాటిని భావితరాలకు అందజేయవలసిన బాధ్యత మనపై ఉంది. దానికోసం మనం, మన సంప్రదాయ కళలను కాపాడుతూ వచ్చిన చేతివృత్తులపైన ఆదరణ చూపవలసి ఉంది" అంటూ ఉద్ఘాటించాడు.

చిన్నతనం నుండే పాశ్చాత్య జీవనసరళిలో పెరిగిన ఆనందుడు, తన పితృదేశపు సంప్రదాయాన్ని అర్థంచేసుకుని, ఆనాటి పాశ్చాత్య వ్యామోహాన్ని ఖండిస్తూ, 'సిలోన్ జాతీయ వాదంగా' ఒక దానిని తెరపైకి తెస్తూ "సిలోన్ సోషల్ రిఫారమ్ సొసైటి" ని ప్రారంభించాడు. దానికి అనుగుణంగా వుండేలా "సిలోన్ నేషనల్ రివ్యూ" పేరుతో ఒక పత్రికను నడిపాడు. ప్రారంభ సంచికలోని మొదటి వ్యాసంలో హస్తకళల ప్రాముఖ్యాన్ని, అది ఎదుర్కుంటున్న పారిశ్రామికీకరణను ఖండించాడు. సామాన్య మానవునిలో సహితం, ఆలోచనలు



రవీంద్రునితో ఆనంద కుమారస్వామి

రేకెత్తించే విధంగా రచనలు చేశాడు. ఒక విధంగా జాతీయ భావాలను, ప్రజలలో స్తబ్దంగావున్న జాతీయ గౌరవాన్ని తట్టిలేపాడు. ప్రపంచమంతా ఒక్కసారి ఉలిక్కిపడేలా చేశాడు.

1907వ సంవత్సరంలో ఇంగ్లండ్ వచ్చాడు. 'బ్రాడ్ కాంప్‌డిన్' అనే చోట ఒక భవనాన్ని కొనుగోలు చేశాడు. ఇది షేక్స్‌పియర్ స్వస్థలమైన Staford - on - Avon కు అతి చేరువలో ఉంది. విలియమ్ మోరిస్ అనబడే ఒక వృత్తి కళాకారుని నుంచి ఒక పాత అచ్చుయంత్రాన్ని కొనుగోలు చేశాడు. చేతితో పనిచేసే ఈ యంత్రంతో 425 కాపీలతో "మిడీవల్ సింహలీష్ ఆర్టు" అన్న పుస్తకాన్ని రంగులలో ముద్రించి ప్రపంచానికి చూపాడు. 1908లో ప్రచురించబడ్డ ఈ పుస్తకంలో సింహళ దేశీయులకు సొంతమైన డిజైన్, ఆభరణాలు మొదలగు వాటినే కాక అక్కడ తయారయ్యే నాగలి, వ్యవసాయపు పరికరాలు, చేతివృత్తులవారు ఉపయోగించే పనిముట్లను కూడా కళాకృతిగా చూపించాడు. ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచిన ఇదే పుస్తకాన్ని సిలోన్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన తరువాత (1948) దాన్ని యధావిధిగా ఉన్నది ఉన్నట్లుగా నకలు చేసి తిరిగి ప్రచురించి ఆనంద కుమారస్వామికి నివాళులర్పించింది ఆ ప్రభుత్వం. ఇంగ్లాండులో నివసిస్తూ మధ్య మధ్యలో భారతదేశం వచ్చి విస్తృతంగా ఆనాటి భారతదేశపు మారుమూలలకు ప్రయాణించాడు. తన కంటికింపుగా కనిపించిన ప్రతి కళాత్మక

వస్తువునూ సేకరించాడు. ఆ రోజులలో ఐరోపా కళా విమర్శకులుగా ప్రఖ్యాతిగాంచిన జాన్ రస్కిన్, జాన్ బర్డ్ ఉడ్, విన్సెంట్ స్మిత్ లాంటి ఎందరో భారతీయ సంప్రదాయ కళలను కించపరుస్తూ వ్యాసాలు వ్రాసేవారు. వాస్తుశిల్పి చిత్రకారునిగా పేరుగాంచిన ఫెర్గుసన్ ఇంకొక అడుగు ముందుకువేసి, “ఇండియా వంటి పేద దేశం నుండి గొప్పకళ ఎలా ఉద్భవిస్తుంది? భారతీయకళ గ్రీసు, రోమన్ దేశపు కళాసంపద ముందు నిలువలేదు” అంటూ హేళన చేశాడు. ఇదే భావాలు సర్వత్రావ్యాపించి ఉండేవి. అన్నిటికంటే విషాదకరమైన విషయమేమిటంటే విద్యాధికులయిన భారతీయులు మౌనంగా ఈ విమర్శలను అంగీకరించేవారు తప్ప, సాంప్రదాయ కళలను విశ్లేషించి వాటి ఔన్నత్యానికి గుర్తింపు తెచ్చే స్థాయికి ప్రయత్నించేవారు కాదు. ఈ విమర్శలకు ప్రతివిమర్శ చేస్తూ, విషయాలను విశదపరుస్తూ ఆనంద కుమారస్వామి ఆనాటి కళా విమర్శకునిగా విప్లవశంఖం పూరించాడనే చెప్పవచ్చు.

ఆనంద కుమారస్వామి 1909వ సంవత్సరంలో బెనారస్ వచ్చి కొన్ని వారాలపాటు అక్కడే వుండిపోయాడు. ఒకప్పుడు మహారాష్ట్రకు గవర్నరుగా పనిచేసిన ఎస్. ప్రకాష్ బెనారస్‌లో వుండేవాడు. “అప్పుడు మా ఇంట్లో వున్న అనేక ప్రాచీన చిత్రాలు, వస్తువులు, గృహోపకరణ సామగ్రిని చూసి, వాటి గొప్పదనాన్ని కుమారస్వామి విడమరచి చెప్పేంత వరకూ అవి అంత గొప్పవని మాకు తెలియదు. మాకేకాదు, చాలామందికి తెలియదు. ఒక విధమైన భారతీయ కళాపునర్వికాసానికాయన దోహదంచేశాడు” అని పేర్కొన్నారు.

బెనారస్ నుంచి కలకత్తా వెళ్ళి అక్కడ ఠాగూరు కుటుంబానికి ఆంతరంగిక మిత్రుడయినాడు. అప్పుడు కలకత్తాలోని ఠాగూరు ఇల్లయిన ‘జోరాసాంకీ’లో ఆయన నివాసం. జాతీయోద్యమం ఉవ్వెత్తున సాగుతున్న రోజులవి. దానిలో తాను కూడా పాలుపంచుకున్నాడు. రాజకీయ స్వాతంత్ర్యంతో పాటు సామాజిక స్వతంత్ర్యంకూడా రావాలని అవి మానవ మనుగడకు అత్యవసరమని బెంగాలు ప్రాంతమంతా పయనించి ఉపన్యాసాలిచ్చారు. ఠాగూరు రచనలను సింహళీ భాషలోకి అనువాదం చేశాడు. మొదటి భార్య మరణానంతరం మరోకామెను వివాహం చేసుకున్నాడు. ఆమెకూడా బ్రిటీష్ వనితే, పేరు ఎలైస్ ఆ పేరును రతన్ (వజ్రం) దేవిగా మార్చాడు. ఆమె పట్టుబట్టి భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించింది. ఠాగూర్ ఆమె గానానికి ముగ్ధుడైనాడు. 1910వ సంవత్సరంలో బెంగాలు ప్రాంతమంతా పర్యటించాడు. ఎన్నో చిత్రాలను, లోహపు విగ్రహాలను సేకరించారు. ఏ పట్టణానికి వెళ్ళినా, పల్లెకు వెళ్ళినా ఆయన తన ఉపన్యాసాలతో విద్యాధికులయిన భారతీయ యువకులను ఆకట్టుకుంటుండే వారు. అనేకమంది విద్యార్థులు ఆయనపట్ల ఆరాధనాభావంతో ఉండేవారు.

ఆయన తాను సేకరించిన అపురూప వస్తువులు ఉంచడానికి మ్యూజియం నిర్మించాలనుకున్నాడు. దానికోసం డబ్బు సేకరించే పనిలో పడ్డాడు. ప్రభుత్వానికి విజ్ఞప్తులు



ఆనందుని రెండవ భార్య రతన్‌దేవి (ఎలైస్)

చేశాడు. అనేకమంది జమీందారులకు, ఉన్నత కుటుంబీకులకు ఆర్థిక సహాయం చేయమంటూ ఉత్తరాలు వ్రాశాడు. ఎక్కడ నుంచీ స్పందన పెద్దగా రాలేదు. చివరకు బెనారస్ హిందూ విశ్వ విద్యాలయాన్ని ఆశ్రయించాడు. అక్కడ తనను ఓరియంటల్ ఆర్ట్‌లో ఉపన్యాసకునిగా చేర్చుకోమని అభ్యర్థించాడు. అప్పటికి కొంతకాలం క్రితమే ఆ విశ్వ విద్యాలయం ప్రారంభంకావటంతో, ఆర్థికవనరుల కొరతతో ఆనందుని అభ్యర్థనను అంగీకరించ లేకపోయారు. ఒక కళాయజ్ఞం మధ్యలోనే ఆగిపోయింది.

నిరాశ, నిస్పృహలు తెలియని కుమారస్వామి తన అన్వేషణను అంతటితో ఆపలేదు. ఉత్తర భారతదేశంలోని పశ్చిమ ప్రాంతంలో ప్రయాణం చేశాడు. కాంగ్రా, పహాడీ చిత్రాలను సేకరించాడు. రాజస్థానీ, మొఘలాయి చిత్రాలు చూడడానికి ఒకేరకంగా ఉంటాయి. వాటి మధ్యనున్న సామ్యాలను, సూక్ష్మమైన బేధాలను ఉదాహరణలతో వివరణలనిస్తూ ఇంగ్లండ్ నుంచి ప్రచురింపబడుతున్న బెర్లింగటన్ మాసపత్రికలో వ్యాసాలు వ్రాశాడు. ఇది అతని కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిల్చింది.

మధ్యయుగపు కాలంలో, సింహళి దేశంలో బుద్ధుని విగ్రహం ఏ విధంగా క్రమగతిలో రూపుదిద్దుకొందో వివరిస్తూ వ్రాసిన వ్యాసానికి ముగ్ధులైన పాశ్చాత్యులు 'Ananda Kumara Swamy is an outstanding scholar in Asian Art' అని పేర్కొన్నారు. పై రెండు విషయాలపై అంతకు ముందెవరూ ఇటువంటి పరిశోధనలు చేయలేదు, అసలు ఎవరికీ అటువంటి ఆలోచన రాలేదు. 1912 వేసవిలో తిరిగి ఇంగ్లాండు చేరుకున్నాడు. భారతదేశంలో తాను జరిపిన సుదీర్ఘయాత్రా విషయాలను సంగ్రహపరుస్తూ 'Arts and Crafts of India and Cylon', 'Myths of the Hindus and the Buddhists' అనే మరో రెండు పుస్తకాలను ప్రచురించాడు. కొలంబో మ్యూజియమ్‌కు 'సింహళదేశపు లోహ విగ్రహాలు' అనే విషయంపై మోనోగ్రాఫ్ వ్రాశాడు.

నిష్పక్షపాతమైన అతని దృష్టికోణం ఎందరో పాశ్చాత్యుల నాకర్షించింది అతని స్నేహంకోసం అర్రులు చాపిన తెల్లదొరలెందరో! ఆ జాబితాలో ప్రఖ్యాత మనస్తత్వవేత్త యుంగ్ (Yung) నుంచి ప్రముఖ నృత్యకళాకారిణి ఇసదోరా డంకన్ వరకూ ఉన్నారు. ప్రముఖ అమెరికన్ చిత్రకారుడయిన Eric Grill ఆనందుని గురించి చెబుతూ, "నాకు తెలిసినంత వరకూ, ప్రస్తుతం జీవిస్తున్న వారిలో 'కళ', 'జీవితం','మతం' మొదలైన వాటిలోని సత్యాన్ని నిగ్గు తేల్చగలిగినవాడు కుమారస్వామి మాత్రమే" నన్నాడు.

'ఆసియాఖండపు కళకు సంబంధించి ఏ విషయమైనా తెలుసుకోవాలంటే ఆనంద కుమారస్వామిని అడగవలసినదే' అన్నట్లుగా కళా విమర్శనారంగంలో ఒక నానుడిని సృష్టించాడు. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన అన్ని విశ్వవిద్యాలయాలలోనూ ఆయన ప్రసంగించాడు. ప్రతిచోట విద్యార్థులే కాదు, సామాన్య ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో అతన్ని కలవడానికి, అతని ఉపన్యాసం వినడానికి హాజరయ్యేవారు. ఇంత పేరు సాధించినా భారతదేశంలో తలపెట్టిన మ్యూజియమ్ నిర్మాణ పనులు మాత్రం ఒక్క అంగుళం కూడా ముందుకుసాగలేదు.

1916వ సంవత్సరంలో అమెరికన్ బోస్టన్ యూనివర్శిటీకి ట్రస్టీగానున్న డాక్టర్ డెమ్మన్ డబ్ల్యూ రాస్ బోస్టన్‌లో మ్యూజియంను ఆయన కోరినట్లే నిర్మించడానికి, దానికి అవసరమయ్యే అన్ని ఖర్చులూ తామే భరిస్తామంటూ ఆయనను ఆహ్వానించారు. మరోగత్యంతరం లేక ఆయన దానికి తలవొగ్గాడు. ఒక గొప్ప కళాసంపద ఆసియాఖండం విడచి అమెరికా తరలిపోయింది. ఆ మ్యూజియంను "Indian and Mohammadan Art at Boston" అని పిలుస్తారు. దానికి ఆయనను కళారక్షకునిగా ఉండవలసినదిగా కోరారు. దానికి ఆయన అంగీకరించారు. ఇది గొప్ప సాంస్కృతిక విప్లవానికి దారి తీస్తుందని మొదట్లో ఎవరూ ఊహించలేదు. రాస్ ఆనందుల కలయికతో ఆసియా కళల గురించి, ఆనందుని ప్రతిభాపాటవాల గురించి అమెరికన్ ప్రజలు తెలుసుకోగలిగారు.

బోస్టన్ మ్యూజియమ్‌కు దగ్గరలోనున్న 'మయినో ఉడ్స్' అన్న అరణ్యప్రాంతంలో ఒక చెక్క గృహాన్ని నిర్మించుకుని అక్కడి పరిసరాలను ఆస్వాదిస్తూ జీవించసాగాడు. ఆయనకు ఎన్నో అభిరుచులు ఉండేవి. చేపలు పట్టడం ఆయన ఇష్టమైన హాబీలలో ఒకటి. ఆయన ఇల్లు ఒక సాంస్కృతిక దేవాలయంగా ఉండేది. నిత్యం సందర్శకులతో, అధ్యాపకులతో, విద్యార్థులతో కిటకిటలాడేది. విజ్ఞానంలోని ఎన్నో ప్రక్రియలు ఒక్కచోట కేంద్రీకృతమైనట్లుగా అనిపించేది. ఆయనపై ఎన్నో 'Anec dotes' ప్రచారంలోకి వచ్చాయి. అందరూ మృతభాషని భావిస్తున్న లాటిన్ భాషలో ఆయనొక విద్యార్థితో మాట్లాడి

(ఆ విద్యార్థి Classical Languages ని study చేస్తున్న రీసర్చి స్కాలరు) ఆశ్చర్యపరచాడు. మద్యంతో తలపోటు కలగటంతో దానిని త్యజించి ఆరోగ్యరీత్యా 'ఆప్రికాట్'తో తయారుచేసిన మద్యాన్ని మాత్రమే సేవించే వాడు.

30 సంవత్సరాల జీవితకాలం బోస్టన్‌లో గడిచి పోయినా. భారత్, సిలోన్ దేశాలకెప్పుడూ ఆయన దూరం కాలేదు. ఆయన వ్రాసిన వ్యాసాలు భారత, సిలోన్ నుంచి వచ్చే పత్రికలలో ప్రచురించబడేవి. ప్రపంచంలో కళకు సంబంధించి ఏ పుస్తకం వచ్చినా అది మొదట చేరవలసింది కుమారస్వామి లైబ్రరీకే! అమెరికన్ విద్యావేత్తలు ఆయనను 'ఋషి' (Sage) అని పిలిచేవారు.

అనేక భిన్న సంస్కృతుల మర్మమెరిగిన ఆనంద కుమారస్వామి మొత్తం 500పై చిలుకు సుదీర్ఘవ్యాసాలు వ్రాశారు. అవి భారతీయ, సింహళ, బర్మాదేశపు కళావారసత్వం గురించి కావచ్చు, రవీంద్రుని చిత్రకళలోని రేఖల గురించి కావచ్చు, బర్మాలోని పింగాణీ వస్తువుల పైనున్న కళాకృతులు గురించి కావచ్చు, అరబిక్, టర్కిష్ చిత్రలిపి గురించి కావచ్చు లేదా జావాలోని తోలుబొమ్మల గురించి కావచ్చు లేదా మరేదైనా కావచ్చు. ఆనాటి ప్రపంచంలోని లలితకళా విద్యార్థులకితనొక నియంతలాంటి ఉపాధ్యాయుడు.

బోస్టన్‌లో ఆయన తన 70వ జన్మదినోత్సవాన్ని స్నేహితులతో జరుపుకుంటున్నపుడు సింహళ ప్రభుత్వం నుంచి "నిన్ను కన్నందుకు ఈ గడ్డ గర్విస్తుంది" – ఇట్లు, Scholars, Legislators, Supreme Court Judges and Knights, అంటూ ఒక cable వచ్చింది. జన్మదినోత్సవ పండుగలో మాట్లాడుతూ. ఇప్పుడు భారతదేశం స్వతంత్రదేశం. నా ఆత్మ అక్కడే వుంది. నాశేష జీవితం అక్కడే గడపాలనుకుంటున్నా" అనే కోర్కెను వెల్లడించాడు. ప్రయాణానికి అన్ని సన్నాహాలు జరుగుతున్నాయి. అది సెప్టెంబర్ 9, 1947వ సంవత్సరం. అంతకుముందు తాను వ్రాసిన 'శివతాండవం' అన్న వ్యాసాన్ని ఒక ప్రత్యేక సంచిక కోసం విస్తృతంగా తిరిగి వ్రాస్తున్నాడు ఉన్నట్లుండి మైకం కమ్మినట్లయింది. అలానే వాలిపోయాడు. అంతా క్షణాల్లో అయిపోయింది.

ఆయన అంతిమ కోరిక (తాను ఎక్కడ మరణిస్తానో అక్కడే ఖననం చేయాలి) ననుసరించి బోస్టన్‌లోనే హైందవ సంప్రదాయానన్నుసరించి ఉత్తరక్రియలు జరిగాయి. ఆయన



ఆనంద కుమారస్వామి వేసిన చిత్రం

చితాభస్మాన్ని ఇండియా, సిలోన్‌లకు తీసుకొని వచ్చారు (ఆయన వాటినెప్పుడూ గొప్ప దేశాలని పేర్కొంటాడు). ఆయన భారతదేశానికి సంబంధించిన వివిధ కళారూపాలకు వస్తు వివరణ క్యాటలాగు తయారు చేశాడు. ఆయనొక మంచి చిత్రకారుడు కూడా తన చిత్రకళ Methodical Approach with meticulous care అంటూ ఆయన నిర్వచించాడు.

ఆయన వస్తువులున్న బోస్టన్ మ్యూజియం ఆసియన్ కళలకు సంబంధించి, భారతదేశపు వెలుపలనున్న మ్యూజియంలో అగ్రస్థానంలో ఉంది.

*'His spirit remained universal for him, everything is experience of truth and art. East and West were only different dialects in a common language.'*

మి

# పదాలు, పథాలూ ఓ పదేళ్ళు..2

- 'మో'

ఏప్రిల్ సంచిక తరువాయి

అనేక (పదేళ్ళ కవిత్వం)కు ప్రచురణ ప్రోత్సాహకుడు అమెరికాలోని సారంగ పబ్లిషర్ రాజ్ కారంచేడు అనే విదేశాంధ్రుడు. పూర్వం పెంగ్విన్ వారు పోయిట్రీ ఆఫ్ ది థర్టీస్, ఫార్టీస్ అంటూ ప్రతి పదేళ్ళకూ ఒక సంకలనాన్ని విడుదల చేసేవారు. అలాగే పెంగ్విన్ మోడర్న్ పోయిట్స్ అంటూ ఓ 30 సంకలనాలు వెంటవెంటనే అచ్చేసేవారు. ప్రతి సంకలనంలోనూ ముగ్గురు కవులుండేవారు. మరొక పద్ధతిలో - ఇతివృత్తాల్ని ఉగ్గడిస్తూ భిన్న భిన్న శతాబ్దాలలో, భిన్న భిన్న సందర్భాలలో కవులు ఏయే విషయాన్ని గురించి ఏమి రాశారూ? ఎట్లా రాశారూ? అని చూపించే సంకలనాలు కూడా అనేకం వచ్చాయి. పెంగ్విన్ కవిత్వానికి చేసిన సేవ అంతా ఇంతా కాదు. ఆక్స్‌ఫర్డ్ వాళ్ళూ కొంతదూరం వచ్చి ఆధునికత నుండి వెనకడుగు వేశారు. పెంగ్విన్ వాళ్ళూ విసుగొచ్చి మొత్తం మానేశారు.

తెలుగులో విషయ వివేచనం చేస్తూ-అక్షరం, అనుభవం, అస్తిత్వం, అలజడి, ఆందోళన, అతడు-ఆమె, ఆవలితీరం - అనంతరం అంటూ-2000-2009 దాక ఇలా ఒక సంకలనం వెలువరించడం చాలా ఆహ్వానించదగినదే. ఇందులో 182 మంది కవులున్నారు. ఇతివృత్తాలు అనేవి గిరిగీచుకొనే ఉంటాయని ఎవరూ ఎప్పుడూ చెప్పలేరు. ఓవర్‌లాప్ కావని అనలేం. కాని ఒక్కొక్క కవి, ఒక్కొక్క దార్శనికతకు ప్రసిద్ధుడవుతాడు.

కవిత్వాన్ని గురించి కవిత్వం రాయటం అవసరం. ఓ 13 మంది అలాంటి పనిచేశారు. 'అనుభవం' అనే సారాన్ని వెల్లడించిన వాళ్ళు 23 మంది. అస్తిత్వంను నిర్వచించిన వాళ్ళు మరో 21మంది. అలజడికి గురిచేసే వాళ్ళు, గురయిన కవులు 32 మంది. ఆందోళన చెందిన కవులు భారీ సంఖ్యలో 40 మంది. స్త్రీ, పురుషుల సంబంధాలను వ్యక్తిత్వాలను అద్దంలో చూపించే పనిచేసినవారు ఒక 20 వేసుకోండి. 7 గురు కీ.శే.లు కాగా, ఆవలితీరంలో జీవిస్తున్నవారు 6 గురు.

ఏది అనుభూతో, ఏది అనుభవమో, ఏది అస్తిత్వమో తేల్చి సంఖ్యాపరంగా చెప్పటం చాల చర్చనీయాంశం, క్లిష్టమైన సంగతి. ఈ మొత్తం సంకలనానికే కేంద్రీకృతమైన సమస్య ప్రపంచీకరణగా సంపాదకులు పేర్కొంటున్నారు తమ ముందు మాటలో. ఆధారభూమిక అదేనని విశ్లేషిస్తూ సంపాదకులు ఏమంటున్నారు?

1. కవిత్వం ఎవరికీ దినచర్య కాదు (ఎన్నారైలకసలుకాదు).
2. ప్రపంచీకరణ 2000 సం.లో వేగాన్ని పుంజుకొంది (మీతోబాటూ).
3. 1990లో దళిత, స్త్రీవాద, ముస్లిం మైనారిటీ ఉద్యమాలదే పై చేయి (కింది చేయి ఎవరిది?).
4. మణి ప్రవాళ భాష 'ఇంగ్లీషు' వచ్చి చేరింది (తెలుగు పూర్తిగా ఒచ్చినట్టు!).
5. హత్యలు, ఆత్మహత్యల విద్యుద్ఘాత కాలమిది (సొగసుగా మృదంగతాళం).
6. శ్రామికవర్గ పక్షపాతం బలహీనపడి ఊర్ధ్వచలన కాంక్ష పెరిగింది (సరైన ఆత్మశోధన! ఇదొక గచ్చపొద!).
7. తెలంగాణలాంటి ప్రాంతీయ ఉద్యమాలలో కూడా అగ్రవర్ణ ఆర్థిక రాజకీయాలే ఎక్కువ (వింటున్నారా?).
8. నిగూఢమైన తాత్విక భావుకవిత కవిత్వంలో అదృశ్యమైంది (మరి మాంత్రికులెవరు?)
9. వాదాలలోనూ అంతర్వివాదాలు.
   ఏది దళితత్వం? మాల / మాదిగ
   ఏది స్త్రీత్వం? అగ్రవర్ణ/ వర్గ/నిమ్న / కులం /ఉపకులం.
   ఏది తెలుగు? కోస్తా / సీమ / తెలంగాణ (సమాధానం?)

వేగుంట మోహనప్రసాద్, ఫోన్ : 9346736726

10. ప్రాంతీయత / స్థానికత్వం / మీడియా, కంప్యూటర్, పాపులర్ కల్చర్ (గొంగట్లో వెంట్రుకలు) *అయినా సరే,* అనేక *సంకలనాల్లోంచి కొన్ని మననీయ పంక్తులు:*

- మౌనం మనం  నిర్మించుకున్న తొలి సమాధి
  ఒకరి సమాధి మరొకరికి నిఘంటువు *(పెన్నా శివరామకృష్ణ)*
- సెలయేరు పొదవునా వెన్నెలే / నీరు తాగాలని వంగితే
  దోసిట్లో చందమామ *(బి. బాబా)*
- ఉయ్యాల తాళ్ళని తెంచేసారు
  ఉయ్యాల చేతుల్ని తుంచేసారు
  ఉయ్యాల కంఠాన్నే తెగేసారు *(రివేరా-గుజరాత్ గేయం)*
- కల విరిగిన సవ్వడి
  ప్రసవ వేదన పద్యూ మృత్యువు *(శిఖా ఆకాష్)*
- కన్నీళ్ళను దోసిలిపట్టి తాగడం ఒక సాహసం
  *(కాసుల ప్రతాపరెడ్డి)*
- మాకు బువ్వపెట్టే భూమే కావాలె!
  పొడయి పోయే పైసెందుకు? *(జూపాక సుభద్ర)*
- మా ఊరికో స్మశానం కావాలి *(దొగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి)*
- నేను పోలేపల్లిని
  నేను వివస్త్ర భూమిని *(డి. ఉదయభాను)*
- దేవులాడుతున్న కళ్ళు ఉసిక కుప్పలో దొరికినట్టు
  *(సుంకిరెడ్డి)*
- నేను తెలంగాణ జాతీయ పక్షిని *(జూలూరు)*
- అయినా వైట్‌హౌస్ / తెల్లటి గోడల మీద లేదుగదా
  ఒక్క రక్తపు మరక! *(మహమూద్)*
- సందూక లాంటి మనిషి కావాలిపుడు *(పసునూరి రవీందర్)*
- అనగనగా... / ఓ కథ ఉండేది
  వినే నాథుడే లేడు *(జింబో)*
- 'సెజ్ లిచ్చే అంతిమ బహుమానం మా అంత్యక్రియలే
  *(నాళేశ్వరం)*
- అప్పుడప్పుడు శరీరం
  అశ్రువైతే మంచిది *(పాపినేని)*



పాపినేని

- అతను ఏక్‌దిన్ కా సుల్తాన్
  ఆమె చార్‌దిన్ కీ దుల్హన్ – *(ఎన్నెస్ ఖలందర్)*
- నిశ్శబ్దం... పావురం నుంచి వాలే... ఈక
  వాక్యమూ శోకమూ...
  ఎండ చలి...చీకటి ధ్వని... మాట *(సిద్ధార్థ)*
- సిద్ధ పద్ధ మృత్యువుకు విషమే అమృతం *(లాలస)*
- నన్ను నేను మోసుకుంటూ వెళ్ళిపోతాను *(సౌభాగ్య)*

**ఆగ్రహస్వరాలు :** హిందూమతం, మానవుల్ని, మనసుల్ని ముక్కలు ముక్కలు చేసింది. ఇది నీ వృత్తి, ఇది నీ వ్యాపకం అని వర్ణాలుగా విభజించింది. వృత్తినిబట్టే ప్రవృత్తి అనికూడ నిర్ధారించింది. ఈ భావన మీద నిరసనే దళిత కవితగా పెల్లుబికింది. ఆ నిరసన ఒక్కొక్కసారి సంస్కార రహితంగానూ, అశ్లీల పదజాలంతోనూ వ్యక్తమయింది. ఆ ఆగ్రహం **మద్దూరి నగేష్‌బాబు** కవిత్వంలో హద్దుమీరి పోయినప్పటికీ అతన్ని నల్ల క్రీస్తుగానూ, మహర్ మోజెస్‌గానూ, అతని కవిత్వాన్ని అసంకల్పిత ప్రతీకార చర్యగానూ వర్ణిస్తాడు కవి **శివసాగర్.** ***నరలోక ప్రార్థన గ్రంథం 2002***లో వెలువడింది. ఇతని ప్రత్యర్థి మాదిగ దండోరా కవులు, ప్రత్యేక తెలంగాణా వాదులూ కూడ.



ఎండ్లూరి సుధాకర్

**ఎండ్లూరి సుధాకర్** *'నల్ల ద్రాక్ష పందిరి'* లో poetry, piety, pity, protest ఉన్నాయని తల్లావఝ్ఝల పతంజలిశాస్త్రి, universal appeal ఉన్నదని వడలి మందేశ్వరరావు కితాబులిచ్చారు. ఆయన పుచ్చుకున్న కెరీరిజం పరాకాష్ట!



శిఖామణి

**శిఖామణి** ఇటీవలి కవితా సంకలనం ***తవ్వకం.*** దళిత తత్వాన్నించి ఇంకా విశాలమైన మానవత్వ తత్వానికి ప్రయాణిస్తున్నాడు శిఖామణి.

**తుల్లిమల్లి విల్సన్ సుధాకర్** *'దళిత వ్యాకరణం'* సంకలనాన్ని ప్రచురించినప్పటికీ ఇతనిది అంతర్జాతీయ స్పృహే గానీ, గిరిగీచుకొన్న స్థానికీయత కాదు. మార్జినలిజమ్ పేరున షెడ్యూల్డ్ కాస్ట్ కవులు దళిత కవిత్వాన్ని హైజాక్ చేసారనే ఆరోపణ ఇప్పటికీ ఉంది. కులాల్లోనే ఉపకులాలున్నంతకాలం ఈ అంతర్గత వైరుధ్యం పోదు.

ఇదే సమయంలో *'మాల బ్రాహ్మల దళిత దాష్టీకం'* అంటూ ఎదురు తిరిగాడు **ప్రసేన్.** ఇతని రచనలలోని పారడాక్స్‌ని విశ్లేషించాడు **జి. లక్ష్మీ నరసయ్య.** ఇతని రచన

ఏదైనా 'కుంభగత దీపకళిక' అని వర్ణించాడు **సోమసుందర్. ప్రసేన్ సర్వస్వం** 2005లో ననుచేరింది. ఆధునికాంతర కవిత తెలుగులో ఏ ఒక్కరివల్లనో వచ్చిందని నిర్దిష్టంగా చెప్పటం కష్టమేగానీ, డిక్షన్‌లో, స్వరంలో, ఎత్తుగడలో, నిర్వహణలో వ్యాకరణ నిరాకరణలో పదాల పోహళింపుని విరిచి చెరిచి ఒక సామూహిక అవ్యక్త ధ్వనిగా చూపించాడు ప్రసేన్ తన సర్వస్వంలో.

ఇక ఇతని మిత్ర బృందంలోని ఒకరైన **వంశీకృష్ణ** తన సంకలనం ***కొన్ని నేనులు***లో ప్రేమ కవిత్వంగా కన్పించే తాత్వికతను ప్రతిపాదిస్తూ ప్రేమను అభాస చేసాడనుకొంటా. మిత్రత్రయంలో మరో కవి **సీతారాం** ఇటీవలి సంకలనం ***'కుప్పం కవితలు'.*** ఈ గ్రంథంలో ఇతని ప్రయోగ వాదం అంతరించటం చూస్తాం.



యాకూబ్

**యాకూబ్ ప్రవహించే జ్ఞాపకం** నుండి ***ఎడతెగని ప్రయాణం*** దాకా వచ్చాడు. కాని ఇంకా వాక్యం పదును తేరలేదు. వీరందరి మధ్య మరో నూత్న కవి దూరాడు. తన ***'అసంబద్ధ కల'*** (2009)తో **ఎం.వి రమణ,** దాచుకున్న నెమలికన్ను అనే రూపకం కవులు రాసీ రాసీ అరిగిపోయింది రమణా!

***ఒక జననం ఒక మరణం*** (2005)ని నిజం చేశాడు **గుడిహాళం రఘునాథం** 2010లో.

– **"క్షమించు ; ఇది నా చివరి ఆత్మహత్య**
**ఇక ఎప్పుడూ మృత్యు ప్రస్థావన ఉండదు"** అంటూ ***ఒక వెళ్ళిపోతాను*** అన్నది **ఎం.ఎస్. నాయుడు.** ఇతనిది భాషాంతర్గత శూన్యవాదం. అసలు ఒక వెళ్ళిపోతాను అనే మాటకు అర్థం ఏ భాషాశాస్త్రజ్ఞుడైనా విప్పిచెప్పగలడా? వ్యాకరణం సూత్రం ఏదైనా సమర్థిస్తుందా? ఇతనిది అనన్వయ భాష.

– **నిశ్చలంగా నిర్మలంగా / లంగా ఎత్తుకుంటాను ఆకాశం వరకు**

– **రంధ్రందానికీ మధ్య వెడల్పు నీడలు**

– **అతడి యోనినీ ఆమె శిశ్నాన్నీ తాకి**
**వొచ్చి వెళ్తూనో, వెళ్తూ వొస్తూనో వున్నాం**

అని రాసిన కవే – **పసి నవ్వుముందు / మోకరిల్లి ఉన్నాను** – అనీ అనగలడు.

**నకులుని ఆత్మకథ** హెచ్చార్కె భవిష్యత్ కవిత్వానికిచ్చిన గొప్ప వాగ్దానం. నిర్మాణం / విధ్వంసం; వ్యక్తి / సమూహం మధ్య ఎప్పుడూ ఇతనిది విశిష్టాద్వైతం. ఉద్యమాల లోపలా బయటా ఉండే స్వరూప స్వభావాల్ని విశ్లేషిస్తాడు. 'హోవరించిన', 'స్వాత్వికం', 'ఉందామా ఉండకుందామా' 'మబ్బుల చితిమీద చందమామల్ని చింతించడం,' 'విశ్వాసంమీద విశ్వాసం లేదు', 'శవం ఒక్కటే నిజాయితీగా ఏడుస్తుంది', 'సెక్సీగా ఆలయశిఖరం', 'యినుప జాయింట్ల వాక్యాలు' లాంటివి ఇతని పద ప్రయోగాలు!

**విషాద మోహనం కొప్పర్తి** కవిత్వంలో భయద సౌందర్యం ఉంటుంది. ఒక రహస్యనది అంతర్వాహినిగా ప్రవహిస్తూంటుంది, అపుడపుడూ ఒక అగ్ని విన్పిస్తూంటుంది.

**ఎమ్ శ్రీధర్** స్వదస్తూరితో ***'మట్టికన్ను'*** (2008) అనే స్వీయ కవితా సంకలనాన్ని ప్రచురిస్తూ ఒక ముఖ్యమైన సమస్యను లేవనెత్తాడు. అది – "పోస్ట్ స్ట్రక్చరలిజం ప్రకారం భాష ఆలోచనల్ని నిర్దేశిస్తే, ద్విభాషా సృజన సందర్భంలో రెండిటిలో ఏ భాష ఆలోచనలకు రూపాన్నిస్తుంది? వస్తు స్వభావాన్ని బట్టి భాష నిర్దేశమవుతుందా? భాష మొదట ఎన్నుకోబడి వస్తువు స్వరూపాన్ని నిర్ణయిస్తుందా? ఆలోచనలన్నీ మాతృభాషలోనే పుట్టి రెండో భాషలోని అనువాదాలవుతాయా?" తెలిసినవారు చెప్పొచ్చు!

***'రెండోపాత్ర'*** **విన్నకోట రవిశంకర్‌ది.** ఈ పద్యాలెలా చదవాలో **వెల్చేరు నారాయణరావు** చెప్పారు. చిట్టచివరికి 'నెమ్మదిగా చదవండి. పైకి చప్పుడు చేయకుండా...' అంటూ. నిశ్శబ్దమైన శబ్ద శక్తి ఉందనీ సున్నితమైన బలం ఉందనీ స్నేహ వాక్యం పలికారు ఈ ఎన్.ఆర్.ఐ., కవికి. రవిశంకర్ ఇస్మాయిల్ రీతి కవిత్వంలోంచి వచ్చారనిపిస్తుంది.



పద్మలత

మరొక ఎన్.ఆర్.ఐ. కవయిత్రి **పద్మలత** ***'మరో శాకుంతలం'*** కి నారా చివరిమాట రాశారు. పద్మలత కవితల్లో వాగ్రూపం లేని మాటలున్నాయనీ కవిత్వం ఆ మాటలకి అనుభవాల ఆకార మిస్తుందనీ, ఆ తర్వాతే ఆ మాటలకు ఓ అర్థం వస్తుందనీ, ఆ పిమ్మట అర్థాలన్నీ ఊహలవుతాయనీ ఆకారం తొడుక్కున్న ఊహలకు ఓ ఉనికి ఏర్పడుతుందనీన్ను (నచ్చిన వారిని ఈయన ఇలా చాల అలౌకికంగా మెచ్చుతారని చాలా ప్రసిద్ధి!).

మౌనమొక రహస్య సంభాషణ, నిశ్శబ్ద నిష్క్రమణ, ఒక కొనసాగింపు – అంటూ తన రెండో సంకలనం ***'మృగన'*** 2009లో తెచ్చింది **విమల**. అసలు 'మృగన' అనే పదానికి అర్థం స్ఫురించే కవిత ఒక్కటీ కనపడటం లేదు. నిఘంటువులోనూ కనపడదు. మృగన అంటే మృగతృష్ణలోంచి వచ్చిందేమో, ఎడారి నీరేమోనని నా ఊహ. లేదా లేడిని వేటాడే ప్రక్రియేమో?

తెలుగుతనం మీద బెంగ తగ్గని మరో ఎన్.ఆర్.ఐ. కవయిత్రి **వైదేహీ శశిధర్** ***'నిద్రిత నగరం'*** (2009)లో విశాఖపట్నం కళ్ళముందు తచ్చాడుతుంది. ఆమె 'జ్ఞాపకాల భోగి మంటలు'లో మనం కూడా మనస్సుల్ని వెచ్చజేసుకోవచ్చు

పూర్వపు స్త్రీవాద కవిత్వ పటుత్వానికి ఒకరిద్దరు ప్రత్యామ్నాయ సైణ్యాన్ని (సైణ్యము: స్త్రీ ధైర్యం పౌరుషంలాగా) ప్రతిపాదిస్తున్న కవయిత్రులు – **పసుపులేటి గీత చమన్, సుజాత పట్వారీ పుప్పొడి.**

- **పురుషాంగమే కాదు / హృదయమూ స్ఖలించాలి**
- **కడుపులో వామనావతారం**
  **మూడోపాదం ఎక్కడ పెట్టాలని అడుగుతోంది.**
- **పసితనం చివరిసారిగా పక్కతడిపినట్టు**
  **నన్ను తడిపేసిన ఎర్రటి చెమ్మలో**
  **నేనే ఒక గాయమై నెత్తురోడాను (పసుపులేటి గీత)**

**పుప్పొడి** కవయిత్రి వాడిన కొత్తపదం ***'నెచ్చెలుడు.'*** 'ఇన్ విజిలెన్స్' అనేపదం కూడా అలాంటిదే. ఇప్పుపూల మహిమలో మగకవులంతా 'నాలుక జారుబండమీద / నేను నేనంటూ జారిపోతున్నారు' అని మందహాసంతో కోపించగల దీవిడ.

**అంతర్ముఖీనత:** దాదాపు ప్రపంచ దేశాలన్నీ అనేక పర్యాయాలు చుట్టచుట్టి వచ్చినా (కవి తిరక్క చెడ్డాడు), ఆయా భౌతిక సుఖాల 'అసత్యపు ఆనంద హేలలోంచి', 'అధోగహనాంతర మాయామోహం' నుంచీ, 'నిర్వేద నిర్వాణ క్షణ భంగురా'ల్నించీ – నీ నుంచి నువ్వు బయట పడమంటున్నాడు ***'నాలోనేను'***లో **అశ్వినీకుమార్,** అగ్ని గుండంలో కాలుతున్న హృదయం, దాని శేష భస్మం, ఎముకల బొగ్గులు, హనన మవుతున్న ఆత్మ, 'ఒంటె కూడ లేని ఒంటరితనం' ఇతని ప్రతీకలు. చివరికి ఓ 'అవ్యక్త కృష్ణబిలం'లోకి ప్రవేశం.

అంతర్ముఖీనమంటే అంతమాత్రాన పలాయన మార్గం కాదు. పరిపూర్ణమైన ఐంద్రియ జ్ఞానాన్ని పొందటమే అంతర్ముఖత్వం. నానాటికీ బ్రతుకు నాటకమనో, రామజోగీ మందు కొనరండీ అనో తత్త్వాలు పాడుకోవటం కాదు. కావి వలువలు కట్టి కానలలో కాయాలను కాల్చటంకాదు. ప్రవహిస్తూ, పరావర్తనం చెందుతూ, వక్రీభవిస్తూ వీస్తోన్న కాలాన్ని గాలం వేయటం. "వృత్తము / అనంతము / అనంత బిందు సమన్వితము" అని ఎరుక పొందటం. ఆ ఎరుక పొంది అకాల అనారోగ్యంతో వైద్యుల నిర్లక్ష్యంవల్ల వెళ్ళిపోయినవాడు **మహేంద్ర** (మధురాంతకం) తన ***'పర్యవేలా తరంగాలు'*** తో (పర్యవేల అంటే ఏమిటో).

ఈ దశాబ్దిలో వచ్చిన ఒక మహావిచిత్ర రచన **కాశీభట్ల వేణుగోపాల్** ***'ఒక బహుముఖం'*** (2002). ఈ దశాబ్ది కవిత్వ ముఖచిత్రంలో పట్టని సంకలనం ఇది. సంస్కృతం, ఫ్రెంచ్, త్యాగరాజ సంగీత ఝరి, వ్యాసుడు, వర్జిలూ, దాంతే, బాణుడూ, సోక్రటీసూ, బాఖ్, బీతవెన్, కాఫ్కా, మోనే, స్ఫింక్స్, బసవన్న, పో, బాదిలేర్, అడుగడుగునా, మనకెదురౌతారీ కావ్యంలో. పదపదానా, పాదపాదానా అనేకానేక నిఘంటువుల్ని చించుకోవాల్సిన క్షణాలు–వితస్తి, గార్గోయిల్, e pur si Muo - va, వృషతం, మృదాశ, విమోక్షాధ్రువం, గుళుచ్ఛం, హిమికా పౌష్టిక, బక్కలము, రుజినాలు, మండూకరేణాలు, పురుషుడు, శ్వేతశ్మశ్రువు, టోర్టియ, మిహికా పవనం, నిషద్వర. మీరే అన్వేషించండి, అన్వయించుకోండి ఇలాంటి పంక్తులతో –

- **లగుత్ వృత్త గంభీర నాభీ లోతుల్లో క్రిందెక్కడో**
  **ఓ రావి ఆకు చినిగి... ఛిద్రమై**
- **ఆకాశమంతా / ఆరేసుకు పడుకున్న ఆడతనం**
- **నా స్వగత రతిలో / స్ఖలించిన / నిర్వీర్య వీర్యబిందువు**
- **మాట్లాడే మౌనం శవం.**

ఈ ***ఒక బహు ముఖం*** సంచయనానికి ప్రతిపుటలోనూ చిత్రకారుడూ కవీ, కథకుడూ, ప్రెస్‌క్లబ్‌లో మద్య పద్య ప్రియగాయకుడూ అయిన రమణజీవి తన రేఖాచిత్రాల గరిక పచ్చ పోచల శష్పాల్తో అంతర్వలయాన్వితుడైనాడు. "ప్రతివాడీ తలమీదా ఓ డ్రైనేజీ మూత" ఉన్నదని కాశీభట్ల కావ్యాత్మని విప్పి చెప్పాడు. కదా!

మరి **రమణజీవి** ***'నలుగురు పాండవులు'*** గ్రంథంలో ఉన్న నగ్నత్వాలేమిటి? ఆత్మ ఆవిష్కృతాలేమిటి?

- **మదతపెట్టిన గబ్బిలం / నీ వొకే వొక పాంటు**
  **నువ్వప్పటికే చూరుకు / వేలాడుతూంటావు**
- **పత్తి వీర్యకణ  శవాలు / పరుపులోపల**
- **ఆకాశాన్ని అద్దం/ పెట్టుకున్నా / ఆమె ఋతుస్రావం ఆగదు**

**– ఆకుపచ్చ వెంట్రుకల్ని**
**పడగ తెగిన పాముని చూస్తావు.**

ఇతని కవిత్వాన్ని ముద్దుగా ఇంగ్లీషులోనయితే ఎన్ని తిట్లయినా తిట్టవచ్చు. fiendish అనీ, miniaturistic అనీ, మర్యాదకోసమైతే imagistic అనీ, ironic అనీ.

ఇలాంటి వ్యాసాల్లో చివరికొచ్చేసరికి తదితర కవులని సరిపుచ్చుతాం. అలా కుదరదు ***యితర, కొన్ని పదార్థాలు*** కవి **శ్రీకాంత్**తో. ఇతను ఆంగ్ల కవిత్వాన్నించి కానరాని నిప్పుని ప్రామెత్యూస్‌లో దొంగిలించుకొచ్చాడని నా అనుమానం. ***త్రిపుర కాఫ్కా*** కవితలతో ఎక్కడ ఆగిపోయాడో అక్కడ్నించీ ఆధునికాంతర కవిత్వాన్ని పుణికి పుచ్చుకున్నాడు. అలా అని ఇతని న్యూరోలాజికల్ సింటాక్స్ విదేశీ విదేహపుటాత్మదేమీ కాదు. అచ్చు అచ్చ తెలుగు. పొయి ముందూ పొంత ముందూ కూచుని ఓ స్త్రీ దేహాత్మతో సంభాషించుతున్న ఐంద్రికత ఇతని కవిత. నాకు తెలిసినంతలో మన ప్రఖ్యాత తెలుగు కవులు ఏడెనిమిదిమంది కలకత్తా రైటర్స్ వర్క్‌షాప్‌కి ఎదురు డబ్బులిచ్చి వాళ్ళ కవితల్ని అనువాద రూపంలో ప్రచురింప జేసుకొన్న వాళ్ళున్నారు. కానీ ఇతను స్వయంగా ఆంగ్లంలో కవిత్వం రాసీ ఈనాటికీ ప్రచురింపలేదు. ఇతని మీద ప్రేమకంటే ఆగ్రహం ఎక్కువ నాకు. పూర్వం త్రిపురనేని గోపీచంద్ మనుమడు **సిద్ధార్థ కాట్రగడ్డ** ***'డార్క్‌రూమ్'*** కావ్యం సరాసరి ఆంగ్లంలోకి వచ్చింది. ఎందుకు లేరు మనకింకా శ్రీనివాస్ రాయప్రోల్‌లు? త్రిపుర ఇంగ్లీషులోనే ఎందుకు రాయడు? పఠాభి స్వీయానువాదాలు అద్భుతాలు కావా? శ్రీశ్రీ ఎడాపెడా రెండు భాషల్లోనూ రాసి పారేయలేదా? **ఆచార్య రోణం**కి ఆంగ్ల కవిత్వం ***The Knoll & Other Poems*** ఎవరు పట్టించుకొన్నారు? Otobigraphy అనే మాటని సృష్టించింది దెరీడా. **శ్రీకాంత్** తన ***'యితర'*** లో (తన విరోధ భాసాలంకారం! యితర అనే పదమే గొప్ప అలంకారం)

- **దాహార్తులైన స్త్రీలకు కొద్దిగా రక్తం వొంపుతాను**
- **శిలకు ప్రాణం వొచ్చేదాకా నా కంఠాన్ని నరుక్కుంటాను**
- **సూర్యరశ్మిని కట్టెలకు చుట్టి కాగడాల్లా వెలిగిస్తాను**
- **నేను పల్లెలో పెరిగి పట్నపు రోడ్లలో తడబడే ఎద్దుని**
- **(నువ్వు) నడుచుకు వెళ్ళే ఐదారడుగుల మర్మాంగం.**
- **మృదు యుద్ధ ప్రదేశమైన నా దేహం**
- **రతి సంతృప్తితో లేచి వుచ్చ పోస్తున్న అరమోడ్పు కనుల స్త్రీ...**

*ఇక కొన్ని సమయాలు ఎలాంటివని చెపుతున్నాడితడు?*

- **కంట్లో వొక వర్షం చినుకు రాలితే బాగుంటుంది / వర్షిస్తున్నపుడు**
- **యీ రోజులు / సగం మూసిన తలుపులు .......**
- **ఆమె / తలుపుల మధ్యన తన చేతివేళ్ళను చాచింది.**

కవిత్వం ఎంత అందంగా, ఆనందంగా, హృద్యంగా, సున్నితంగా, సుతారంగా పాఠకుల హస్తాలకందించవచ్చో కవయిత్రి **శైలజని** చూచి నేర్చుకోవాలెవరైనా. ఆమె వ్యక్తిత్వంలో సాగిపోయే గుణమేగానీ, ఏదో పనికిమాలిన వినోదాన్ని వాదాన్ని పట్టుకుని ఆగిపోయే తత్వంలేదు. అంచేతనేనేమో ఖలీల్ జిబ్రాన్ నుంచి ధ్యానశక్తి, ప్రాణశక్తి దాకా ఆమె నిరంతర యానం.



**శైలజ**

**రెండు గ్రంథాలు: ఒంటరివాన చుక్క, బాల్కనీలో పిచ్చుకలో** ప్రతిపుట, ప్రతిపంక్తీ కళ్ళతో ముట్టుకుని చూడాల్సినవే. వీలయితే ఆమె స్వరం కూడా వినండి–జిబ్రాన్ ప్రోఫెట్‌కి ఆమె అనువాదం కెసెట్‌లో. ఈ రెండు సంకలనాలకీ బోనస్ మోహన్ ముందుమాట, ముఖచిత్రాలు, హైకూలయిన కవిత్వపు పంక్తులకు అంతర్ముఖ అస్తిత్వాన్నిచ్చిన **మోహన్** అక్షరాల పక్షులన్ని పేజీలలోను. భాషకి జాపనీస్ చిత్రకళారూపం ఇచ్చాడు మోహన్.

ఈ దశాబ్దంలోనే ఐనంపూడి **శ్రీలక్ష్మి** ***'అలల వాన'*** కవితల సంపుటి–ఆశ నిరాశల మధ్య ఊగిసలాడే సమాజస్థితినే ప్రతిబింబిస్తున్నది. 'ఆడదాని కన్నీరు కడలితో కలసి విస్తరిస్తుంటే, భూమి చిక్కిపోతోంది.'



**శ్రీలక్ష్మి**

**'వెన్నెతో తెచ్చిన లాలిత్యం/ సున్నిపిండితో తెచ్చిన సౌకుమార్యం మరణంతో మటుమాయం.' 'ప్రాణంకన్నా మిన్నగా ప్రేమించిన అధికారబలం–ఏదీ నావెంటరాదే.'**

**'పంటకోసం రైతన్నలు / ప్రాణం తాకట్టు పెట్టి'**

**'వంటపాత్రల వాద్య కచేరీలో',**

ఇవన్నీ శ్రీలక్ష్మి తనచుట్టూ చుట్టుకున్న పరిస్థితుల వలయంలో నుంచి అల్లినవే – పదాల పటాటోపం లేకుండా పటం కట్టినవే.

*మిగిలింది వచ్చే సంచికలో...*

(ఏప్రిల్ సంచికలో కాశీభట్ల వేణుగోపాల్ బొమ్మకింద ఎన్. వేణుగోపాల్‌గా అచ్చయినది)

# చారిత్రక నాటకాలు

- విరియాల లక్ష్మీపతి

తెలుగులోని రూపక ప్రక్రియ తెలుగువారికి సాహిత్య సంబంధంగా సంక్రమించిన గొప్ప సంపద. ఈ సృజనాత్మక కళారూపం శక్తివంతమైన ప్రచార మాధ్యమం. ఈ సృజనాత్మక కళా ప్రక్రియకి పునాదులు మన పూర్వీకులు సృష్టించిన వీధి భాగోతాల్లో స్పష్టంగా దర్శనమిస్తాయి. కందుకూరి వీరేశలింగం పంతులు "తెలుగునాటకం తాలూకా మూలాలు యక్షగానంలో వున్నాయి" అనే విలువైనమాట చెప్పారు. ఈ యక్షగానం, వీధి భాగోతం అనే ఈ రెండు ప్రక్రియలకే ప్రదర్శనాపరంగా పెద్ద తేడా ఏమీలేదు. యక్షగానం నాగరికత నుంచి వచ్చిన మాటయితే వీధి భాగోతం పాటక జనసంస్కృతిలోంచి వచ్చినమాట. చరిత్రగతిలో ఈ యక్షగానం ఒక లయలో ఒక విన్యాసంతో దేవాలయాల్లో స్థిరపడింది. ప్రభువులచేత పోషించబడింది. వీధి భాగోతం దేవాలయాల బయట వీథుల్లోనూ గ్రామీణ ప్రాంతాలలో గల రచ్చబండల దగ్గర, సంత బయలు ప్రదేశాల లోను, ఒక చిందేస్తూ జన హృదయాలలో నిలబడింది. ప్రజలచేత పోషించబడింది.



తెలుగునాట ఈ రూపక ప్రక్రియ ఆవిర్భావం 14వ శతాబ్దంలో శ్రీనాథుడి క్రీడాభి రామంతో మొదలయిందని సాహిత్య చరిత్ర వక్కాణిస్తోంది. 1860లో తొలి తెలుగు నాటక రచన జరిగిందని, 1880తో తెలుగు నాటకం తొలిసారిగా ప్రదర్శించబడిందని, 1887లో వృత్తి నాటక సమాజాలు ఆవిర్భవించాయని, 1929లో ఆంధ్రనాటక కళాపరిషత్తు స్థాపించబడిందని నాటక చరిత్ర చెపుతున్న పరిశోధనా మైలురాళ్ళు.

తెలుగు నాటక చరిత్రలో చరిత్ర సంఘటనలు ఇతివృత్తాలుగా స్వీకరించి చరిత్ర సృష్టించిన వారి గురించి, వారు సృష్టించిన కొన్ని చారిత్రక నాటకాల గురించి ఇక్కడ ముచ్చటించుకోవడం తెలుగువారమైన మనందరి బాధ్యత.

తెలుగు నాటకరంగంలో 1882 సంవత్సరం ఒక మైలురాయి. ఎవ్వరూ మరిచిపోలేని కొండ గుర్తు, కొండంత గుర్తు. అదే గురజాడ రచించిన కన్యాశుల్కం తెలుగు నాటకానికి అది సెర్చిలైటు. ఆ లైటుతోనే ఎన్నో ఆధునిక నాటకాలు వెలిగించుకొని వెలుగు చూశాయి. తెలుగు లోగిళ్లల్లో కాంతులు వెదజల్లేయి.

అదే సం॥రంలో వెలువడింది వేదం వేంకటరాయ శాస్త్రిగారి 'ప్రతాపరుద్రీయం' అనే చారిత్రక నాటకం. వస్తువులో కొంత కల్పన వున్నా తెలుగులో వచ్చిన మొట్టమొదటి చారిత్రక నాటకం అదే. కన్యాశుల్కం ప్రదర్శనకి నోచుకోని కాలంలోనే ప్రతాపరుద్రీయం అనేక ప్రదర్శనలు ఇచ్చి పండిత పామరులను మెప్పించింది. కన్యాశుల్కం నాటకం ఆధునిక నాటకాలకు వరవడి దిద్దితే ప్రతాపరుద్రీయం చారిత్రక నాటకాలు రచించే వారికి మార్గదర్శకమైంది. రచనా సంవిధానపరమైన ఎన్నో

విరియాల లక్ష్మీపతి, ఫోన్ : 0891-2529202

మెలకువలు రచయితలకు నేర్పింది. ఈ నేపథ్యంలోనే సకల భారతీయ నాటక మర్యాదలు పాటిస్తూ విశ్వనాథవారి అనార్కలి, శ్రీపాదవారి రాజరాజు, ఆరుద్రవారి కాటమరాజు కథ, కొర్లపాటివారి శ్రీకృష్ణదేవ రాయలు లాంటి చారిత్రక నాటకాలు వెలువడినాయి. తెలుగునాటక వికాసానికి గోపుర దీపాలుగా ప్రభవించాయి. తెలుగు సాహిత్యానికి జవజీవాల నందించాయి.

నన్నయ్య భట్టారకుని భారతాంధ్రీకరణ అరణ్యపర్వం మధ్యలోనే ఆగిపోయిన కారణాన్ని ఆంధ్రవాఙ్మయ చరిత్ర కారులు ఎవ్వరూ ఊహించలేక పోయారు. ఈ ఉదంతాన్ని శ్రీపాదవారు రాజరాజ నాటకంలో రసవత్తరంగా దృశ్యీకరించారు. జనశ్రుతిలో వున్న చిత్రాంగి సారంగధరుల ప్రేమగాథని ఔచిత్యం చెడకుండా నాటక ఇతివృత్తానికి జతచేసి చరిత్రకన్నా కల్పనకే ఎక్కువ నమ్మించే గుణంవుందన్న సత్యాన్ని వీరి నాటకం ద్వారా రుజువుచేశారు. చిత్రాంగీ, సారంగధరులు ఇద్దరూ చరిత్రలో వున్నారో లేరో ఊహకందని విషయమే, అయినా శ్రీపాద వాటిని సజీవ పాత్రలుగా చిత్రీకరించి నాటకాన్ని ఉత్కంఠ భరితంగా రూపొందించారు. కోడలుగా చేసుకోవలసిన చిన్నారిని రాజరాజు పట్టమహిషిగా స్వీకరించడం అధర్మం. ఆ అధర్మాన్ని నిరసిస్తూ రాజు మీద కోపంతో రాజు కోరికను తృణీకరించి భారతాంధ్రీకరణను అరణ్యపర్వం మధ్యలోనే ఆపుచేసి నన్నపార్యుడు తనువు చాలించే సంఘటన శ్రీపాద ఔచిత్య భరితంగా నడిపి నాటకానికి పుష్టి చేకూర్చాడు.

భారతాంధ్రీకరణం అరణ్యపర్వం మధ్యలో ఆగిపోవడాన్ని కాల్పనికంగానైనా ఆ ప్రబలకారణాన్ని ప్రముఖంగా ఎత్తి చూపించి ఇటు పాఠకుల్ని, అటు ప్రేక్షకుల్ని మెప్పించగలిగారు శ్రీపాద. దృశ్యంలో కళ కట్టిన నాటకం చదివించడంలో కొంత విసుగు కల్గించవచ్చు. అలాగే ఆనందించగలిగిన నాటకం దృశ్యంలో కళకట్టక పోవొచ్చు. ఈ రెండు గుణాలు పుష్కలంగా కలిగిన నాటకం శ్రీపాదవారి "రాజరాజు" అనడంలో అతిశయోక్తి లేదు. ఈ నాటకంలో రాజరాజనరేంద్రుడు, నన్నయ్య, సారంగధరుడు, రత్నాంగి, చిత్రాంగి, ప్రధాన పాత్రలు సరిసమానమైన పాత్రాఔచిత్యం సంతరించు కున్నాయి.

ఈ క్రమంలో రెండో నాటకం శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి 'అనార్కలి.' ఇది విషాదాంత నాటకం.



కొమ్ములవారు

శృంగారరస ప్రధానమైంది. ఇతివృత్తం భారతీయులందరికీ తెలిసిన ప్రేమగాథ. అక్బరు పాదుషా చక్రవర్తి అతని కుమారుడు సలీం, సామంతరాజు కూతురు అనార్కలి.

యువ చక్రవర్తికి, బానిసకీ మధ్య మొలకెత్తిన ప్రేమ బీజం కడకు పెకలించలేని మహావృక్షంగా మారిపోతుంది. అది తరతరాల ప్రేమ కావ్యంగా భారతీయులందరి హృదయాలలోనూ స్థిరపడిపోయింది. విశ్వనాథవారు స్వీకరించిన ఇతివృత్తం మొగల్ సామ్రాజ్యానికి సంబంధించినదే అయినా నాయికా నాయకుల ప్రేమ వ్యవహారం రూపక ప్రక్రియలో ఇనుమడింప చేయడానికి భారతీయనాటక సాంప్రదాయాలనే ఎన్నుకున్నారు. నవరస భరితంగా పరిపుష్టంచేసి చరిత్రలో ప్రేమకి ఎల్లలులేవని, హద్దుల్లేవని, అంతరాలులేవని రుజువుచేసి ముస్లిం కథని తెలుగువారి గుండెలకి హత్తుకొనేలా దృశ్యం చేశారు. ఈ ప్రేమామృత రూపకం చదివి ఎవరికి వారు తాదాత్మ్యత చెందవలసిందే కాని ఎన్ని మాటలయినా తక్కువే అవుతాయి.

ఇక ఆరుద్ర రచించిన అద్భుత సృష్టి 'కాటమరాజు కథ.' ఇది 13వ శతాబ్దంనాటి వీరగాథ. ప్రాచీనము, ప్రశస్తము అయిన చారిత్రక వీరగాథలలో పల్నాటి వీరకథ తర్వాత లెక్కించ దగినది ఈ కాటమరాజు గాథ. ఈ నాటకరచన 1961వ సంవత్సరంలో జరిగినదని శ్రీయుతులు జె.వి. రమణమూర్తిగారి అభ్యర్థన మేరకు ఈ నాటకం వెలుగు చూసిందని, రమణమూర్తి ఆధ్వర్యంలోనే ప్రదర్శించబడిందని ఒక సందర్భంలో శ్రీ జె.వి. ఈ వ్యాసకర్తకు వెల్లడి చేశారు.

ఈ కాటమరాజు కథని శ్రీనాథుడు కూడా రచించినట్లు జనశ్రుతి. కొమ్ములవారు అనే మాదిగలు ఈ గాథని

ఆశువుగా జానపద బాణీలో గానంచేస్తూ సంచార యాచకులుగా జీవనం సాగించేవారు.

ఈ నాటకంలో ఆరుద్రగారు కాటమరాజుని శ్రీరాముని గానూ, సిరిదేవిని కైకగానూ, అయితమ రాజుని భరతుడిగానూ, ఎఱ్ఱయ్యని లక్ష్మణుడిగానూ, కన్నమదేవిని శూర్పణఖ గానూ, ఆమె పెంపుడి చిలకని మాయాలేడిగానూ, ఆవుల్ని, ఎద్దుల్ని వానరసైన్యంగానూ, పంటపొలాల్ని నాశనం చేయడాన్ని లంకాదహనంగానూ, సిద్ధిరాజుని రావణాసురిడి గానూ పోల్చిచూపి నాటకాన్ని ఇంచుమించు రామరావణ యుద్ధానికి దగ్గరగా దృశ్యం చేసి చూపారు, ఆరుద్ర.

ఆరుద్ర కాటమరాజు నాటకం ప్రదర్శన వీక్షించడం మాట అటుంచితే, చదివినవారు ప్రతి అంకంలోనూ వీరావేశం చెందక మానరు. ఖడ్గతిక్కన మరణం కంటతడి పెట్టించక మానదు. ఈ నాటకం కూడా ప్రదర్శనకే పరిమితం కాదు. నవరసభరితంగా శ్రావ్యపఠనా లక్షణాలుకూడా అపారంగా కలిగివున్నాయనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు.

ఆచార్య కొర్లపాటి శ్రీరామ్మూర్తిగారి "దేవరాయలు" కూడా ప్రేక్షకుల ప్రశంసలందుకున్న నాటకం. ప్రదర్శనా యోగ్యంగానూ, పఠనాశక్తి రేకెత్తించేదిగానూ వున్న నాటకం. కొర్లపాటి శ్రీరామ్మూర్తిగారు ఆంధ్రవిశ్వకళాపరిషత్తులో తెలుగు శాఖాధిపతిగా పనిచేసి తెలుగుభాషకి ఎనలేనిసేవ అందించారు.

కృష్ణదేవరాయలకాలంలో ఇంతకుపూర్వం ఎవరూ కనీవినీ ఎరుగని కొన్ని ముఖ్యాంశాలు ప్రేక్షకులకు తెలియపరుస్తూ నాటకాన్ని ఉత్కంఠభరితంగా సంవిధాన పరిచారు కొర్లపాటి.

రాయలకి శాశ్వత కీర్తి నార్జించిపెట్టిన భువనవిజయంలో తెనాలి రామకృష్ణకవిని మినహాయించి చూపిన ఘనత కొర్లపాటి వారికే దక్కుతుంది. తెనాలి రామకృష్ణ కవి రాయల ఆస్థానానికి చేరుకోలేకపోయాడన్న పరిశోధనావుదంతం ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరుస్తుంది. పాత్రలు, సంభాషణలూ, సన్నివేశాలు ఎంతో రమ్యంగా నడిపించారు రచయిత.

చారిత్రక నాటకాన్ని ప్రయోగాత్మక ప్రక్రియలో ఆరుబయట ప్రదర్శించి చరిత్ర సృష్టించిన వారు శ్రీ అబ్బూరి రామకృష్ణారావుగారు. వీరిని ఈ ప్రక్రియని ఇక్కడ ప్రస్తుతించడం అప్రస్తుతం కాదు.

ఒక పున్నమినాటివేళ విశాఖపట్నం ఆంధ్ర విశ్వ విద్యాలయం చేరువలో పిఠాపురం రాజావారి బంగళా సమీపానగల ఇసుకదిబ్బలమధ్య అబ్బూరి రామకృష్ణారావు గారు తన స్వీయరచన అలెగ్జాండర్ దండయాత్రని భీభత్సరస ప్రధానంగా ప్రదర్శించారు. ఆనాటి పెదవాల్తేరు, చినవాల్తేరు లోగల పెద్దలు ఈ నాటికీ ఆ ఉదంతాన్ని గొప్పగా చెప్పుకుంటారు.

ఇక్కడ ఈ మట్టికి అంత మహత్యం ఉంది కాబట్టే శ్రీశ్రీ, ఆరుద్రలతోపాటు మాన్య మహోదయులు కొర్లపాటి శ్రీరామ్మూర్తిగారు, అంగర సూర్యారావు, గణపతి రాజు, అచ్యుతరామరాజు, మీగడ రామలింగస్వామివంటి ప్రభృతులు పుంఖాను పుంఖాలుగా చారిత్రక నాటకాలు వెలయించి, రంగస్థల మండపాన్ని కళాత్మక నాటక తోరణాలతో అలంకరించి రసజ్ఞుల మన్ననలందుకుంటున్నారు. తెలుగుతల్లిని మరింత అందంగా అలంకరిస్తున్నారు.

నాటక రచన చాలా కష్టతరమైన సాహిత్య ప్రక్రియ. అది ఒక క్రతువు. అందుకే దీన్ని కాళిదాసు 'చాక్షుషయజ్ఞం' అన్నాడు. మిగితా అన్ని సాహిత్య ప్రక్రియల్లాంటిదీ కాదు. నవలా రచనలో ఒక రచయిత చెప్పదలుచుకున్న సన్నివేశాన్ని పూసగుచ్చినట్టు రాసుకుంటూ పోవచ్చు కానీ, నాటక రచనలో అది వీలుపడదు. ముందుగా కథా వస్తువులోని ముఖ్యభాగాన్ని ఎన్నుకొని, అంకాలుగా స్థలనిర్దేశనతో విభజన చేసుకోవాలి. కాలగమనం స్పష్టం చేస్తూ, సన్నివేశాలకి కావలసిన పాత్రలు ఎంపిక చేసుకోవాలి. పాత్రలకి తగిన సంభాషణ, సంభాషణల్లో ప్రేక్షకుల్ని ఆకట్టుకొనే మెలకువ కూర్పు చేసుకోవాలి.

చరిత్రను వక్రీకరించకుండా చారిత్రక నాటక రచన కత్తిమీదసాము వంటిది. నాటకం ఉత్కంఠభరితంగా నడవడం కోసం మితిమీరి కల్పనచేస్తే అది చరిత్రకు ద్రోహంచేసి, చరిత్రను తప్పుదారి పట్టించినట్టవుతుంది. యథాతథంగా రచించి ప్రదర్శిస్తే అది ప్రేక్షకుల్ని ఆకట్టుకొనే గుణం లోపించవచ్చు. ఈ నేపథ్యంలోనే రచయిత, నైపుణ్యం బహిర్గతమౌతుంది.

అటు చరిత్ర వక్రీకరించకుండా, ఇటుప్రేక్షకులను మెప్పించే రీతిలో రచన సాగించడంలోనే వుంది రచయిత ఉపజ్ఞత, 'నాటకాంతం సాహిత్యం' అన్నారు అందుకే.

మి

# కన్నడ వచన సాహిత్యం

- దీవి సుబ్బారావు

కన్నడవాఙ్మయంలో వచన సాహిత్యం చాలా విలక్షణమైంది, విశిష్టమైంది. ఈ వచన సాహిత్యాన్నే శరణ సాహిత్యం అని కూడా అంటారు. శరణులు అంటే వీరశైవమతానికి చెందిన శివభక్తులు. వీరు సృష్టించిన సాహిత్యం కాబట్టి ఇది శరణ సాహిత్యం, భక్తి పారవశ్యంతో వారి నోటినుండి వెలువడ్డ అనుభవ వాక్కులే వచన రూపం దాల్చినవి. అందువల్ల ఈ వచనాలను అనుభవ సాహిత్యం అని కూడా పిలుస్తారు. ఈ వచనాలు వేటికవి స్వతంత్రంగా వుంటాయి. పూర్వం నుండి సంప్రదాయంగా వస్తున్న ఛందస్సు వీటిల్లో లేదు. ఒకవిధమైన లయ అంతస్సూత్రంగా ఉంటుంది. ఆ లయ ఆ పదాల కూర్పు వల్ల వస్తుంది. ఆ కూర్పు ఆ రసానికి తగ్గట్టు సహజంగా ఏర్పడుతుంది. కన్నడ భాషకు దాదాపు పదిహేను వందల సంవత్సరాల సాహిత్య చరిత్ర ఉంది. దక్షిణాది భాషలో తమిళం తర్వాత కన్నడానికే ఇంత పురాతనమైన సాహిత్య చరిత్రవుంది. ఆ భాషల్లో వచనాలకు వచ్చినంత పేరు, ప్రఖ్యాతి మరి ఏ ఇతర సాహిత్య ప్రక్రియకు రాలేదు. వచన సాహిత్యం కన్నడులు కూడబెట్టుకొన్న ప్రత్యేకమైన చెరగని గొప్ప ఆస్తి. దీన్ని మొదటగా వెలికి తెచ్చినవారు శరణులే. వీరు ఎక్కువగా 11, 12 శతాబ్దాలకు చెందిన వారు.



అప్పటి శివభక్తుల్లో బసవన్న, అల్లమప్రభు, అక్క మహాదేవి, దేవరదాసిమయ్య, మడివాలు మాచయ్య, సిద్ధరామయ్య, కిన్నెర బ్రహ్మయ్య, చెన్న బసవన్న మొదలైనవారు ముఖ్యులైతే, ఆ ముఖ్యుల్లో కూడా ముఖ్యుడు బసవన్న. అతడు వీరందరికీ తలలో నాలుక, పూసల్లో దారంలా వుండేవాడు. వీరందరూ తమ ఇష్టదైవాల పేర్లను మకుటాలుగా చివరజేర్చుకొని వచనాలు అల్లుకొన్నారు. బసవన్న 'కూడల సంగమదేవా' అనే మకుటంతో, అల్లమప్రభు, 'గుహేశ్వరా' అనేదానితో, దేవరదాసిమయ్య 'రామనాథా' అనేదానితో, అక్కమహాదేవి 'చెన్నమల్లికార్జునా' అనేదానితో అనేకమైన వచనాలు చెప్పారు. ఎవరు ఎన్ని చెప్పిందీ వారివారి ఇష్టదైవాల పేర్లతో చెప్పారు. ఎవరు ఎన్ని చెప్పిందీ సరైన లెక్కలేదు. బసవన్న ఒక్కడే కొన్ని లక్షల వచనాలు చెప్పాడుట. ఇదిఏమైనా అతిశయోక్తి కిందకు వస్తుందో రాదో తెలియదు. కాని ఆయన చెప్పినవన్నీ ఇప్పుడు దొరకవు. కాలగర్భంలో కలిసిపోయినవి పోగా, మిగిలినవి ఒక వెయ్యి దాటివున్నవి. అలాగే మిగిలిన వారివి ఒక్కొక్కరివీ వందల్లో అయినా దొరుకుతున్నవి.

వచన సంప్రదాయంలో బసవన్న, దేవరదాసిమయ్య, అక్కమహాదేవి, అల్లమప్రభు వచనాలు కవిత్వ పరంగా గొప్పవి. మళ్ళా ఈ నలుగురిలో అక్కమహాదేవి వచనాలు పైమెట్టు మీద వుంటవి. కాలాన్ని బట్టి దేవరదాసిమయ్య మిగతా ముగ్గురి కంటే ముందరివాడు. మిగిలిన వచనకారులు ఎందరువున్నా ఆ విషయ విస్తృతిలో, కవిత్వపు ఔన్నత్యంలో, భావావేశంలో ఈ నలుగురి తరువాతనే ఎవరైనా.

బసవన్నకు ఎంత వినయం అంటే, తాను రాజుకు, మంత్రీ, కోశాధికారి అయినా, అవకాశం పుష్కలంగా వున్నా, అందరూ అట్లా చేస్తున్నా, తనుమాత్రం తనను గురించి ఏ శాసనం వేయించుకోలేదు. ఆయన ప్రత్యర్థుల రాతలు ఏమైనావున్నా వాటిని ఎంతవరకు నమ్మాలో తెలియదు. ఇట్లా బసవడి చరిత్ర చాలాకాలం వరకు సరిగ్గా తెలియకుండా పోయింది. ఈ మధ్య వెలుగులోకొచ్చిన కొన్ని శాసనాలు కొంత ఉపకారకంగా వున్నవి. ఇవన్నీ ఎలా వున్నా బసవన్న చెప్పిన వచనాలు చాలు, అతడి రూపురేఖల్ని స్పష్టంగా మనకు పట్టివ్వడానికి.

దీవి సుబ్బారావు, ఫోన్ : 9676296184

బసవన్న 1106లో పుట్టాడని మొదట అనుకున్నా, తరువాత దొరికిన బాగెవాడి శాసనం మొదలైన వాటిని బట్టి 1140లో అని అనుకుంటున్నారు. ఆలాగే ఆయన చనిపోయింది. 1167–68 లోనో అని కొందరు అనుమానిస్తే, ఇంకొందరు ఆ సంవత్సరం 1196 అంటున్నారు. ఏది ఎట్లావున్నా అందరకూ తెలిసింది బసవన్న 12వ శతాబ్దం వాడు అని. తల్లిదండ్రులు మాదలాంబిక, మాదిరాజు. పుట్టిన ఊరు బాగెవాడి. ఎనిమిదో ఏట ఒడుగు అయింది. తలిదండ్రులు చిన్నప్పుడే చనిపోయి వుండవచ్చు. తల్లిగారి పుట్టింటివారిది పక్క గ్రామం హింగుళేశ్వరం. అమ్మానాన్నలేని బసవన్న చిన్నప్పుడే అమ్మమ్మగారి ఊరు వెళ్ళి, ఆమె దగ్గర పెరిగాడు. బసవన్నకు చిన్నప్పటి నుండి కూడల సంగమేశ్వరుడి మీద భక్తి ఎక్కువ. ఆ క్షేత్రానికి తన 16వ ఏట వెళ్ళి ఆ దేవుడి మీద భక్తిని పెంచుకుంటూ కాలం గడుపుతాడు. సంప్రదాయులకు వ్యతిరేకి అని ముద్రపడ్డ బసవన్న అక్కడే తన జంధ్యాన్ని తీసివేశాడనో, ప్రత్యర్థులు దాన్ని పెరికి వేసి, అతడ్ని వెలివేశారనో చెప్పుకుంటారు. కొంతకాలానికి శివుడి ప్రేరణవల్లనే కావచ్చు ఆ క్షేత్రాన్నివదిలి, అప్పుడు రాజ్య మేలుతున్న బిజ్జలుడి కొలువులో బండారిగా, మంత్రిగా జేరుతాడు.

అప్పటికే బసవన్నలో తీవ్రమైన భక్తిభావన, సంస్కరణాభిలాష చోటుచేసుకున్నవి. తాను రాజుకు బండారిగా మాత్రమే కాక తన దేవుడైన శివుడికి ఇష్టంగా భక్తి బండారిగా కూడా వున్నాడు. జనం, ఆ కాలంలో ఏది కన్పిస్తే దాన్ని మొక్కుతుండేవారు. మతం యొక్క పరమార్థం మూలపడింది. ఆడంబరాలు పైకొచ్చాయి. కులాల మధ్య తేడాలు పెరిగి పోయాయి. తక్కువ కులం అని చెప్పి కొందర్ని దూరంగా వుంచటం జరుగుతోంది. బసవన్న దృష్టిలో మనుషులంతా ఒక్కటే, హెచ్చుతగ్గులు లేవు. అందరికీ భక్తి ప్రధానం. అనుభవమంటపం స్థాపించి, సామాజిక రుగ్మతల్ని దాని ద్వారా తొలగింపజేయాలను కొంటాడు. దానికి అల్లమ ప్రభును అధ్యక్షుడుగా అట్టి పెడతాడు. అన్ని కులాల వారిని అందులోనే జేర్చుకొన్నాడు. అన్ని వృత్తులకు గౌరవం కల్పించాడు. సంప్రదాయవాదుల దృష్టిలో బసవన్న సంఘ వ్యతిరేకి అయిపోయాడు. మాదిగ అయిన హరళయ్య కొడుకు, బ్రాహ్మణుడైన మధువరస కూతురు, పెళ్ళికి ఇష్టపడినప్పుడు బసవన్న ఆ పెళ్ళి జరిపిస్తాడు. సంప్రదాయ వాదులు ఓర్వలేక, రాజు బిజ్జలుడితో చెప్పి వధూవరుల్ని, వాళ్ళ తల్లిదండ్రులతో సహా చంపిస్తారు. ప్రతీకారంగా రాజు బిజ్జలుడ్ని బసవన్న అనుయాయులు చంపుతారు. బసవన్న ఈ ఘోరాలను చూసి సహించలేక, తిరిగి కూడల సంగమేశ్వరం పోయి అక్కడే తనువు చాలిస్తాడు.

బసవన్న నిగర్వి. భక్తుడు. 'కూడల సంగమేశ్వరా' అనే మకుటంతో వచనాలు చెప్పాడు. వాటిల్లో తన భావాల్ని స్పష్టంగా చెప్పాడు. ప్రగతిని చూడలేని ఆ కాలపు సమాజంలో ఇమడలేక పోయాడు. సమాజాన్ని మార్చి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలలు కన్నాడు. ఇప్పటికీ ఆయన కన్న కలల్ని మనం సాధించుకోలేక పోతున్నాము.

'రామనాథా' అనే మకుటంతో దాసిమయ్య చెప్పిన వచనాలు సుమారొక రెండు వందల దాకా దొరుకుతున్నవి.

అక్కమహాదేవి బసవన్న కంటే వయసులో చిన్నది. అందరికీ బసవడు అన్న అయితే, ఈమె అక్క. ఉడుతడి అనే గ్రామంలో పుట్టింది. చిన్నప్పట్నుండి చెన్నమల్లికార్జునుడి మీద ప్రేమను పెంచుకొని, అతడే తన భర్త అని గట్టిగా నమ్ముకొంది. అక్కడి మండలాధీశుడు కౌశికుడు అనేవాడు ఆమెను చూసి, మోహించి, పెళ్ళాడు దామనుకొంటాడు. అక్కమహాదేవి ఇష్టపడదు. కౌశికుడు ఆమె తల్లిదండ్రుల్ని భయపెడతాడు. వాడినుండి తలిదండ్రులకు కష్టాలు లేకుండా వుండటానికి, అక్కమహాదేవి వాడి ఇంటికి వస్తుంది. వచ్చే ముందే షరతులు పెడుతుంది. తనకు ఇష్టం లేనిదే తనను ముట్టుకోకూడదని. పెళ్ళి అయిన తరువాతనే ఆమె కౌశికుడి ఇంటికి వచ్చిందని కొందరు, కాకుండానే వచ్చి శీలం నిలుపుకుందని కొందరు చెబుతారు. కొంతకాలం గడిచాక, కౌశికుడు ఆగలేక ఆమెను బలాత్కరించబోతాడు. అందుకు ఇష్టపడని అక్కమహాదేవి వాడిచేతిలో చిక్కిన తన చీరెను సొంతం అట్లాగే వాడి చేతిలోనే వదిలి దిగంబరంగా బయట పడిందట. అప్పటినుండి ఆమె తల వెంట్రుకల్నే కప్పుకొని వుండేదట.

ఇంటినుండి అలావచ్చినామె, బసవడు వుండే కళ్యాణికి వచ్చి, అనుభవమంటపంలో అడుగుపెడుతుంది. అల్లమప్రభు పెట్టిన పరీక్షలు నెగ్గి, అక్కమహాదేవి అనుభవమంటపం సభ్యురాలవుతుంది. అక్కడ ఆమె తన అనుభవాల్ని వచనాల్లో పాడి వినిపిస్తుంది. అవి కొన్ని వందలు వున్నవి. 'చెన్న మల్లికార్జునా' అనే మకుటంతో ఆమె వచనాలు దొరుకుతున్నవి. కొంత కాలానికి శ్రీశైలం వచ్చి అక్కడే కదళీవనంలో జీవితాంతం గడుపుతుంది.

చెన్న మల్లికార్జునుణ్ణి పతిగా భావిస్తూ ఆ ప్రేమలో, విరహంలో చెప్పిన ఆమె వచనాలు మధురాతిమధురంగా వుంటవి.

అల్లమప్రభు పుట్టిన వూరు బళ్ళిగావి. తల్లిపేరు సుజ్ఞాన్, తండ్రిపేరు నిరహంకారుడూ అట. అవి నిజం పేర్లో లేకపోతే ఆ గుణాలు కలవాళ్ళను అలా పిలిచారో తెలియదు. అల్లముడు పెద్దయ్యాక ఒకరోజు ఆవూరి గుళ్ళో మృదంగం వాయిస్తుండగా కామలత అనే ఆమె చూసి ప్రేమిస్తుంది. ఇద్దరూ పెళ్ళి చేసుకొని సుఖంగా కొంతకాలం గడిపాక, కామలత చనిపోతుంది. అల్లముడు దుఃఖంతో వూరు వదిలి తిరుగుతుంటాడు. మధ్యలో మాయాదేవి అనే ఆమె మోహంనుండి తప్పించుకొంటాడు.

అలా తిరుగుతూ తిరుగుతూ ఓనాడు దట్టమైన చెట్లు ఉన్న స్థలాన్ని కొస్తాడు. అక్కడ తన కాలి బొటనవేలితో నేలను గీరుతుంటే, గుడి శిఖరం పైన వుండే బంగారు కలశం తగులు తుంది. ఆ వార్త అక్కడి రాజుకు తెలిపితే, చుట్టూ తవ్విస్తాడు. శివాలయం బైట పడుతుంది. మూసివున్న తలుపులు తెరిచేటందుకు సాధ్యంకాక రాజు పరివారంతో తిరిగి వెళ్తాడు. అల్లముడు ఒక్కడే ధైర్యం చేసి తలుపు తెరుచుకొని లోపలకు వెళ్తాడు. అక్కడ అనిమిషుడు అనే యోగిపుంగవుడు, ధ్యాననిష్ఠలో కనిస్తాడు. "అల్లముడికి ఆ యోగి లింగాన్ని ప్రసాదిస్తాడు. అల్లముడిలో దివ్యశక్తులు మేల్కొంటాయి." నాటినుండి అల్లముడు ప్రభువై లోకకళ్యాణం కోసం జంగముడు అవుతాడు. బసవడు వున్న కళ్యాణి పట్టణానికి వచ్చి అనుభవమంటపం అధ్యక్షుడవుతాడు. ఎందరినో ముక్తి మార్గాన నడిపిస్తాడు. ముక్తాయక్క, అక్కమహాదేవి మొదలైన వాళ్ళు ఆయన అనుగ్రహం పొందారు. ఓనాడు గోరక్షుకుడు అనే అతను ఎదురుపడి, తన యోగవిద్యను ప్రదర్శించుకోవాలని అల్లమ ప్రభుకు కత్తి ఇచ్చి తన శరీరాన్ని కొట్టమంటాడు. గోరక్షకుడి వజ్రకాయానికి కత్తి తగిలి ఖణ్ మని శబ్దం వచ్చిందే తప్ప, ఏంకాలేదు. అల్లమప్రభు కత్తిని తిరిగి గోరక్షకుడికి ఇచ్చి తన శరీరాన్ని కొట్టమంటాడు. గోరక్షకుడు కొడితే శరీరంలో కత్తి గాలిలో దూసుకెళ్ళినట్లు వెళ్ళిపోయిందేగాని ఏంకాలేదు. గోరక్షకుడికి అల్లమప్రభు గొప్పతనం బోధపడి కాళ్ళమీద పడతాడు. అతణ్ణి మందలించి, సరైన మార్గంలో పెడతాడు అల్లమప్రభు.

బసవన్న స్థాపించిన అనుభవమంటపంలో శూన్య సింహాసనాధీశుడుగావున్న అల్లమప్రభు ఎందరికో వెలుగు చూపి, చివరి దశలో శ్రీశైలం వచ్చి అక్కడ సమాధి పొందుతాడు. అతడు 'గుహేశ్వరా' అనే మకుటంతో వచనాలు చెప్పాడు. మార్మికత వున్న వచనాలు కూడా చాలా చెప్పాడు. బెడగిన వచనాలు అంటారు వాటిని కన్నడంలో. అవి త్వరగా అందరికీ అర్థంకావు. మహాభక్తులైన వచన కారుల అలౌకిక అనుభూతి, తాత్వికచింతన, సమాజంమీద వారి తిరుగుబాటు, వారు చేసిన సంస్కరణలు, ఆ ప్రయత్నంలో వారు పడ్డ కష్టాలు అన్నీ మనకు వారి రచనల్లో అచ్చుగుద్దినట్లు కన్పిస్తవి.

వచనాలను మనకున్న జ్ఞాన వాఙ్మయంగా వర్ణిస్తారు పెద్దలు. కన్నడ భాషలో వున్నవి కాబట్టి వాటిని కన్నడ ఉపనిషత్తులు అని కీర్తిస్తారు. వచనకారులు మతాన్ని ఏ కొద్ది మందికో తెలిసిన లేక, సంబంధించిన దాన్నిగా కాకుండా దాన్ని ప్రజలందరి పరం చేశారు. అంటే మతంలో ప్రజాస్వామ్యం నెలకొల్పారు. సంఘంలో విప్లవం తీసుకు వచ్చారు. జాతికి పునరుజ్జీవనం కలిగించారు.

కట్టెలమ్ముకునే మోళిగెయ మారయ్య, చెప్పులుకుట్టే మాదార చెన్నయ్య, తోళ్ళుపదును పెట్టే దోహర్ కక్కయ్య, బట్టలుతికే మడివాల మాచయ్య, వెదురు బుట్టలల్లే మేదర తాతయ్య, పడవ నడిపే అంబిగర చౌడయ్య, మంగలి పనిచేసే అడపద అప్పన్న, వ్యవసాయం చేసే ఒక్కల ముద్దన్న, గ్రామ కావలి పనిచేసే తలవర రామిదేవ, యుద్ధంలో సైనికుడుగా పనిచేసే జోధర మాదన్న, గానుగాడించే గనడ కన్నప్ప, వైద్యం చేసే వైద్యం సంగన్న, తాళ్ళుపేనే నులియ చంద్రయ్య, బట్టలు కుట్టే రామితందె, వడ్రంగం పనిచేసే బసవప్ప, గొడుగుల వ్యాపారం చేసే రామితందె, అద్దాల వ్యాపారం చేసే అమ్మిదేవయ్య, వూళ్ళలో డప్పుకొట్టి చాటింపు వేసే డక్కెయ బొమ్మయ్య, పశువులు కాసే రామన్న, పన్నులు వసూలు చేసే సుంకద బంకన్న, పూజారి పనిచేసే మధువరస, బంగారం పనిచేసే కిన్నెర బ్రహ్మయ్య, రాలిపడ్డ గింజలు ఏరే అయిదక్కి మారయ్య – వీరు, వీరిలాంటి వారు అనుభవమంటపంలో సభ్యులు. స్త్రీలను అనుభవమంటపానికి దూరంగా పెట్టలేదు కదా! వీరవిరాగిణి అని పేరుపొందిన అక్కమహాదేవి అత్యున్నతమైన ఆధ్యాత్మిక శిఖరం అధిరోహించిన ఆమె, బసవన్న అక్క నాగమ్మ, భార్య నీలమ్మ, కాశ్మీరపు రాణి మహాదేవి అమ్మ, ఆ సంఘంలో సభ్యులు. వద్దులదంచే రామవ్వ, తెల్లవారు జామునే లేచి, నాలుగు వీధులూ తిరిగి వచనాలు వినిపిస్తూ ప్రజల్ని నిద్ర లేపటమే పనిగా పెట్టుకొన్న వీరాదేవి కూడా అక్కడి సభ్యురాలే.

పనిపాటలు చేసుకొనే వారిలోంచి వచనకారులు వచ్చారు. వారి వచనాలన్నీ వారివారి అనుభవాల్లోంచి వచ్చాయి. అనుభవమంటపం కులాల మధ్య తేడా, స్త్రీ, పురుషుల మధ్య వివక్షత తొలగించి, మనుషులంతా ఒక్కటే, మానవత్వం అన్నింటికన్నా, గొప్పది, అందరిపట్ల దయ కలిగి వుండాలి అని చాటి చెప్పింది.

ఈ కాయక ధర్మాన్ని వాళ్ళు ఎంత నిష్ఠగా అమలు పరిచిందీ చెప్పటానికి కొన్ని కథలు ప్రచారంలోకి వచ్చాయి. ఆ కాలంలో నగెమారి తందె అనే శివశరణుడు వుండేవాడు. ఆయన వృత్తి, కాయకం అందర్నీ నవ్వించటం ఆ వృత్తిలో ఆయన పేరు ఎంతగా మోగిపోయిందంటే కైలాసంలో పార్వతికి కూడా తెలిసింది. ఎంతబాగా నవ్విస్తాడో చూడాలని ఆమెకూ తొందర కలిగింది. శివుణ్ణి వెంటబెట్టుకొని నగెమారి తందె వుండే చోటుకి వచ్చింది. అతను కూడా ఆ విద్యలో తనకున్న ప్రజ్ఞాపాటవాలు చూపెట్టి పార్వతమ్మను పడీపడీ నవ్వేట్టు చేస్తాడు. ఆమె పరమానంద భరితురాలయ్యి, వాడితో చెప్పి, భర్తతో బయలుదేరబోతుంది. నగెమారి తందె పోనివ్వడు. ఆమెను నవ్వించి, తను కష్టపడ్డందుకు కష్టానికి తగ్గకూలి ఇవ్వమంటాడు. నువ్వు ఎవరి భక్తుడివో ఆ శివుడి భార్యను, నన్ను డబ్బులు ఇవ్వమంటావేమిటి? అంటుంది ఆమె. ఆది అదే, ఇది ఇదే అంటాడు వాడు. ఇదేంటి నీ భక్తులు ఇట్లా చేస్తున్నారు? అని భర్త దిక్కు తిరిగి అడిగితే, శివుడుకూడా, అవును, నా భక్తులు అంతే అంటాడు. ఎవరి కష్టం ఒట్టినే అనుభవించటానికి వీలులేదు. అదేమీ విలువ లేనిది కాదు. పార్వతికాని ఇంకెవరుకాని కష్టానికి తగ్గ ప్రతిఫలం లెక్కగట్టి ఇవ్వాల్సిందే.

ఇంకో కథ. ఇక్కడ మారయ్య అనే అతను వుండేవాడు. ఆయన తన దగ్గర పని చేసిన వాళ్లకి తగినంత కూలి ఇస్తాడు గాని వట్టినే దానం అంటే ఇవ్వడు. ఒకప్పుడు శివుడు వచ్చి ఐదారేళ్ళు అతడి దగ్గర పనిచేస్తాడు. శివుడు పని మానుకొని పోతున్నప్పుడు ఇక్కడ మారయ్య అతడ్ని కూలి కింద ధాన్యపురాశి తీసుకెళ్ళమంటాడు. అంతవద్దు, కొంచెంగా దానం ఇవ్వమంటాడు శివుడు. ఇక్కడ మారయ్య ఇవ్వడు. అతని సిద్ధాంతం అది. పనికి అంత విలువ ఇచ్చారు వాళ్ళు.

శివశరణులు దేవుడు ఒక్కడే అన్నారు. కాకపోతే, ఆ దేవుడు శివుడు అన్నారు. ఇంతమంది దేవుళ్ళను పూజించేకంటే సత్యమైన ఒక్కడే దేవుణ్ణి నమ్ముకోవాలనీ, ఆ దేవుణ్ణి స్వయంగా తానే పూజించాలనీ చెప్పారు. ఆ పూజకూడా ఇష్ట లింగానికే చెందాలన్నారు. దేహమే దేవాలయ మైనప్పుడు వేరే గుళ్ళు కట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

అంటరాని తనాన్ని రూపుమాపటానికి శాయశక్తులా కృషి చేసింది అనుభవమంటపం. పుట్టుకనిబట్టి కులం, కులాన్ని బట్టి ఎక్కువ తక్కువలు, శివశరణులు నిరసించారు. భోజన విషయంలో, సంబంధబాంధవ్యాల్లో కులం అడ్డువుండకూదన్నారు. హరళయ్య మాదిగ. మధువరస బ్రాహ్మణుడు. ఇద్దరూ అనుభవమంటపం సభ్యులు. హరళయ్య కొడుకు, మధువరస కూతురు ప్రేమించుకొని పెళ్ళాడదామను కొన్నప్పుడు, బసవన్నే రెండు కుటుంబాలనూ ఒప్పించి దగ్గరుండి వివాహం జరిపించాడు. 12వ శతాబ్దంలో ఇప్పటికి 800 ఏళ్ళ క్రితం, ఇలాంటి ఆదర్శ వివాహం జరిగిందంటే ఆ ఖ్యాతి బసవనికీ, అనుభవమంటపానికీ చెందుతుంది.

రాజు బిజ్జలుడి చావు తరువాత చెలరేగిన అరాచకత్వం విధ్యంసకాండ నుండి వచనాలుకూడా తప్పించు కోలేకపోయాయి. బసవని మేనల్లుడు చెన్న బసవన్న వచనాలు వున్న తాటాకు గ్రంథాల్ని దొరికినన్ని పట్టుకొని ఉళవి గ్రామం చేరుకొంటాడు. ఇంకొందరు వారికి దొరికిన వాటిని పట్టుకొని గుల్బర్గా, షిమోగా, పొట్టళకెరె, (హైదరాబాదు దగ్గర పటంచెరు) వేపు పోతారు. ఇవి కొంత కాలం అజ్ఞాతవాసం చేశాయి. తరువాత కాలంలో బయటపడ్డ వచనాల్ని సంకలనం చేసి వాటికి వ్యాఖ్యానాలు రూపొందించారు. అనుభవ మంటపంలో శివశరణులు చేసిన చర్చలు, సంభాషణలు, వారు చెప్పిన వచనాలు కలగలిపి 'శూన్య సంపాదన' అనే గ్రంథంగా తీసుకొచ్చారు.

ఈ వచనాల్ని వెలికి తీయటంలో, ప్రచారం చెయ్యటంలో టి.జి. హళకట్టి తమ జీవితాన్ని వెచ్చించారు. వారు బీజాపూరులో లాయర్‌గా వుండేవారు. వచ్చే రాబడి అంతా వచనాల కోసమే ఖర్చు పెట్టేవారు. హళకట్టి ఎంత గౌరవనీయులో, ప్రసిద్ధులో చెప్పటానికి, ఒక చిన్న సంఘటనని చూపుతారు, బి.ఎం. శ్రీకంఠయ్యగారు మైసూరు యూనివర్సిటీలో ఇంగ్లీషు ప్రొఫెసరు. ఆయన బీజాపూరు వచ్చాడు. ఆక్కడి వారు ఆయనను అడిగారు, గుంబజ్ చూడటానికి వచ్చారా అని. బీజాపూరులో గుమ్మటంతో నిర్మించిన కట్టడం ప్రసిద్ధి. తనను ఆ వూరివాళ్ళు అడిగిన ప్రశ్నకు శ్రీకంఠయ్య ఈ విధంగా సమాధానం చెప్పారట. "మామూలు గుంబజ్ చూసేదానికి రాలేదు. నేను దానికంటే

విలువైంది 'వచనగుంబజ్' చూసేదానికొచ్చినాను." ఇక్కడ వచన గుంబజ్ అంటే హళకట్టిగారు. ఈ కాలంలో వచనాల్ని మొదట పెద్ద ఎత్తున సంకలనం చేసినవారు హళకట్టిగారే.

వచన లక్షణాన్ని గురించి ఇంకా కొన్ని విషయాలు చెప్పాలి. భాష విషయంలో వాళ్ళు పూర్తిగా కొత్తదారి తొక్కారు. వారు తమ వచనాల్ని తేలిక భాషలో, ప్రజలు మాట్లాడుకొనే నుడికారపు సొంపుతో, అందరికీ అర్థమయ్యేటట్టుగా అల్లాగని భావ గాంభీర్యం చెడిపోకుండా, ప్రపంచంలో ఏ గొప్ప సాహిత్యానికీ తీసిపోనట్టుగా, వాటికవేసాటి అనిపించు కొనేటట్టుగా చెప్పారు. అప్పటిదాకా రాజ్యమేలుతున్న ఛందో నిబంధనల్ని పక్కన బెట్టి తమదైన, అపురూపమైన శైలిలో చెప్పారు. సంప్రదాయకమైన కవిసమయాలు, ఉపమానాలు వాడలేదు. తమ అభివ్యక్తికోసం, ఏ వృత్తి చేస్తున్నారో, ఆవృత్తి నుంచేవారు కవిసమయాలు, ఉపమానాలు తీసుకున్నారు.

వాళ్ళు భాషను ఎట్లా పుస్తకాల్లోంచి తీసుకోలేదో, భావాల్ని కూడా వాళ్ళు పుస్తకాల్లోంచి తీసుకోలేదు. కేవలం వ్యక్తి యొక్క అనుభవానికి పెద్ద పీట వేశారు. మత విషయాల్లో అనుభవమే గీటురాయి. అనుభవానికి రానిదాన్ని తోసిపుచ్చారు. అచ్చమైన భక్తి, నిర్మల హృదయం, మంచి నడవడి, వీటికే ప్రాధాన్యం కాని, వేదాల్లో ఇట్లా చెప్పారు, ఉపనిషత్తుల్లో అట్లా చెప్పారు అంటే వాళ్ళు లెక్క చెయ్యలేదు.

శివశరణుల వచనాల్లో వారి భావాలు, నమ్మకాలు, ఇష్టాలు, అయిష్టాలు అన్నీ అద్దంలోలా ప్రతిబింబిస్తవి. వారి జీవిత విశేషాలు తెలుసుకోవటానికి, శాసనాలు, సమకాలికుల రచనలు మొదలైన వాటితోపాటు వారి వచనాలు కూడా ముఖ్య ఆధారాలు. బహుశా వచనాలే అన్నిటికంటే నమ్మకమైన ఆధారాలేమో. తాటాకు గ్రంథాలకంటే ప్రజల నాలుకల మీదే ఇవి ఎక్కువగా నిలిచివున్నవి. వాటన్నింటిని సేకరించి సంపుటాలుగా ధార్వాడలో వున్న కర్ణాటక విశ్వవిద్యాలయం వారు అచ్చువేస్తున్నారు. ఇంకా కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు కూడా ఈ పనిలో వున్నారు. వచనాల్లో పాఠాంతరాలు కనిపిస్తవి. ఏదో ఒకటే ప్రామాణికం అని చెప్పటానికి వీల్లేకుండా వున్నవి, కూడా వున్నవి.

పూర్వం నుంచి వస్తున్న ఛందో సంప్రదాయం వచనాలకు లేదని ముందే చెప్పుకున్నాం. ఇప్పటికి కూడా కొన్ని కన్నడ పుస్తకాల్లో వచనాల్ని పాద విభజన లేకుండానే, పొడుగ్గా పేజీ చివరంటా ముద్రిస్తున్నారు. కొన్నిటిలో మాత్రం భావానికనుగుణంగా పాద విభజన చేసి చూపుతున్నారు. వచనాలు భావానికనుగుణంగా పఠింప తగ్గవేనా లేక పాడుకోతగ్గవి కూడానా అంటే సరిగ్గా సమాధానం చెప్పలేము. కొన్ని పాడుకో తగ్గవిగా వుంటవి. కాని, అన్నింటినీ అలా పాడేందుకు వీలుకాదు. అలా పాడుకొనే వాటిని 'స్వర వచనాలు' అంటున్నారు. వాటిని కీర్తనల్లా పాడుకొంటారు. మల్లికార్జున మాన్సూర్, గంగూబాయి హంగల్, భీంసేన్ జోషీ వచనాల్ని హిందూస్తానీ శైలిలో పాడుతారు.

శివశరణులు సృజించిన వచనాలు అనేక భాషల్లో ప్రచారం పొంది గొప్పపేరు ప్రఖ్యాతులు సంపాదించు కొన్నాయి. భారతీయ భాషల్లోనే కాకుండా ఇంగ్లీషులోకి కూడా ఇవి అనువాదం పొంది ప్రపంచ ప్రజల ప్రశంసలు పొందుతున్నాయి. తెలుగులో పాల్కురికి సోమనాథుడు 13వ శతాబ్దం ఉత్తరార్థంలోనే బసవని జీవిత చరిత్రని, ఇంకా కొందరు భక్తుల జీవిత చరిత్రలతో కలిపి బసవ పురాణంగా ద్విపదాల్లో రాసి చరిత్ర సృష్టించాడు. కన్నడులకు కూడా ఇదే ప్రమాణమైంది. ఇందులో ఆయన విన్న వచనాలు చాలా తెనిగించాడు. అలాగే మల్లికార్జున పండితుడు. ఈయన బసవన్నకు సమకాలికుడు. బసవన్నను దర్శించు కొందామని బయలు దేరి మధ్యలో ఆయన మరణవార్త విని నిరాశ చెందుతాడు. ఆయన రాసిన శివతత్వసారంలో బసవన్నను స్తుతిస్తాడు. తెలుగులో బసవన్నను స్తుతించిన మొదటి వాడు ఈయనే.

బసవన్న, మల్లికార్జున పండితుడు, పాల్కురికి సోమనాథుడు - వాళ్ళ కాలంలో శ్రీశైలం గొప్ప సాంస్కృతిక కేంద్రంగా వుండేది. అక్కడికి శివభక్తులు అందరూ తమిళ, కన్నడ, మహారాష్ట్ర, ఒరిస్సా మొదలైన అన్నిచోట్లనుండి వచ్చి కలుసుకొనేవారు. అక్కడ విషయాలు ఇక్కడ, ఇక్కడ విషయాలు అక్కడ-అట్లా ప్రచారమవుతుండేవి. సోమనాథుడు కూడా బసవన్న గురించిన విషయాలు శ్రీశైలం వచ్చిన భక్తుల ద్వారానే విన్నానని చెప్పుకొన్నాడు.

తెలుగులో పాల్కురికి సోమనాథుడు వీరశైవాన్ని ప్రచారం చేశాడు. అనుయాయులు వచ్చారు. కన్నడ దేశంలో వచ్చినట్టు ఉద్యమం ఇక్కడ రాలేదు. అక్కడ కూడా 12వ శతాబ్దం తరువాత ఉద్యమం లేదు. వచనకారులు రాలేదు. 20వ శతాబ్దంలో వచనాలకు మళ్లీ పునరుద్ధరణ జరిగింది. ఎస్.వి.రంగన్న, ఎస్.వి. పరమేశ్వరభట్టు, కమలహంపన మొదలైనవారు ఈ చక్రంలో వచనాల్ని రాస్తున్నారు. వీళ్ళుకూడా మకుటం పెట్టుకున్నారు. మి

# ముళ్ళపొద పూలబాట

*- కనగిరి విమలమ్మ*

*చరిత్ర అంటే రాజ్యాలు - రాజులు, యుద్ధాలు! అప్పుడప్పుడూ రాణులు కూడా. ఇంకా అధికార ప్రక్రియలు. ఇందులో అప్పటి సామాన్య జనాల జీవితంగాని, సామాజిక పరిస్థితులుగాని ఎంతవరకు తెలిసేవి అనేది ప్రశ్నార్థకమే. ఇప్పటి మన ప్రయత్నం వ్యక్తి చరిత్రను అంటే (మైక్రో హిస్టరీ) తెలుసుకోవటం. ఇవి స్వీయకథలు - జీవిత కథలు కావు. అప్పటి సామాజిక జీవనంలో ఒక వ్యక్తి - తన చుట్టూ అల్లుకున్న కుటుంబం, తాను జీవించిన కాలం - అప్పటి ధోరణులు - జబ్బులు - ఆటలు - బాధలూ ఇవన్నీ ఉన్న సమాజాన్ని ఎలా తెలుపుతున్నది - అనేది ఇక్కడ చరిత్ర.*

*అవి సమాజ పరిణామక్రమంలో ఏ దశలో వున్నాయి అని అర్థం చేసుకోవటమే ఇప్పటి సమస్య.*

*ఇది పుత్తడిబొమ్మ పూర్ణమ్మ కథకాదు - యంగ్ విడో బుచ్చమ్మ నాటకం కాదు.*

***వన్నమ్మ జీవితం :** ఏడు సంవత్సరాల పసిదానికి ముప్పైయేళ్ళ ప్రసాద్‌కు పెళ్ళి జరిగింది. అదీ అతనికి రెండో పెళ్ళి. అప్పటికి అతనికి ఇద్దరు కొడుకులు కూడా. చూడండి మరి!*

*పది సంవత్సరాలకు, దీపావళికి అత్తవారింట అడుగు పెట్టింది వన్నమ్మ. 12 సంవత్సరాలకు ఆమె 'ఒడి నింపారు.' 35 ఏళ్ళ ఆరడగుల లావుపాటి పెనిమిటితో ముత్తయిదువులు. ఒక్కసారి ఆమె స్థానంలో మనల్ని ఊహించుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది. ఇది ముళ్ళపొద! బ్రతుకు భయం అంటే తెలుస్తుంది. కాని వన్నమ్మ కాపురం చేసింది. 22 ఏండ్లకు నలుగురు సంతానాన్ని కని పెంచింది. భర్తను మంచితనంతో సమర్థుణ్ణి చేసింది. సవతికొడలు ఆగడాలు అరికట్టింది. పదిమందికి సహాయం చేసింది. ఓర్పుకు మారుపేరుగా జీవించింది. అంతేకాదు రజాకార్ల బీభత్సం నుంచి తప్పించుకొని వలసపోయింది కుటుంబంతో. మరో యాస నేర్చుకుంది. ఇంకా ఆమె జీవితం చాలానే వుంది - అది వన్నమ్మ భాషలో చదివితేనే వన్నెగా ఉంటుంది.*

*ఇంతటి సహనం ఇప్పటి తరానికి ఈనాటి జీవన శైలిలో ఉండకపోవచ్చు - కాని అసలు సహనమే లేకపోతే? జీవితాలు ఛిద్రమైపోతున్నాయి కదా!*

ఆమె పేరు రాజీ. మొగుడు పేరు మల్లయ్య. వాళ్లకు ఇద్దరాడపిల్లలు, ఒక మగపిల్లవాడు. పెద్ద పిల్లపేరు లక్ష్మి. రెండవ పిల్లపేరు రంగీ. ఆ రంగీ నాతో ఆడుకునేది. కొడుకు పేరు నర్సింహ. ఇంట్లో పనిచేసేది రాజీ. మరొక కుటుంబానికి కూడా తోట దగ్గర గుడిసె వేయించినాడు. సత్తెయ్య, బాలి వారికి ఇద్దరు కొడుకులు, ఒక ఆడపిల్ల. వాళ్లు చాపలు అల్లేవారు. వాళ్లు వరి సేలల్లో పశువులు రాకుండా కాపల కాసేవాళ్లు. ధర్మయ్య పంటలు బాగా పండించేవాడు. అందుకని పదిపుట్లు పండించిన పంటను నిలువచేయటానికి ఒక గుమ్మి (10 పుట్లుపట్టే) వుండేది ఇంట్లో. ఆ గుమ్మి కట్టటానికి రాతి స్థంభాలను అడ్డంగా వేసి దానిమీద మేదరవాళ్లను పిలిపించి, గుమ్మికట్లు 10 అడుగుల ఎత్తు వుండేటట్లుగా 10 పుట్లు వడ్లు పట్టేటట్లు, ఆ గుమ్మిని అల్లించినాడు. దాని నిండుగా ధాన్యం ఎప్పుడూ వుండేది. మేము చిన్నప్పుడు దానిలోకి దిగి దాగుడు మూతలు ఆడుకునే వాళ్లం. అట్లాగా తాతగారి సంసారం జరిగేది. తాతగారి ధన, ధాన్యాలు కరిగిపోయినంక (గుమ్మిని) గొడ్డళ్లతో కొట్టివేసి తీసి వేసినారు. ఇంట్లో వారంతా ఎంతో దుఃఖంతో బాధపడ్డ సందర్భం వర్ణనాతీతం. పంటలు అన్ని రకముల ధాన్యం పండించే వారు. మొక్కజొన్న, పెసర, కంది, మిరప, పొగాకు, గోధుమలు, వరి మొ॥న పంటలన్నీ ధన, ధాన్యాలతో, జన సంద్రంతో కళకళలాడే ఇంట్లో, గుమ్మిని కొట్టేసినప్పుడు బాధ ఇప్పటికీ కళ్ళముందర కదలాడుతుంది.

- 0 -

**వన్నమ్మ పెళ్లి :** అల్లుడు కృష్ణప్రసాదు గిర్‌దావర్‌గా చేస్తుండెను. ధర్మయ్య కృష్ణప్రసాదుకు వన్నమ్మను ఇచ్చి పెళ్లి చేస్తే బాగుండునని తన కూతురు మంగమ్మను అడిగినాడు. మంగమ్మ ''నాకేమి తెలియదని'' అమాయకంగా

సమాధానమిచ్చింది. ధర్మయ్యగారికి వయసు మీద పడింది. మంగమ్మ పరిస్థితి ఏమీ బాగా లేదు అత్తగారింట్లో. ముందు ముందు అమ్మాయి పెళ్లి ఎట్లా జరుగునోనని అన్న ఆలోచనతో కృష్ణప్రసాదుతో పెళ్లి నిశ్చయం చేశారు. వన్నమ్మకు 7 సంవత్సరాలు, కృష్ణప్రసాదుకు 30 సంవత్సరాలు. ఇద్దరు మగపిల్లలున్నారు కృష్ణప్రసాదుకు అప్పటికే. ధర్మయ్యగారు పెద్దతనంతో కళ్లు కనపడక పోవటంచేత కూర్మయ్యగారు తన ఇంట్లోనే పెండ్లి చేస్తానని చెప్పి, పిల్లను తీసుకొని రమ్మని చెప్పినాడు. ధర్మయ్యగారి ఇంటిలోని వాళ్లు రెండు బళ్లు కట్టుకొని ముకుందాపురం నుండి ఉదయం బయలుదేరినాం. సాయంత్రం వరకు వాళ్ల వూరు చేరినాం. పెండ్లికి పిల్ల బట్టలు, పిల్లవాని బట్టలు, పిల్లకు ఇచ్చే సామాను (గృహోపకరణాలు) వంటసామాను, సారిపెట్టె, కొద్దిగా బంగారం పెట్టి ధర్మయ్యగారు, అమ్మమ్మలు కన్యాదానం చేసినారు (ధారపోసినారు). అప్పటి రోజుల్లో 4, 5 రోజులు పెండ్లి వేడుకలు జరిగేవి. కాని ఈ పెళ్లి చాలా సాధారణంగా జరిగింది. ఎక్కువ చుట్టాలు రాలేదు. ఎందుకంటే, ఒకటి మా చిన్నాయనలకు, మా మేనత్తలకు పెద్ద వయస్సు వాడికిచ్చి చేస్తున్నారని, ఇంకొక కారణమేమంటే, మా తాత ధర్మయ్య గారితో పంచాయితీలు పెట్టుకొని కోపాలతో వున్నారు. కారణం చెల్లయ్య తాత, వన్నమ్మ పెండ్లి కొరకు వాళ్ల నాన్న ఇన్సూరెన్స్ డబ్బు కట్టిన సొమ్మును దొంగ సంతకాలు చేసి తీసుకున్నందుకు ధర్మయ్యగారు ఆగ్రహించారు. అందువల్ల వన్నమ్మ తరపు చుట్టాలు రాలేదు.

– 0 –

మా ఊరి దగ్గరలో ఎలబండ అను చిన్నగూడెం వుండేది. తర్వాత ఆ ఊరు పెరిగి 'గుంటూరు' అనే పేరుతో చాలా అభివృద్ధి చెందింది. క్రమంగా దవాఖానా, డాక్టర్లు, నర్సులు, యేసు ప్రభువు, ఉత్సవాలు జరిగేవి. మా ఊరిలో 10 ఎకరాల రాగడి వుండేది. ఆ వూరు రైతులకు రాగడి చేసే విధానం తెలిసేదికాదు. తాతగారు గుంటూరు (ఆంధ్ర)కు వెళ్లి శౌరిరెడ్డి, మల్లారెడ్డి అనే రైతులను (బావమరదులు) తీసుకుని వచ్చి వారికి ఇండ్లు ఏర్పాటు చేసినాడు. వచ్చిన రైతులు తాతగారి రాగడి ఇతరుల రాగడిని సాగుచేసుకుంటూ వృద్ధిలోకి తీసుకుని వచ్చినారు. ఇంకా చాలామంది బంధువులను తీసుకుని వచ్చారు. అట్లా ఊరు వృద్ధి అయ్యింది. స్కూలు, దవాఖానాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మా ఊరి నుండి దవాఖానాకు వెళ్లేవాళ్లం. మాధవ్ ఎలబండకు (గుంటూరుకు) సద్దికట్టుకుని చదువుకోవడానికి వెళ్లి వచ్చేవాడు. 2, 3 మైళ్లు నడిచి వచ్చేవాడని తెలిసి చాలా బాధగా వుండేది. మావారు ఈ విషయం తెలుసుకొని నన్ను సముదాయించి జనగామకు తీసుకొద్దామని ఊరడించినారు.

నాకు పదిసంవత్సరాలప్పుడు అత్తగారింటికి దీపావళికి కొత్తగా మా వారు వచ్చి, అత్తగారు, ఇతర చుట్టాలు వచ్చి నాకు శ్రావణపట్టీ పెట్టి నల్లగొండకు తీసుకొనిపోయారు. అప్పుడు నా వెంబడి మా అమ్మ మేనత్త 60, 70 సంవత్సరాల ముసలమ్మను పంపించారు. అట్లా ప్రతి సంవత్సరం దీపావళికి వచ్చి మావారు నన్ను తీసుకొని వెళ్లేవారు. ప్రతీసారి ఆ ముసలమ్మ నాతో వచ్చేది. 2, 3 నెలలుండి మళ్ళీ వెళ్లి పోయేవాళ్ళం. నాకు 12 సం॥ వచ్చినంక ఒడినింపినారు (శోభనం). నాకు 12 సం॥లు, మా వారికి 35 సం॥లు. అతను భారీ శరీరంతో లావుగా ఎత్తుగా వుండేవారు. నాకు అతనిని చూస్తే చాలా భయంగా వుండేది. ఒక రోజు అర్ధరాత్రి తలుపు తెరుచుకొని బయటకు వెళ్ళి పోయినాను. మా అమ్మ కనపడితే కొడదామని వెతికాను కాని అమ్మ కనపడలేదు. అమ్మ ఎక్కడో దాగినట్టు చెప్పినారు. అప్పుడు మా మేనమామ కోప్పడి నన్ను తీసుకొని వచ్చినాడు. నాకు చాలా ఏడుపు వచ్చి ఏడ్చినాను. నా స్నేహితురాలు (మా మేనత్త కూతురు) అన్నయ్య వస్తున్నాడు, వస్తున్నాడని బెదరగొట్టేది. ఏడిపించేది. అలా నా జీవితం ఎన్నో కష్టాలతోనే జరిగినది. నాకు జ్ఞానం వచ్చేవరకు అంటే 22 సంవత్సరాలు వచ్చేనాటికి నలుగురు పిల్లల తల్లినైనాను. అప్పటికి ఇంటి బాధ్యతలు. మొదటి సవితి కొడుకు పెద్ద పిల్లవాడు చనిపోవటం, చిన్న పిల్లవాడి (సవితి) పెండ్లి జరగటం అన్నీ జరిగినవి. నాకు ఆలోచించే వీలు లేకుండా సంసార బాధ్యతలలో మునిగి పోయినాను.

– 0 –

నల్లగొండలో అప్పటికే మావారికి 2, 3 ఇండ్లు వుండేవి. కాపురానికి వచ్చేటప్పటికి నల్లగొండకు వచ్చిన కొద్ది రోజుల్లోనే రజాకార్ల లొల్లులు మొదలైనాయి. లారీల నిండా అరబ్బులు వచ్చినట్లు తెలిసినది. అందుకని ఇంట్లో ఉన్న బంగారం, వెండి, డబ్బులు విలువైన వస్తువులు తీసుకొని రాత్రికి రాత్రి 4 గం॥ తెల్లవారు ఝామున బండి కట్టించుకొని దగ్గర చెర్లపల్లి అని చిన్న గ్రామం చేరినాము. అక్కడ మావారి దగ్గర పనిచేసిన పట్వారి ఇంటికి చేరినాం.

*మిగతాది 57-60 పుటలలో...*

# ప్రసార మాధ్యమాల పతనం

*– కులదీప్ నాయర్*



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 31వ స్నాతకోత్సవానికి 2011 మార్చి 12వ తేదీన ప్రసంగించేందుకు - గౌరవ డాక్టరేటు అందుకునేందుకు - నాగార్జున నగర్ వచ్చిన ప్రముఖ పాత్రికేయులు, కుల్‌దీప్ నాయర్ విశిష్టోపన్యాసాన్ని మిసిమి పాఠకులకు అందిస్తున్నాము.**

*అందరికీ వందనాలు!*

కాన్వొకేషన్ సందర్భంగా నన్ను ప్రసంగించమన్నందుకు, నాకు గౌరవ డాక్టరేటు ప్రదానం చేస్తున్నందుకు నేనెంతో ఆనందిస్తున్నాను. ఈ గౌరవాన్ని సవినయంగా అంగీకరిస్తూ ఈ మధురక్షణాలను ఎప్పుడూ గుర్తుంచుకుంటాను. ఇక్కడకు వస్తూ నాగార్జునసాగర్ కట్టడాన్ని చూశాను. ఎన్నో పురాతన కట్టడాలు మునిగిపోవడం కూడా గమనించాను. అభివృద్ధి పర్యవసానం – గత సంస్కృతుల పునాదుల మీదే ఇప్పటి ఆధునిక దేవాలయాలు నిర్మింపబడాలా? అని ఆశ్చర్యపోతున్నాను (జవహర్‌లాల్ నెహ్రూ 'ఇప్పటి ఈ కట్టడాలే మన కొత్త దేవాలయాలు' అన్నట్లు). మన ఆధునిక ప్రణాళికల్లో ఇంత ఎక్కువ మూల్యం చెల్లించాలా అని ఆశ్చర్యపోతుంటాను. కొత్తది కావాలంటే పాతది నాశనం అయిపోవాలా?

బహుశా చరిత్ర సత్యాలు అంతేనేమో. రోమోరోలా 'జీన్ క్రిస్టోఫర్' అనే గ్రంథంలో – 'ఈనాటి పగటి వెలుతురు చీకటిలో కలిసిపోతేనే – రేపటి ఉదయం వస్తుంది. కొత్త తరానికి చోటిస్తూ – పాతతరం వెళ్ళిపోవాలి' అని కదా అన్నది. కర్మ సిద్ధాంతం కూడా – ఎన్నో జన్మల తర్వాతనే మనిషికి నిర్వాణం – ఈ ప్రయాణం అనంతం, కష్టతరం. ఇది అన్వేషణ మాత్రమే, గమ్యం కానరాదు. మనల్ని మనం జయించే ప్రయత్నం – ప్రయాణం కొనసాగవలసిందే – మోక్షసాధనకు జ్ఞాన సముపార్జన ఒక్కటే మార్గం!

ఈ పరిశ్రమ, ప్రయత్నంలోనే కష్ట నష్టాలలో భరించటం నేర్చుకుంటాం – జీవితం కాదు – జీవన విధానం ముఖ్యమంటాను. దేవతా విగ్రహాలను పూజించటం కంటే కూడా నైతికంగా జీవనం సాగించటం ఎంతో అవసరం – ఏది ఏమైనా, ఆస్తికత్వం, నాస్తికత్వం రెండూ నమ్మకాలే కదా!

---

**తెలుగు సేత : వల్లభనేని అశ్వినీకుమార్**

కన్ఫూసియస్ - దేవుడి ప్రాముఖ్యంకంటే - నైతికంగా బ్రతకటం - నీతివంతమైన ప్రవర్తన ముఖ్యమనే బోధించాడు. అతడే "జీవితం కాదు, జీవన విధానం ప్రాధాన్య"మని చెప్పాడు. మహాత్మ గాంధీ "జీవితం అంటే అనంతమైన అనుభవాల సారం. దాని అవసరం నిన్ను నువ్వు తెలుసుకోవటమే. అదెలా తెలుస్తుంది-నీ అన్యతను గుర్తించి, గౌరవంగా బ్రతకటం తెలుసుకున్నపుడే, జీవన మాధుర్యం తెలియ వస్తుంది" అన్నారు కదా.



"నిన్ను నువ్వు జయించు-నీ చుట్టూవున్న వేలమందిని జయించినట్లే-ఈ విజయాన్ని దేవుడు కూడా మార్చలేడు. చెడు ఆలోచనలను మనసులోకి రానీయకు-చిన్న నీటి బిందువులను కుండలో నింపినట్లు-మూర్ఖుడు సూక్ష్మమైన చెడు ఆలోచనల తోటే మనసు నింపుకుంటాడు. కోపాన్ని నిగ్రహించుకోగలిగిన వాడు-అతనే నిజమైన చోదకుడు."

"గాలికి వాలుగానే పరిమళం ప్రయాణిస్తుంది. కాని మంచివాళ్ళ ప్రభావం అన్నింటినీ అధిగమించి అంతటా వ్యాపిస్తుంది."

"నీ ఆత్మగౌరవాన్ని ఉన్నతంగా నిలబెట్టుకో. అప్పుడు దేవుడు నిన్ను - 'ఏమిటి నీ కోరిక' అని అడిగితే-నీ వ్యక్తిత్వమే మార్గం-అదే సత్యము" - అనికదా బౌద్ధ భిక్షువులు అంటారు. ఈ సందర్భంలోనే -

తండ్రి - కొడుకుని,

'ఆ రావిచెట్టు కొమ్మలు తీసుకురా'

'ఇదిగో తెచ్చాను - కాయ పగిలి వుంది.'

'అందులో ఏముంది? - ఏమి కనపడుతోంది'

'ఇందులోని విత్తనాలు చాలా చిన్నవిగా ఉన్నాయి.'

'వాటిని చితక కొట్టు'

'చేశాను-'

'ఏమి కనబడుతోంది'

'ఏమీ లేదు నాయనా'

"అదే సూక్ష్మమైన సారం. అంటే - నీకు కనపడకుండా ఉన్నదే అది - ఈ మహావృక్షానికి ధాతువు.

సత్యం కూడా అంతే - సూక్ష్మంగానే వుంటుంది. కానీ అదే నీవు - అదే భవం!"

సరే ఈ రకంగా ఆధ్యాత్మిక ప్రసంగం చేయడం నా ఉద్దేశ్యం కాదు.

మీతో ప్రసార (వార్తా) మాధ్యమాల గురించి మాట్లాడా లనుకుంటున్నాను.

గత అరవై సంవత్సరాలుగా ఈ వృత్తిలో వున్నాను. ఇక్కడ నుంచి గతంలోకిచూస్తే, నేను చాలా అదృష్టవంతుడ ననుకుంటాను. నా దేశం బంధవిముక్తమవటం - కొత్తగా ఆవిర్భవించడం, కొంత రక్తపాతంతో అయినా - నేను చూడగలిగినాను.

నేరం ఎవరిదైనా - ఈ దేశ విభజన జరిగినపుడు చెలరేగిన దమనకాండ విద్వేషం - ఎన్ని తరాలయినా వుండిపోవాలా? అపనమ్మకం - అర్థంలేని భయాలు - ఇలా దేశాలను చిన్న చిన్న విషయాలలో కూడా ఘర్షణకు సిద్ధం చేస్తున్నాయి.

భారత్ అభివృద్ధి కూడా - అమిత కష్టతరంగా జరిగింది. నేను ఒక కాందిశీకుడుగా బాధలనుభవించాను. కాని నా దేశం అప్పటి విభజన మారణహోమంలో ఎంత నష్టపోయింది! ఈ రోజు అదంతా చరిత్రకావచ్చు-కాని అప్పుడు పదిలక్షల మంది చంపబడ్డారు. ఇరవయి లక్షల

మంది ఇల్లూ, వాకిలీ లేకుండా తరిమివేయబడ్డారు. అది ఒక అంతులేని విషాదగాథలా అనిపిస్తుంది.

ఆ తర్వాత కథ మనకు స్వేచ్ఛ ప్రసాదించిన మహాత్ముణ్ణి కోల్పోయాము. ఇప్పటికీ ఆయన హత్యకు దారితీసిన పరిస్థితులను, ప్రణాళికలను, కుట్రలను వెలికితీసిన నాథులే లేరు!

నేను ఒక విలేఖరిగా గాంధీ హత్య గురించి వ్రాశాను. మీతో ఆ వివరాలు పంచుకోవాలని కుతూహలపడుతున్నాను.

అది జనవరి 30, 1948. అప్పుడు నేను ఒక ఉర్దూ దినపత్రికకు పనిచేస్తున్నాను, ఢిల్లీలో. సియోల్ కోటనుంచి కాందిశీకునిగా ఢిల్లీ వచ్చి–అప్పుడు వెంటనే దొరికిన ఉద్యోగంలో చేరాను. మా ఉర్దూ దినపత్రిక ఆఫీసులో పి.టి.ఐ. టెలి ప్రింటర్ టకటక లాడుతోంది. నేను చూస్తుండగానే 'గాంధీహత్య' అని ప్రింటయింది. నాకు గుండె ఆగినంత పనయింది. నేను నా సహోద్యోగి మోటార్ సైకిల్ మీద బయలుదేరి 'బిర్లామందిర్' చేరాను. మహాత్మ–ఢిల్లీలో వుంటే – అదే ఆయన నివాసం!

పాత ఢిల్లీలోని 'బిర్లామందిర్' నుంచి కొత్త ఢిల్లీ (ఇప్పుడు 30 జనవరి మార్గ్)కి చేరడానికి పెద్దగా అడ్డంకు లేమీ ఎదురు కాలేదు. పాత ఢిల్లీలో రిక్షాలు, నడచే వాళ్లతో హడావుడిగా వుంటే, కొత్త ఢిల్లీలో ప్రశాంతంగా వుంది. అంటే ఈ వార్త ఇంకా బైటకు పొక్కలేదు.

మేము బిర్లామందిర్‌కి చేరే సమయానికి అక్కడి గేటు మూసే వుంది. అంతా నిశ్శబ్దంగా, గంభీరంగా వున్నట్లు నాకు ఆ వాతావరణం నచ్చలేదు. గేటు దగ్గర నా కార్డు చూపించి లోపలికెళ్ళగలిగాను. అప్పటికే గాంధీజీ అసువులు బాశాడు. ఇంకా ఎక్కువ జనం చేరినట్లు లేరు.

ఆ సాయంత్రం ఇక ప్రార్థనా కార్యక్రమం లేదని తెలిసినా కొంతమంది అక్కడే తచ్చాడుతూ వున్నారు.

మరికొంతమంది ఈ దుర్వార్త తెలిసి మెల్లమెల్లగా అక్కడికి చేరుతున్నారు. అక్కడ వున్న సెక్యూరిటీ సిబ్బంది హడావుడి పడుతున్నారు. గాంధీ శిష్యులు తెల్లని బట్టల్లో ఆ చుట్టుప్రక్కలే వున్నారు.

నాకు అప్పుడే ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, హోమంత్రి సర్దార్‌పటేల్, రక్షణమంత్రి బల్‌దేవ్‌సింగ్ కనిపించారు. వారి వదనాల్లో కళ లేదు. ఒకరకమైన అయోమయంలో వున్నట్లున్నారు. నేను చూస్తుండగనే గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ వచ్చారు. మహాత్మగాంధీ పార్థివ శరీరానికి జోహారులర్పించారు (అప్పటికే ఎత్తయిన వేదికపై – బిర్లామందిర్ పచ్చిక బయలులో వుంచారు). బల్‌దేవ్‌సింగ్ – 'హంతకుడు, అతను పంజాబీ కాదు, ముసల్మాను కాదు, ఈ నిజాన్ని ప్రసారం చేస్తున్నాము' అని మౌంట్‌బాటన్‌తో అనటం నేను విన్నాను.

ఇప్పటికే పోలీసు బలగాలు బిర్లామందిర్ చుట్టూ చేరాయి. గాంధీకి రక్షణ హడావుడి నచ్చేదికాదు – నాయకులు ప్రజలకు దగ్గరగా ఉండాలని అనేవారు – అయినా అక్కడవున్న నన్నుగాని, మిగతా సందర్శకులనుగాని పోలీసువారు బయటకు తోసివేయలేదు. మరికొంత సేపటికి ప్రధాని నెహ్రూ అక్కడి కాంపౌండ్‌గోడ వైపు కదలటం చూశాను. అప్పటికే బిర్లామందిర్ చుట్టూ బైట జనసమూహం చేరింది. 'ఈశ్వర అల్లా తేరేనామ్' అంటూ– 'గాంధీ జోహార్లు' అంటూ లయ బద్ధంగా పాడుతున్నారు.

నెహ్రూ అప్పటికే ఆ ఎత్తయినగోడ ఎక్కారు. ఆయన కళ్ళవెంట ధారగా కన్నీరు కారుతోంది. అవి తుడుచుకుంటూ – "జ్యోతి ఆరిపోయింది – బాపు ఇకలేరు – ఒక ఔన్నత్యం అంతరించింది – ఇప్పటివరకూ మనకు వెచ్చని వెలుగు నిచ్చి దారి చూపిన తార అదృశ్యమైంది – ఇక మనకు చీకటే..."



గాంధీ మరణాన్ని ప్రకటిస్తున్న నెహ్రూ




అంటూ బావురుమన్నాడు. ఆయనతోపాటే జనసముద్రం కూడా ఘోష పెట్టింది. ఈ విషాదం అందర్నీ కమ్ముకుంది.

గాంధీని మూడుసార్లు దగ్గరగా కాల్చిన నాథూరాం గాడ్సె నాకు కనపడలేదు. బహుశా లోపల ఏ గదిలోనో బంధించి వుంటారు – కాని ఆ ప్రాంతంలో రక్తపుమరకలు చూడగలిగాను. గాంధీ నడిచిన దారిలో కొన్ని పూలు కూడా పడి వున్నాయి. కాని ఆయన గమ్యం చేరకుండానే ఈ దుర్ఘటన జరిగింది. చుట్టూ జనం వున్నా ఈ దారి నిర్మానుష్యంగా వున్నట్లనిపించింది.

బహుశా అక్కడవున్న పరిస్థితులకు నా ఉద్వేగం కూడా కొంత కారణం కావచ్చు. కాని వాతావరణం విషాద పూరితమై ఎంతో భారంగా అన్పిస్తోంది. గాంధీ మరణం ఎంతటి శూన్యానికి కారణమవుతుందో వూహించగలను. నా కళ్లముందే చరిత్ర విస్ఫోటనం చూస్తున్నాను. నాకు ఈ విలేఖరి ఉద్యోగంలో అనుభవం తక్కువే. ఇంకా ఢక్కామొక్కీలు – తినలేదు – భయంకర దేశవిభజన సంఘటనల తర్వాత కూడా నేను మనసులో సున్నితంగానే వున్నాను. ఇప్పుడు బహిరంగంగానే దుఃఖించాను. అక్కడి వాతావరణం చూస్తే ఎవరో కుటుంబసభ్యుడు చనిపోయినట్లు, అందరూ అనాథలయినట్లూ వుంది.

నా ఉద్వేగం బహిర్గతమయి – నాలో గత కొంత కాలంగా రగులుతున్న కోపాన్ని ఈ కన్నీళ్ళతో చల్లబరిచిందా అనిపించింది. దేశవిభజన సమయంలో జరిగిన మారణకాండ తెలిసిన సమయం నించీ నాకు మనశ్శాంతి లేక ఆగ్రహంతోనే కుతకుతలాడిపోయాను. ఈ దుఃఖమే నాకు సాంత్వన కలిగించింది.

ఒక వారం రోజుల ముందే గాంధీ బెంగాల్ ముఖ్యమంత్రి ఒసి రాయ్‌తో అన్నారు : "ఏమి మంచి జరిగింది? ఇటు ప్రజానీకానికి – అటు పాలకులకు నాతో ఉపయోగం ఏమి వుంది – ఇప్పటి పరిస్థితుల్లో దేవుని స్మరిస్తూ మరణించటమే మేలు" అని అన్నట్లుగానే "హే రామ్, హే రామ్" అంటూనే నేలకు ఒరిగాడు.

ఆయన ప్రార్థన చేసే స్థలానికి వెళ్ళి చాలా సేపు ఒంటరిగా నిలబడ్డాను. అక్కడొక అద్భుతమైన వాతావరణం వున్నట్లనిపించింది. అదివరకు ముందు కొన్ని రోజుల క్రితం ఇక్కడి స్థలంలో గాంధీ ప్రార్థన సమయంలో నేనూ వున్నాను. అప్పుడే ఆ వెనక ఎక్కడో ఒక బాంబు పేలింది. అదీ ఏదో దీపావళి టపాసు అనుకున్నాను. ఎందుకంటే గాంధీజీ ఆ శబ్దానికి ఎటువంటి స్పందన చూపకపోవటమే కారణం – ఆయన ప్రార్థన కొనసాగించారు. మర్నాడు వార్తా పత్రికల్లో చూసినప్పుడే తెలిసింది – అక్కడ బాంబు పేలిందని.

ఆ సమయంలో ఆయన అన్న మాటలు ఇంకా నాకు వినపడుతూనేవున్నాయి. "నాకు హిందువులు – ముస్లిములు రెండు కళ్లు" అని.

ఈ జాతి–ఈ దేశం ఆయన మాటలను అనుసరిస్తారా? అదే గొంతును ఇప్పుడు – ఒక పిచ్చివాడు వినపడకుండా చేశాడు. మరి హిందూ – ముస్లిమ్ సఖ్యత, గాంధీ ప్రాణత్యాగం తర్వాతనైనా సాధ్యమవుతుందా?

కనీసం ప్రస్తుత విషాదం – హిందువుల్ని, ముస్లింలని, సిక్కులని, క్రిస్టియన్లని అందర్నీ ఒకే విధంగా అలుముకుంది. జాతి అంతా – ఈ దుఃఖసమయంలో ఒక్కటిగా నిలిచింది.

తరువాత ఆఫీసుకు చేరాను. విషాదం అంతటా అలుముకునే వుంది. నేను ఎవరితోనూ మాట్లాడలేకపోయాను.

దేనినీ చూడలేకపోతున్నాను. అక్కడ కూర్చొని జరిగిన సంఘటనలన్నీ వ్రాద్దామని ప్రయత్నించాను – ఎన్నో విషయాలు చెప్పాలి, కాని నా చేతులు వణుకుతున్నాయి.

నేను వ్రాసిన కొన్ని అక్షరాలు నా కన్నీటితో తడిసిపోయాయి. అప్పుడు మా పత్రిక సంపాదకుడు నన్ను పిలిచి ఏమి జరిగిందో చెప్పమని మెల్లిగా అడిగాడు – అప్పటికెలాగో ఆ సంఘటనలు వ్రాసి ఇచ్చాను.

తర్వాత సంపాదకుడు ఇచ్చిన మరొక ఏజన్సీ కథను – నేను అనువాదం చేయలేక పోయాను. అప్పటికే ఉద్వేగ భరితమైన ఆగ్రహం, దుఃఖం నన్ను ఊపిరాడనీయలేదు. ఆ కథ – పూనాలో చెలరేగిన మతకల్లోలాలు – గాడ్సె స్వస్థలమైన పూనాలో అల్లర్లు జరుగుతున్నాయి. ఇవన్నీ వినే ఓపిక నాకు లేకుండాపోయింది. ఈ మతకల్లోలాల వలనే కదా గాంధీ చనిపోయింది. మళ్లీ ఈ కథంతా ప్రజలకు చెప్పాలా? ఆ విధంగా మా పత్రికలో ఆ కథ ప్రచురితం కాలేదు.



ఇరాక్‌లో అమెరికా సైన్యం

మర్నాడు సంపాదకుడు నన్ను పిలిచి "నువ్వు ఈ వృత్తిలో వుండదలచుకుంటే ప్రజలకు నిజాన్ని చెప్పాలి. అది నీకు నచ్చినా, నచ్చకపోయినా, అది మంచి దయినా, కాకపోయినా" అని చివాట్లు పెట్టాడు.

నేను ఈ వృత్తిలోనే వుండదలచాను. ఆ తరవాతి ప్రతి సంఘటనా నిజాయితీగా 'రిపోర్టు' చేశాను. కాని ప్రతి మత సంఘర్షణ కథ రిపోర్టు చేస్తున్నపుడు కూడా గాంధీ మాటలే గుర్తుకు వచ్చేవి – 'హిందూ – ముస్లిం' నా రెండు కళ్ళు అని – ఎప్పటికయినా ఈ విభేదం సమసిపోతుందా? ఈ సంఘర్షణలు ఆగిపోతాయా? అని ఆశ్చర్యపోతుండేవాడిని.

గాంధీ మరో మాటకూడా అన్నారు – "దేశానికి స్వాతంత్ర్యం అయితే వచ్చింది – ఇంకా ఆర్థిక స్వాతంత్ర్యం సాధించవలసి వుంది" అని. గాంధీజీ రెండో కల కూడా నెరవేరినట్లు లేదు.

అప్పటిలో వార్తా మాధ్యమాలు (టీవీలేదు) స్వాతంత్ర్యోద్యమాన్ని – జాతీయతను ప్రతిబింబించేవి – ఒక రకమైన త్యాగశీలమైన నిబద్ధతతో పనిచేసేవి. విలువలకు కట్టుబడి వార్తలు ప్రచురించేవి. జాతి సమగ్రత అప్పటి వార్తా పత్రికలకు బలం. కాని ఇప్పటి వాతావరణం పూర్తిగా భిన్నంగా వుంది – ఈ విషయం తరువాత మాట్లాడుకుందాం.

ప్రసారమాధ్యమాల శక్తి చాలా గాఢమైనది–

ఎంత నిరంకుశ ప్రభుత్వమైనా ప్రజామోదం లేకుండా పరిపాలన సాగించలేదు. వారు ఆమోదం వ్యక్తపరిచినా, గుప్తంగా వుంచినా సరే. ఫ్రెంచ్ విప్లవానికి ముందు – అప్పటి అధికారం: రాజరికానికి, మతాధికారానికి, సామాన్య ప్రజానీకానికి, వీరి మూడుకాళ్ళ మీదే నిలబడినా – అప్పటికి ప్రచురణ మాధ్యమం పురిటిలోనే వున్నా– దానిని నాలుగో శక్తిగా గుర్తించబడింది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రపంచంలో పెరిగినకొద్దీ – వార్తా పత్రికల శక్తి కూడా పెరుగుతూ వచ్చింది. ఎందుకంటే – ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర మరింత ముఖ్యమైనది. ప్రజల ఆలోచనా, ఆమోదాలు ప్రజాస్వామ్యంలో తప్పనిసరి.

అమెరికాలో అధ్యక్షుణ్ణి ప్రజలే ఎన్నుకుంటారు. అంటే ఇది ప్రజాప్రభుత్వమన్నమాట. ఇక్కడ వార్తాపత్రికలు చాలా కీలకమైన పాత్రపోషిస్తాయి. ఎంతో శక్తివంతమైనవిగా రూపొందాయి (మన పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజలపాత్ర

ఓటువేయటంతో ముగుస్తుంది. ప్రధాని ఎవరో, మంత్రులెవరో వారికి ప్రత్యక్ష ప్రమేయం వుండదు). అయినా భారతదేశంలో వార్తాపత్రికల పాత్ర ఎంతో ముఖ్యమైనదిగా వుంది. పత్రికలు పూర్తిస్థాయి పాత్ర వహించాలంటే ప్రజలు చదువుకున్నవారై వుండాలి. నిరక్షరాశ్య దేశాలలో ఏ ప్రభుత్వమున్నా, వార్తా పత్రికల ప్రమేయం తక్కువగానే వుంటుంది. అయితే ఏ దేశంలోనైనా – పత్రికలలో వచ్చిన వార్తకు ఎంతో విలువ వుంటుంది – నోటితో చెప్పిన దానికంటే – ఒక్కసారి ప్రచురణ అయిన వార్తకు ప్రాధాన్యత, పవిత్రత అధికం.

చరిత్రలో ఇప్పటివరకు మతపరమైన నమ్మకాలన్నీ పవిత్ర గ్రంథాలపైనే ఆధారపడినాయి. చదువుకున్నా, లేకపోయినా, ప్రజలు నమ్మేది అక్షరాన్నే. అక్షరబద్ధమైన వాక్యాలనే విశ్వసిస్తారు. వాటికి అంత శక్తి వుంది. అందుకనే ఈ శక్తివంతమైన మాధ్యమాన్ని ఎంతో నిబద్ధతతో ఉపయోగించాలి. ముఖ్యంగా వార్తా పత్రికలు, భారతదేశంలో వ్రాత ప్రతులకున్న ప్రామాణికత, పాత్రికేయులకున్న స్వాతంత్ర్యాన్ని ఎంతో జాగరూకతతో వినియోగించుకోవాలి. అన్ని దేశాలలో మాదిరిగానే – మన పత్రికా ప్రపంచం కూడా బాధ్యత, హక్కులు కలిగివుంది. బాధ్యతల్లో మునుముందు ప్రజలకు నిజాయితీగా వార్తలను చేరవేయటం–దేశ భద్రతలకు, ప్రజాహితంకోరే విధంగా కథనాలు ప్రచురించటం – ఆర్థికపరమైన – సంక్లిష్టమైన విషయాలను సామాన్యునికి అర్థమయ్యే విధంగా ప్రచురించటం – అనేకానేక విషయ సంచయాలను సమన్వయపరిచి ఒక ప్రణాళికారూపం ఇవ్వడం – చివరగా దేశ సౌభాగ్యానికి ఒక ప్రామాణికమైన అభిప్రాయాల సమగ్రతను ఏర్పరచటం! ఇంతటి బృహత్తరమైన బాధ్యతను నెరవేర్చవలసి వుంది.

The Washington Post



ప్రెసిడెంట్ నిక్సన్

ఇది అంత సులభమైన విషయం కాదు. పాత్రికేయులకు పితామహుడైన చార్లెస్ ప్రెస్టోవిక్ "ఏదైనా చెప్పవచ్చు – కాని నిజం పవిత్రమైనది సుమా.." ఇది ఇప్పటికీ ఆచరణీయమే కదా! ఈ మాటే నేనంటే – "ఆఁ ఇది పాతచింతకాయ.." అని కొట్టి పారేస్తున్నారు ఇప్పటి తరం! కాని 'నిజాయితీ కూడా పాత చింతకాయేనా!' కానేకాదు. ఎటొచ్చీ ఇప్పటి రోజుల్లో నిజం బైటపెట్టటానికి పద్ధతులు మారాయి. ఇవాళ వార్తలు చేరవేసే పాత్రికేయుడు – వారికి తెలిసిన విషయంలో ఎంత వరకు సత్యముందనేది తెలుసుకోవలసి రావటం ఇబ్బందిగా వుంది. సరిగ్గా ఇక్కడే మామూలు పత్రికా విలేఖరికి – అసలైన పాత్రికేయునికి భేదం తెలియవస్తుంది. ఎందుకంటే వార్తలోని నిజాన్ని తెలుసుకోవటానికి అసలైన పాత్రికేయుడు ఎంతో శ్రమ, కష్టాలకు లోనవుతాడు. తన కథనాన్ని వ్రాసేముందు – ఈ సందర్భంగానే ఒక వార్తకు ఇవ్వవలసిన ప్రాముఖ్యతను నిర్ణయించేది – అది వ్రాసే విలేఖరే కాదు – ఆ వార్త ఏ పుటలో – ఏ మూల ప్రచురించబడాలనే నిర్ణయంలో ఉపసంపాదకుల చేయికూడా వుంటుంది. ఆ కథనాలు – తీరుతెన్నులు మారి, ప్రజల దృష్టిలో పడకుండా పోవచ్చు.

గత కొన్ని సంవత్సరాలుగా మనదేశంలో జరగకూడనిదే జరిగింది, పత్రికా ప్రపంచంలో. ఈ మధ్య ఢిల్లీలో జరిగిన సెమినార్‌లో – గత లోక్‌సభ ఎన్నికల సమయంలో, వార్తా పత్రికలు, టీవీ ఛానెళ్లు, పార్టీ సభ్యుల నుంచి డబ్బు తీసుకుని వార్తలు రాశారని, కొంత బెదిరించి కూడా వసూలు చేశారని అభియోగాలు వచ్చినాయి. కేంద్రమంత్రి కపిల్ సిబాల్, ఈ సెమినార్ ప్రారంభిస్తూ 'ఇదెలా జరిగిందో మీకు తెలుసు, పత్రికల్లో కథనాలు, ఎవరికి అనుకూలంగా వారు సొమ్ము ముట్టచెప్పి వ్రాయించుకున్నారు – ఎంత డబ్బు చేతులు మారిందో కూడా తెలుసు" అని ముగించారు.

ఈ సెమినార్‌లో ఒరగబెట్టినదేమీలేదు. కాని ప్రతిపక్ష నాయకుల్లో ఒకరు నాతో "ఎంక్వైరీ కమిషన్ వేస్తే – నేను సాక్ష్యం చెపుతాను" అని గట్టిగా అన్నాడు.

అసలు వింత ఏమంటే - ఈ సెమినార్లో జరిగిన పై విషయాలేవీ (సిబాల్ చెప్పిన వార్త) మర్నాడు పత్రికల్లోగాని, టీవీల్లోగాని రాకపోవడం!

అంటే మీకర్థమయ్యే వుంటుంది - మేమంతా ఒకే గూటిలో ఉన్నామని. మాలో కొందరు ప్రెస్ కౌన్సిల్‌ని ఒక కమిటీ వేయమని - ఈ అభియోగంపై విచారణ జరపమనీ అడిగాము. అప్పుడే ఎలక్షన్ కమిషన్ తలుపుకూడా తట్టాము, ఇందులో నిజా నిజాలు తేల్చమని- అందుకు వారి సమాధానం-ఈ ఇచ్చిపుచ్చుకోవటాలన్నీ ఎన్నికల ఖర్చుకిందే వస్తాయి అని ముగించింది.



WEDNESDAY, JULY 30, 2008

Hindustan Times

hindustantimes.com

NEW DELHI • METRO

Price along with Hindustan Rs. 4.50 / Price along with Mint Rs. 3.

ONE-ON-ONE

Surveying the scene

HT Horizons Correspondent

**Why has IIPM always been opposed to B-school rankings?**
Well, not just IIPM, but even Harvard and the IIMs have been opposed to such rankings. And I guess any B-school that has a strong belief in its course content would be opposed to B-school rankings. At IIPM, we have always believed that there is no other B-school globally that has a better course content than ours. And it stems out of hard intellectual facts. Our courses are a combination of an MA in Economics with a specialisation in International Planning and an MBA with a compulsory specialisation in marketing. There is no other B-school globally that teaches more, so to be ranked by those who have no idea about management education, frankly speaking, is totally unacceptable.

**But these are survey-based ranks, aren't they?**
I believe these rankings are primarily editorial decisions; and since most editors have no clue about management education, they don't even have the intelle to question the status quo. Thus year after year, they rank the IIMs at the top, that too mostly i one particular order. It's a sham to see such rankings. In the USA for example, Harvard often even gets ranked below the top 10 and even 15! There are newer B-schools that get ranked at the to often because of their innovativ courses.

**Considering the fact that IIP has always been opposed to B school rankings, how important are the Zee Business rankings to IIPM?**
They are quite important to IIPM and more so for the worl of B-schools. The survey of India's best B-schools by Zee Bus ness, in association with Syno vate, ranks IIPM as the 7th bes B-school in India and the Number 1 B-school in India in the 'Global Exposure' category. At IIPM, we were tired of certain rankings, from time to time ranking us Number 4 or Number 2 in certain criteria, when we always knew that we shoul have been ranked Number 1 by all means. And in the Zee rankings, for the first time, IIM (A) in particular, has been ranked below a non-IIM institute, namely IIPM. And this was im portant! What I hope these rankings will do is give coura to other media houses to come forward, question more and dare to tell the truth. The big barrier has been broken and b fore one realises, we might see barrage of new and bolder rankings, which do not stick to that hilarious sequence of A, B and C (IIMs). It only shows the ignorance and lack of judgme of business editors.

**So, as per you, IIPM should b ranked the Number 1 B-scho in the country?**
No I don't think so. We should n be ranked the Number 1 B-schoo in the country till students start preferring us over the IIMs. And that will happen only once our placements become better than theirs. That's why we are focusing phenomenally on placement - and especially on internationa placements - to take the IIMs head on. This year has been gre and we hope to beat them soon, least on the international placements parameter. Having said that, I firmly believe that we should be ranked Number 1 in In dustry Interface and most impor tantly in course content as well by one and all, irrespective of ou overall rankings. Any survey tha doesn't rank us Number 1, at least in course contents, display its lack of intellect to judge education. IIPM's biggest forte has been its education and we remain Number 1 in that, rank or no rank.

Any survey that doesn't rank us Number 1, at least in course contents, displays its lack of intellect to judge education. IIPM's biggest forte has been its education and we remain Number 1 in that, rank or no rank!

Professor Arindam Chaudhuri

Dean, Centre for Economic Research and Advanced Studies, IIPM

బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలలోని చాలా మంచి పత్రికా విలేఖరులున్నారు.

పాకిస్తాన్‌లో మార్షల్‌లా అమలులో వున్నపుడు-అక్కడి పాత్రికేయులు దానిని ఎదిరించారు. అందుకు శిక్షలు కూడా అనుభవించారు. మనదేశంలో 'అత్యవసర పరిస్థితి'లో కొందరిని జైల్లో పెట్టారు. అంతే - అంతమాత్రానికే మనం లొంగి పోయి సిగ్గులేకుండా అప్పటి ప్రభుత్వానికి తొత్తులుగా మారి పోయాము.

ఈ మధ్య బంగ్లాదేశ్‌లో పత్రికలన్నీ ప్రజాస్వామ్యాన్ని, తమ చుట్టూ వున్న పరిస్థితులన్నీ వ్యతిరేకంగా ఉన్నా, విలువలు నిలబెట్టటానికి ఎంతో శ్రమపడ్డాయి.

శ్రీలంకలో కూడా ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పత్రికలు పోరాడాయి. ఒకరిద్దరు పాత్రికేయులు చనిపోయారు కూడా.

ఇప్పటికి ప్రెస్ కౌన్సిల్ విచారణ పూర్తయి ఎనిమిది నెలలయింది. కాని దానిని స్వార్థపరులు అణచిపెట్టి వుంచారు - మరుగున పెట్టారు. 2004 ఎన్నికల సమయంలో కూడా ఈ రకమయిన పుకార్లు, అభియోగాలు వచ్చాయి. అయితే ఇందులో చిక్కుకున్న వార్తా పత్రికలు, టీవీ చానెళ్ల సంఖ్య తక్కువే. అలాగే చేతులు మారిన సొమ్ము కూడా తక్కువే. దానికి కారణం-అది అందరికీ అందుబాటుకు రావటమే- బజారులో దొరికే సరుకు అయిపోయింది. ప్రముఖమైన వార్తా పత్రికలు - టీవీలపేర్లు యథేచ్ఛగా ప్రచారం చేయబడ్డాయి.

ఇందిరా గాంధీ నాటి 'అత్యవసర పరిస్థితి' కాలంలో కూడా వార్తా పత్రికలు తమనుతాము కించపరచుకున్నాయి. ఏదో ఒకటి, రెండు పత్రికలు - ఒకరిద్దరు పాత్రికేయులు తప్ప - మిగితా వారంతా భయంతో తలవంచారు - లేదా అమ్ముడు పోయారు. అప్పుడు అద్వానీ అన్నారు - "మిమ్మల్ని కొద్దిగా వంగమంటే-కింద పాకటం మొదలుపెట్టారు." అదిగో అప్పటినుండే మనదేశంలో పత్రికలకు చెడుకాలం దాపురించింది. ఇప్పుడు ఒక ఫార్స్‌గా మారిపోయాయి!

సినిమా వాళ్ల జాతరతో లేదా క్రికెట్ వీరుల బొమ్మలతో బ్రతికేస్తున్నాయి. టీవీల పోటీ ప్రపంచంలో పత్రికలు కొట్టుకు పోతున్నాయి. సంచలన వార్తల కోసం పరుగులు పెడుతూ దిగజారిపోతున్నాయి. మన పాత్రికేయులతో పోలిస్తే పాకిస్తాన్,

నిజమే-రాజకీయనాయకులు మనల్ని వాడుకో ప్రయత్నిస్తారు. వారి ప్రాధాన్యతలు వారివి; వారి చేతిలో కీలుబొమ్మల్లా మారిపోతాము. మనం ఎప్పుడైతే వారికి అనుకూలమైన వార్తలు ప్రచురిస్తామో (అందుకు ప్రతిఫలం తీసుకుని) మన నిజాయితీ మంటగలసి పోయినట్లే - మన వృత్తి ధర్మం మట్టిలో కలిసినట్లే. ప్రసార మాధ్యమాలను (ముందుకు చెప్పుకున్నట్లు ప్రజల పాలిట) నాలుగో స్తంభంగా ఎందుకు పిలుస్తారు? ప్రజాస్వామ్యం అను మహాసౌధం దృఢంగా నిలబడాలంటే ఈ నాలుగో స్తంభం తప్పక వుండాలి.

ఇప్పటి పత్రికలు చదివినా - టీవీలు చూసినా నాకు అనిపిస్తుంది, ఇప్పుడు మరో 'అత్యవసర పరిస్థితి' అమలు అవుతుందా అని. ఇప్పుడు నిజం-సత్యమంటే, ఎవరికి వారు నిర్వచించేది అయిపోయింది. ఇక విలువలనేవి మచ్చుకయినా లేకుండా పోయాయి. మనదేశం జనానా ప్రజాస్వామ్యమా? ఏదో కొందరు జేబులు నింపుకోవటానికి, అవకాశవాదులు పాలించటానికి!

*మిగతాది 39-40వ పుటలలో ...*



## గాన గంధర్వ

# బాలమురళీ కృష్ణ

*- పాలగుమ్మి విశ్వనాథం*

ఆరోజు పుష్య బహుళ పంచమి (5-1-1942). కావేరి తీరాన తిరువయ్యూర్ గ్రామంలో త్యాగరాజస్వామి సమాధికి ఎదురుగా, ఆనాటి మేటి సంగీత విద్వాంసులంతా బారులు తీర్చి కూర్చుని ఉన్నారు.

ఒక మీసాల పెద్దమనిషి ఒళ్ళో ఒక బాలుడు కూర్చుని ఉన్నాడు. ఈ మీసాల పెద్దమనిషి ఆ బాలుడి చెవిలో ఏదో ఊదారు. వెంటనే ఒక గాయకుడు ముగించి మరొక గాయకుడు ఆరంభించే సమయంలో చటుక్కున ఒక తీగలాంటి గొంతు, మధురాతిమధురంగా రివ్వున లేచింది. 'ఈశమనోహరి' రాగంలో 'మనసా శ్రీరామచంద్రుని' - అనే కీర్తన సమ్మోహనంగా పాడింది ఆ లేత గొంతు. సభలో ఒక్క క్షణం ఎవ్వరూ ఊపిరి కూడా పీల్చుకోలేనంత నిశ్శబ్దం. మరుక్షణంలో "పాడింది ఎవరు? ఎక్కడనుంచి వస్తోంది ఈ పాట!" అంటూ అన్నీ ఆశ్చర్యార్థకాలే! ఒకటే కోలాహలం. అప్పుడు ఆ మీసాల పెద్దమనిషి లేచి నుంచుని ఆ బాలుణ్ణి పైకెత్తి అందరికీ చూపించారు. అపుడు ఒక కార్యకర్త "వీరు మాకు పరిచయస్థులే. గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు. ఈ బాలుడు పంతులుగారి శిష్యుడు బాలమురళీ కృష్ణ. పదేళ్ళ ఈ బాలుని తండ్రి బెజవాడ వాస్తవ్యులు మంగళంపల్లి పట్టాభి రామయ్యగారు. వీలు చూసుకుని ఈ బాలుని కార్యక్రమం కొద్దిసేపు ఏర్పాటు చేస్తాం" అని చెప్పడంతో సద్దుమణిగింది. మిగతా కార్యక్రమాలు అంతరాయం లేకుండా కొనసాగాయి.

రామకృష్ణయ్యగారు ఆ కార్యక్రమాలలో 7వ తారీఖు రాత్రి 8 గంటలకు పాడవలసి ఉంది. పంతులుగారు కార్యకర్తలతో తన ఆరోగ్యం అంత సరిగాలేదనీ, కాబట్టి తన శిష్యుడు బాలమురళికి ఆ సమయం కేటాయించమనీ కోరారు. పదేళ్ళని చెప్పినా చూడడానికి పదేళ్ళ పిల్లవాడిలా కనిపించటం లేదు.

'ఆ అర్భకుడు పెద్ద విద్వాంసులకోసం కేటాయించిన ఆ ముఖ్యమైన సమయంలో పాడడమా? అంతసేపు పాడగలడా!' అంటూ అనుమానాలు కలిగినా పంతులుగారి మాట మీద మొత్తానికి 7వ తారీఖున 45 నిమిషాలు టైమ్ ఇచ్చారు. అందరూ కుతూహలంతో చూస్తున్న 7వ తారీఖు వచ్చింది. "ఎవరో తెలుగు కుర్రాడు పదేళ్ళవాడు పాడతాడట!" అనేవార్త ఊరంతా ప్రాకింది. కిటకిటలాడుతూ జనం కూర్చున్నారు. ఇంతలో ఒక వాలంటీరు బాలుణ్ణి ఎత్తుకుని వచ్చి వేదికమీద కూర్చోబెట్టాడు. దృఢకాయులైన పక్కవాయిద్య విద్వాంసుల మధ్య కూర్చున్న పిల్లవాడు ఎవరికీ కనిపించటం లేదనీ జనం గోలపెట్టారు. అప్పుడు అందరికీ కనిపించేలా బాలుడు కూర్చునే ఆసనాన్ని ఎత్తుచేశారు. వెనుక తండ్రి పట్టాభి

రామయ్య తంబురా శ్రుతివేస్తున్నారు. బాలమురళి చుట్టూ ఉన్న జన సందోహాన్ని కలయజూసి మందహాసంతో పాట ఆరంభించాడు. ఒక్కసారి వాతావరణమే మారిపోయింది. ఎదురుగా కూర్చుని పాడుతున్నది పదేళ్ళ బాలుడా! లేకపోతే ఆ సంగీత సరస్వతి ఈ బాలుడి రూపంలో వచ్చి ఈ దివ్య గానాన్ని వినిపిస్తోందా! ఒకటే ఆశ్చర్యానందాలు! ఈ అమృతగాన ప్రవాహంలో 45 నిముషాలు ఇట్టే దొర్లిపోయాయి. కార్యకర్తలు మరో అరగంట పొడిగించారు. తర్వాత మరో అరగంట, మరో పావుగంట ఇలా పొడిగించుకుంటూ వెళ్ళారు. చివరికి మంగళం పాడి కచేరీ పూర్తి అయ్యాక ఒక్కసారి జనప్రవాహం వేదికచుట్టూ మూగేశారు, ఈ బాలుణ్ణి దగ్గరనుంచి చూడటానికి. వెంటనే ఒక జమాజెట్టీ లాంటి వాలంటీరు వచ్చి పిల్లవాణ్ణి భుజాన వేసుకుని జన సమూహాన్ని చీల్చుకుంటూ వెళ్ళి ఇట్టే మాయమయ్యాడు. గురువుగారు రామకృష్ణయ్య పంతులుగారు, తండ్రి పట్టాభి రామయ్య పిల్లవాడు ఏమయ్యాడో అని కంగారు పడుతుంటే, బెంగుళూరు నాగరత్నమ్మాళ్ ఈ తొడతొక్కిడిలో పిల్లవాడికి ఏమి హాని జరుగుతుందోనని పిల్లవాణ్ణి తెచ్చి తన గదిలో పెట్టి, తలుపులు వేసి ఎవరూ రాకుండా చూడమని ఒక వాలంటీర్‌ని కాపలా పెట్టారని తెలియ వచ్చింది. తర్వాత నాగరత్నమ్మాళ్ ఒక స్వాములవారిని తీసుకువచ్చి ఈ బాలుడ్ని ఆయన పాదాలపై పడేసి “స్వామీ ఈ బాలుడు సాక్షాత్తు త్యాగరాజు అవతారం. ఈనాడు వాడు పాడిన తీరు వర్ణనాతీతం. మా జన్మలు ధన్యమయ్యాయి. తమరు ఆశీర్వదించండి స్వామీ. కలకాలం కర్ణాటక సంగీతానికి సేవజేసే భాగ్యం ఈ అర్భకుడికి ప్రసాదించండి. ఏ పాపిష్టి వాక్కుల, పాపిష్టి దృక్కుల దోషం ఏనాడు ఇతనికి తగలకుండా ఉండేట్లు దీవించండి” అని ప్రాధేయపడింది. వెంటనే స్వాములవారు బాలుణ్ణి దగ్గరగా తీసుకుని, ఆప్యాయంగా తల నిమురుతూ “ఇతడు కారణజన్ముడు. ఇతని కళామయ జీవితాన్ని, ఏ అడ్డంకులు, ఏ దోషాలు ఆపలేవు” అని దీవించారు.

మొదటిసారి నేను బాలమురళి పాట విన్నది, కాకినాడలో కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారి ఆధ్వర్యంలో నడుస్తున్న సరస్వతీ గానసభలో. అప్పటికి బాలమురళికి పన్నెండేండ్లు ఉండవచ్చును. ముఖమల్ కోటు, కోటు ముందర భాగం అంతా బంగారు మెడల్సు, చిరుమందహాసం చిందులాడే లేత ముఖం. ఎదురుగా వేలకొద్దీ ప్రేక్షకులు కూర్చున్నా జంకూ గొంకూలేని ఆత్మవిశ్వాసం. అదీ ఆనాటి బాలమురళి గురించి జ్ఞాపకం. అప్పుడు మురళి గొంతు అయిదున్నర శ్రుతిలో మధురమైన కంఠం ఎన్ని హృదయాలను చుట్టేసుకుందో! చిన్ననాటి ఆ కచేరీ మొదలు ఈ అరవై ఏళ్ళలోనూ విన్న కచేరీల అపూర్వ ఘట్టాలు, మధురమైన నాదానుభవాలు ఈ నాటివరకు పచ్చపచ్చగా నిలిచి



వుండటానికి కారణం ఏమిటి? ఆయన కళాసృష్టిని విశ్లేషిస్తే ఎన్నో విషయాలు గమనించవచ్చు.

మొదటి మూడుస్థాయిల వరకు విస్తరించిన గాత్రం, అర్థపుష్టితో మాటల్ని ఉచ్ఛరించడం, ఏ భావాన్నయినా సరే సహజంగా వ్యక్తంచేయగల సమర్థత, మాటలు నలిగి పోకుండా, స్వరాల స్పష్టత కోల్పోకుండా, ఏ స్థాయిలో పాడినా సమానరక్తిని కలిగించగల గాత్ర సంపద ఇవన్నీ ఆయనకున్నాయి.

ఇంక శాస్త్ర విషయానికి వస్తే, అటురాగం విషయంలో గాని, ఇటు లయ విషయంలోగాని ఆయనది నిర్దుష్టమైన జ్ఞానం. పాండిత్య ప్రకర్షకు కొలబద్ద. కచేరీలలో పల్లవులు పాడటంలో బాలమురళి బహుదిట్ట. సాంప్రదాయంగా పాడే పల్లవులుగాక, అప్పటికప్పుడు క్లిష్టమైన పల్లవులు కల్పించి

పాడే నేర్పు ఆయనకుంది. ఆయన సృష్టించినవి ఎన్నో రాగమాలికా పల్లవులు ఉన్నాయి. ఆ రాగాల పేర్లు పల్లవులలో ఇమిడి ఉంటాయి. 'మోహనాంగి, కల్యాణి – పాహిమాం, ఆనందభైరవి' అన్న పల్లవిలో 'మోహనాంగి' అన్న అక్షరాలు మోహనరాగంలోను, 'కల్యాణి' అన్న అక్షరాలు కల్యాణి రాగంలోను, ఆనందభైరవి అన్న అక్షరాలు ఆనందభైరవి రాగంలోను అనేక తాళగతులలో పల్లవిని విస్తరిస్తూ స్వరకల్పనలో తరచు రాగాలను మారుస్తూ, అదేదో పెద్ద కసరత్తులా కాకుండా, అందచందాలకు ఎక్కడా లోపం రాకుండా అవలీలగా ఆయన పల్లవి పాడేతీరు అద్భుతం. అల్లాగే మరొక పల్లవి పాడే అమృతవర్షిణి, ఆనందభైరవి రాగాలలో త్రిశ్రజాతి ఝంపతాళంలో, సంకీర్ణగతిలో (క్రియకి 9 అక్షరాలు) పల్లవిని త్రికాలంచేసి పాడుతూ, స్వరాలతో సయ్యాటలాడుతూ మూడవకాలంలో స్వరప్రస్తారం చేస్తుంటే బాలమురళికి చెలగాటంగా ఉండేదేమోగాని, పక్క వాయిద్య గాళ్ళకు ప్రాణాంతకంగా ఉండేది. సంగీతంలో ఆయనకు 'అసాధ్యమనేది ఉందా' అనిపిస్తుంటుంది అప్పుడప్పుడు.

ఒకసారి మద్రాస్ మ్యూజిక్ అకాడమీలో పాడిన పల్లవి నాగస్వరావళి, హంసధ్వని రాగాలలో త్రిశ్రజాతి ఝంప ఖండగతిలో కూర్చబడిన పల్లవి. ఇందులో విశేషం ఏమిటంటే పల్లవి పూర్వాంగాన్ని నాగస్వరావళి రాగంలో ఆరంభించిన తర్వాత ఉత్తరాంగంలో హంసధ్వని మధ్యమ శ్రుతికి (అంటే గ్రహభేదం చేసి 'మ' ని 'స' జేసి) పాడటం మొదలెట్టేసరికి సభలో ఉన్న విద్వాంసులు కూడా కొంత తబ్బిబ్బు అయ్యారు. ఎందుకంటే మధ్యమాన్ని షడ్జంగాజేసి పాడితే, హంసధ్వని స్వరాలు, నాగస్వరావళి రాగస్వరాలు ఒకలాగే ఉంటాయి. అతను పాడుతున్నది 'హంసధ్వని రాగమా' లేక 'నాగస్వరావళి రాగమా' అని తికమకపెట్టే సందర్భం అది. అట్లాంటి సందర్భాలు బాలమురళి కచేరీలలో ఎన్నెన్నో!

మురళికి మరొక ప్రత్యేక ప్రతిభ ఉంది. సందర్భాన్ని బట్టి ఉవ్వెత్తున పైకి లేచి, తన ప్రత్యేకతను చాటుకునే శక్తి అప్పుడప్పుడు కనిపిస్తుంటుంది.

కీర్తన పాడే తీరులో బాలమురళిలో ఒక విశేషం కనిపిస్తుంది. ముఖ్యంగా త్యాగరాజ కీర్తనైతే త్యాగరాజస్వామి ఏ సన్నివేశంలో, ఏ మానసికావస్థలో ఆయన హృదయం లోంచి దూసుకువచ్చిందో, ఆ కీర్తన సృష్టికి వెనుక ఉన్న త్యాగరాజస్వామి హృదయవేదనగాని, ఆవేశంగాని, ఆకళింపుజేసుకుని, త్యాగరాజస్వామి హృదయావిష్కరణ చేసే ప్రయత్నం బాలమురళి కీర్తన పాడటంలో కనిపిస్తుంది.

ఒకసారి రేడియో సంగీతసమ్మేళన కార్యక్రమం. దేశం అంతా వినే ప్రసారం అది. కార్యక్రమం ముందర అనౌన్సర్, బాలమురళి కూడా తిరుగుతూ "మురళిగారు, ఐటమ్ చెప్పండి సార్ టైం అయిపోతోంది" అని వెంటపడుతుంటే 'అల్లాగే నోయ్' అంటూనే ఏ తొందరా లేకుండా పక్కవాళ్ళతో హాస్యోక్తులు పలుకుతూనే కంగారు పడుతున్న అనౌన్సర్‌ని చూసి "నీ కిష్టమైన ఐటమ్ రాసుకోవోయ్! నేను పాడేస్తాలే" అన్నారు. "నేను అంతపనీ చేస్తానండోయ్! తర్వాత నన్ను తిట్టి లాభంలేదు" అన్నాడు. "సరే నీ కిష్టమైనవి ఓ గంటకి సరిపడా, రెండో, మూడో ఐటమ్స్ రాసుకో" అన్నారు. ఏమి ధైర్యం అది! ఇంతలో టైం అయింది. వేదిక ఎక్కి పక్కవాయిద్య విద్వాంసులు పలకరించేసరికి తెరలేచింది. అనౌన్సర్ ముందుకు వచ్చి కార్యక్రమంలో పాల్గొనే కళాకారుల వివరాలు చెప్పి "దేవగాంధారి రాగంలో, త్యాగరాజస్వామి వారి క్షీరసాగరశయనా కీర్తనతో కచేరి ఆరంభం" అని పక్కకు తప్పుకున్నాడు. అనౌన్స్‌మెంటు అయిన తర్వాత గానీ ఆయన పాడబోయే కీర్తన తెలియదన్నమాట. సాధారణంగా దేవగాంధారి రాగం ఎవరూ ఎక్కువ సేపు ఆలాపనకు తీసుకోరు. ఆవేళ ఆయన దేవగాంధారిరాగం ఎంతో విశ్రాంతిగా విలంబకాలంలో, ఎంతో ఆర్తితో ఆలపించి, 'క్షీరసాగరశయనా నను చింతలు పెట్టవలెనా' అంటూ, 'చింతలు పెట్టవలెనా' అనేచోట త్యాగరాజస్వామి హృదయక్షోభ ఎన్నిరకాల చింతలకు గురి అయిపోయి, ఆయన మనస్సు నలిగిపోయిందో, ఆ వ్యథ అంతా బాలమురళి గాత్రంలో వ్యక్తమై త్యాగరాజస్వామి హృదయావిష్కరణ జరిగింది. ఆనాటి కచేరీలోని దేవగాంధారి రాగం, ఆ కీర్తన శ్రోతల మనస్సులలో అల్లాగే నిలిచిపోయింది. ఎటువంటి పరిస్థితులలో కూడా, ఏ మాత్రం తడబాటుకుగాని, అధైర్యానికి గాని లొంగని అచంచలమైన ఆత్మవిశ్వాసానికి మరొక సంఘటన వివరిస్తున్నాను.

ఒకసారి ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంలో బాలమురళి నేషనల్ ప్రోగ్రాం, అప్పుడన్నీ ప్రత్యక్ష ప్రసారాలే. ముందుగా రికార్డు చేయటమనేది లేదు. కార్యక్రమ పరిమితి గంటన్నర, కార్యక్రమంలో చివర మూడు లేక నాలుగు నిముషాలకు ఆఖరి అంశం ఒక తిల్లానా, కచేరీ ప్రారంభమయి నడుస్తోంది. గడియారాల గల్లంతు ఏమైందో తెలియదు. మురళి

పాడుతుంటే ఎదురుగా అనౌన్సర్ బూత్‌లోంచి కార్యక్రమ నిర్వాహకుడు ఒకాయన ఇంక 5 నిమిషాలే ఉంది అంటూ సంజ్ఞ చేశాడు. సరే మురళి పాడుతున్న కీర్తనని అందంగా ముగించి తిల్లానా ఆరంభించి సగం అయిన తరువాత – గాభరాగా అవతల అద్దంలోంచి ఒకటే సంజ్ఞలు 'ఆపవద్దని, ఇంకా 15 నిముషాలు టైం ఉందనీ! లైవ్ స్టూడియోలోకి వెళ్ళి చెప్పడానికి వీలులేదు. విషయం గ్రహించిన మురళి ఏ తొట్రుబాటు గాని, చిరాకుగాని ప్రదర్శించకుండా ఆ తిల్లానా అప్పటికప్పుడు రకరకాల తాళగతులతో, రకరకాల విన్యాసాలతో, ఎంతో కాలం కష్టపడి ఏర్చికూర్చి తయారుచేసి, ఎంతో సాధన చేసి పాడుతున్న రచనలా, పాడింది పాడకుండా, అడుగడుగునా నవ్యత స్ఫురిస్తూ, సుమారు 20 నిమిషాలు పాడాడు. ఆ తిల్లాన మురళి పాడిన తీరు అనితరసాధ్యం అని ఆనాడు మురళి కచేరీకి మృదంగం వాయించిన దండమూడి రామమోహనరావు అన్నారు.

బాలమురళిలో మరో ప్రత్యేక లక్షణం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వ్యతిరేక వాతావరణంలో, ఎవరినీ లెఖ్ఖ చేయకుండా, తలవంచకుండా నిలబడగలిగే స్వతంత్రత ఆయనలో కనిపిస్తుంది. ఈ లక్షణం చిన్నతనంనుంచీ ఉంది.

మురళికి వయొలిన్ వాదనలో కూడా మంచి ప్రావీణ్యం వుంది. చిన్నతనంలోనే ఆ వాద్యం ఆయనకు స్వాధీనమైంది. అప్పుడు ఆయనకు 14 ఏండ్లు. ఆనాడు సంగీత ప్రపంచంలో అత్యున్నత స్థానంలో ఉన్న సంగీత విద్వాంసుడు అరియకుడి రామానుజ అయ్యంగార్. ఒక జమిందారుగారి ఇంట్లో వివాహానికి అయ్యంగార్ కచేరీకి కారణాంతరాలవల్ల వయొలిస్టు రాలేకపోయాడు. ఆ సాయంకాలం అరియకుడి కచేరీకి వయొలిన్ కావాలి. అంతపెద్ద విద్వాంసుడు ప్రక్కన వయొలిన్ వాయించడానికి ఆంధ్రాలో ఎవరున్నారు? వారు వీరు అనుకొని, చివరికి 'పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి శిష్యుడు బాలమురళి అనే కుర్రాడు ఉన్నాడు. అతను బాగానే వాయిస్తున్నాడు అతనిని ప్రయత్నిద్దాం' అనుకుని ఈ విషయం అయ్యంగార్‌తో ప్రస్తావిస్తే ఆయన "ఫరవాలేదు, నేను సర్దుకొని పాడేస్తాను ఏర్పాటు చేయండి" అన్నారు. అప్పుడు తండ్రి పట్టాభి రామయ్యగారిని ఒప్పించి, బాలమురళిని అరియకుడి రామానుజ అయ్యంగార్‌కి పక్కన వయొలిన్ వాయించడానికి ఏర్పాటు చేశారు. బాలమురళి ఆ సాయం కాలానికి బందరు చేరి, పెళ్ళి సందర్భంగా జరుగుతున్న పార్టీలో స్నేహితుల మధ్య కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ అయ్యంగార్‌ని చూడడానికి వెళ్ళలేదు. ఇంతలో అయ్యంగార్ 'ఈ కుర్రాడు తనని ఇంకా వచ్చి చూడలేదే' అనుకుంటూ తన శిష్యుణ్ణి పంపించాడు. 'అయ్యో, పెద్ద కచేరీ ముందు ఉందే'! అనే చింత ఏమీలేకుండా ఇక్కడ ఫలహారాలు సేవిస్తూ స్నేహితులతో పరాచికాలు ఆడుతున్న బాలమురళిని చూసి ఆ శిష్యుడు అరవ తెలుగులో "గురువుగారు నువ్వు భయపడక్కరలేదు. సమ్మాళించుకుని పాడతాను అని చెప్పమన్నారు" అన్నాడు. ఒక్కసారి బాలమురళి ముఖంనించి చిరునవ్వు మాయమై "ఇలా చూడు! మీ గురువుగారికి చెప్పు, నా కోసం ఆయన ఏమీ సర్దుకొని పాడనక్కరలేదు. మీ గురువుగారి గొప్ప పాటను వినడానికి, ఇవాళ ఎక్కడెక్కడి నుంచో జనం వచ్చారు. ఆయనకు వచ్చినదంతా పాడెయ్యమని చెప్పు. నాకోసమని తగ్గించుకుని పాడనక్కరలేదు. నాకోసమని తగ్గించుకుని పాడితే ఆయనకు ఇంతకంటే రాదనుకుంటారు అందుచేత వచ్చిందంతా పాడెయ్యమను" అని అనేటప్పటికి శిష్యుడి ముఖం ఎర్రబడిపోయింది. గురువుగారి దగ్గరకు హుటా హుటిన వెళ్ళి మరి నాలుగు కలిపి చెప్పి 'ఆ పయ్యన్‌కి రొంబ తిమిర్‌సార్' అని అగ్నికి ఆజ్యం పోశాడు. అయ్యంగార్ రుద్రుడైపోయాడు. తన దగ్గరకి ముందుగా వచ్చి నమస్కారం చేసి, ఏం పాడతావో అని అడగనైనా అడక్కుండా ఇంత పొగరుగా మాట్లాడతాడా! అని రౌద్రావతారంలో ఉన్నాడు. కచేరీకి వస్తూ ముందు బాలమురళి వెళ్ళి నమస్కారం పెడితే ఇటువైపే చూడలేదు. కచేరీ మొదలైంది ఆటతాళవర్ణం మూడు కాలాలు పాడటంతోటే ఆరంభంనుంచి కచేరీ హోరాహోరీగా సాగుతోంది. అరియకుడి బాలమురళి వైపే చూడడంలేదు. కానీ ఆయన ఏం పాడితే దానికి సమఉజ్జీగా ప్రక్కన వయొలిన్ నడుస్తోంది. బలాబలాలు తేల్చుకునే పోటీలా కచేరీ నడుస్తోంది. అయ్యంగార్ తనవైపు చూడటం లేదు. ఇది గమనించిన బాలమురళి, కొంతసేపైనాక పక్కకి తిరిగి కూర్చోవడం మానేసి, ప్రధాన గాయకుడు కూర్చున్నట్టు, ప్రేక్షకులవైపు తిరిగి, ఆయన వేస్తున్న తాళంవైపు అన్నా చూడకుండా, అరియకుడి అన్న ప్రతిముక్క అవలీలగా వాయించేస్తున్నాడు. ఆ రోజుల్లో అయ్యంగార్ కాంభోజిరాగం, అందులో 'శ్రీ సుబ్రహ్మణ్యాయ నమస్తే' అనే కీర్తన అద్భుతంగా పాడతారని ప్రతీతి. అయ్యంగార్ కాంభోజిరాగాలాపన చేసి వదిలిన తర్వాత, వయొలిన్‌పై బాలమురళి వాయించిన కాంభోజీరాగానికి ఆయన ముగ్ధుడైపోయి, తెలియకుండానే

'శెభాష్' అన్నాడు. ఆయన శెభాష్ అనటం ఏమిటి వెంటనే బాలమురళి వయొలిన్ పక్కనపెట్టి ఆయన పాదాలు తాకి నమస్కరించాడు. అప్పుడు అరియకుడి ఆనందబాష్పాలతో "నాయనా నీది గొప్పజన్మ. నీ తల్లిదండ్రులు చేసుకున్న పుణ్యం వల్ల సరస్వతి నిన్ను కటాక్షించింది. కాని ఒక్క విషయం, పెద్దలని గౌరవించడం మరిచిపోకు. అనేసరికి బాలమురళి సవినయంగా "నాకు మీరంటే అమితమైన భక్తి. మీ శిష్యుడు నా దగ్గరకు వచ్చి నాలో ఉన్న సరస్వతిని అవమానించి నన్ను ఏమీ తెలియని అసమర్ధుడిలా జమకట్టి ఏమో అన్నాడు. అందుకు నేను బాధపడి ఏమో అన్నాను గాని, నాకు మీరంటే పరమగౌరవం" అనేసరికి, అయ్యంగార్ బాలమురళి తల నిమిరి ఆశీర్వదించారు. మిగిలిన కచేరీ అంతా పరమానందంగా గడిచింది. అది బాలమురళి 14వ ఏట జరిగిన సంఘటన.

ఆయన బాగా పెద్దయి, పేరు గడించుకున్నాక, ఆయనకు ఎదురైన చిత్రమైన మరో సంఘటన, మైసూరులో కచేరీ. వేదిక మీద బాలమురళి, అటు వయొలిన్, మృదంగం వాయించే విద్వాంసులు కూర్చుని ఉన్నారు. వెనుక నుంచి శ్రుతి పక్వమైన తంబురానాదం శ్రావ్యంగా వినిపిస్తోంది. వయొలిన్ విద్వాంసుడు పెట్టెలోంచి వయొలిన్ తీసి శ్రుతి చేయటంలేదు. మృదంగం వాయించే విద్వాంసుడు మృదంగం మీద ఉన్న తొడుగు కూడా తీయలేదు. వారిద్దరూ పేరున్న విద్వాంసులే. బాలమురళి మాత్రం నిశ్చలంగా కూర్చునే ఉన్నాడు. ప్రేక్షకులకి ఏమీ అర్థం కావటంలేదు. కొంతసేపటికి, ఆ విద్వాంసులిద్దరూ వేదిక దిగిపోయి, "మాతో కూడా ఒక అమ్మాయి కూర్చుని తంబురా శ్రుతి వేస్తుంటే మేం వాయించం" అని ఆ అమ్మాయి తంబురా వేయడంపట్ల అభ్యంతరం తెలిపారు. ఇంతలో తంబురా వేస్తున్న అమ్మాయి కంగారుపడి లేవబోతుంటే బాలమురళి ఆ అమ్మాయిని లేవవద్దని వారించి తంబురా వేస్తూనే ఉండమని సంజ్ఞ చేశాడు. సభా సెక్రటరీకి ఏమి చేయాలో పాల్పోవటం లేదు. ఇంతలో బాలమురళి ప్రేక్షకులనుద్దేశించి "ఆ విద్వాంసులు ఇరువురూ ఒక అమ్మాయి తంబురా వేస్తోంటే అభ్యంతరం తెలిపారు. నాకు అల్లాంటి అభ్యంతరం ఏమీ లేదు. మీరు ఎల్లాగా నా సంగీతం వినడానికి వచ్చారు కాబట్టి, నేను కేవలం తంబురా శ్రుతితోనే పాడతాను. నేను కాసేపు పాడతాను. మీకు బాగా ఉంటే కంటిన్యూ చేస్తాను. లేకపోతే ముగిస్తాను" అని చెపుతూ, ఒక అరగంట తర్వాత "కచేరీ ముగిద్దామా" అని అడిగి, ప్రేక్షకుల చేత 'వద్దు వద్దు కంటిన్యూ చేయండి' అని అనిపించుకుని, పక్కవాయిద్యాల హంగామా లేకుండా రెండున్నర గంటలు పాడాడు. కేవలం శ్రుతితో పాడి మెప్పించ గలననే ఆయన అచంచల ఆత్మవిశ్వాసం అచ్చెరువొందిస్తుంది.

ఒకసారి రవీంద్రనాథ ఠాగూరు శతజయంతి సందర్భంగా, ఆకాశవాణి కలకత్తా కేంద్రం 'రవీంద్రసంగీత' కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఆ కార్యక్రమంలో దేశంలో ఉన్న అన్ని



## జీవన రేఖలు...

మంగళంపల్లి బాలమురళీ కృష్ణ 1930వ సం॥లో తూ.గో. జిల్లా, కోనసీమలోని శంకరగుప్తంలో జన్మించారు. తల్లి సూర్యకాంతమ్మ వీణ వాదనలో నిపుణురాలు. తండ్రి పట్టాభి రామయ్యకు చిన్నతనంలో వేదవిద్యలు, చదువు అబ్బలేదు. కాని సంగీతంపై మక్కువ చూపటం, పాటలు పాడటం చేస్తుండేవారు. ఆరోజుల్లో సంగీతం కేవలం కులహీనుల వ్యాపకంగా తక్కువ చేసి చూడటంతో పట్టాభిరామయ్యను ఇంటినుంచి తరిమేశారు. ఆయన తంజావూరు చేరుకుని ఒక గురువు వద్ద సంగీతం నేర్చుకొన్నారు. సంగీతంలో తనను మించిపోతాడని భయపడిన గురువు అతనిని కాశీకి తీసుకొని వెళ్ళి అక్కడ వదిలేశాడు. అక్కడ అష్టకష్టాలు పడి కాశీ నుంచి ఇల్లు చేరుకోకుండా మళ్లీ తంజావూరు చేరుకున్నారు. అక్కడ సంగీతంలో కొంత సాధనచేసిన తరువాత స్వగ్రామం చేరుకుని ఆ తరువాత

రేడియో కేంద్రాల నుంచీ కళాకారులు పాల్గొన్నారు. రవీంద్ర గేయాల సాహిత్యాలకు ప్రాంతీయ భాషల అనువాదంతో, సంగీతం మాత్రం రవీంద్రుని సంగీతంతో ఆ కార్యక్రమంలో పాడాలి. మల్లవరపు విశ్వేశ్వరావుగారు, రవీంద్రుని గేయాలకు చేసిన తెనుగు అనువాద గీతాలను నేర్చుకుని, కలకత్తాలో తెలుగుభాషలో రవీంద్ర గీతాలు పాడితే, బాలమురళి పాడిన రవీంద్ర సంగీతాన్ని ఉగ్గడిస్తూ కలకత్తాలో పత్రికలు వ్రాశాయి. ఆ కార్యక్రమంలో రబీంద్ర సంగీతంలో పేరెన్నికగన్న బెంగాలీ కళాకారులు ఉన్నారు. మరొకసారి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం, హైదరాబాద్ కేంద్రాన్ని కోరింది – ఆంధ్రదేశంలో ప్రసిద్ధమైన కళా రూపాలలో ఒకటైన 'హరికథ' ఇలా ఉంటుందని ఇతర దేశాల వాళ్ళకు తెలియ జేయడానికి, మన హరికథను 5 నిముషాల్లో రికార్డు చేసి పంపమని, మూడు నాలుగు గంటలు చెప్పే హరికథను 5 నిముషాల్లో ఎలా ఇరికించడం! అల్లాంటి క్లిష్ట పరిస్థితులలో బాలమురళి పేరే జ్ఞాపకం వస్తుంది. వినాయక ప్రార్థన, ఇష్టదేవతా ప్రార్థన, కథాభాగం రాగయుక్తంగా వచనంలోనూ, ఒక చిన్నపద్యం, చివర మంగళం అన్ని కలిపి 5 నిముషాల్లో హరికథని ఒక క్యాప్సుల్‌లో బాలమురళి పాడిన సందర్భం జ్ఞాపకం వచ్చినప్పుడల్లా ఇలాంటి కళాకారుడు ఆకాశవాణిలో ఉండడంవల్ల ఆకాశవాణి పరపతి ఎంత పెరిగిందో ననిపిస్తుంది.



ఏకాగ్రత

మరో ప్రక్క ఆయన వ్యక్తిత్వంలో ఈ అంతస్తులేమీ అడ్డు తగలకుండా ఎంతో ఔదార్యం గోచరిస్తుంటుంది. ఆయన హైదరాబాద్ కేంద్రంలో లలిత సంగీత ప్రయోక్తగా పనిచేస్తున్నపుడు ఒకరోజు సాయంకాలం 5 గంటలకు ఇంటికి వెళ్ళేముందు స్టూడియోకి వచ్చారు. నేను కంగారుగా అటూ ఇటూ తిరుగుతున్నాను. విషయం ఏమిటి? అని ఆయన అడిగితే "5.30కి లలిత సంగీతం ప్రత్యక్ష ప్రసారం ఉంది. ఆర్టిస్ట స్టూడియోలో కూచుంది. డ్యూటీ వేసిన వయొలినిస్టు రాలేదు" అని నే చెప్పగానే ఆయన ఇన్‌స్ట్రుమెంట్ రూమ్ ఎక్కడ ఉందో చూపించమంటూ నాతో వచ్చి, బీరువాలో ఉన్న వయొలిన్ తీసి, 'పదండి' అంటూ ఆర్టిస్టు కూచున్న స్టూడియోకి వచ్చి ఆర్టిస్టు పక్కన కూర్చుని,

---

విజయవాడ వెళ్లి త్యాగరాజు స్వామి శిష్యపరంపరలో ఒకడయిన సుసర్ల దక్షిణామూర్తి వద్ద శాస్త్రీయ సంగీతంతో పాటుగా మురళి, వయొలిన్‌లను నేర్చుకున్నారు. ఇంట్లో నిత్యం సంగీత పారాయణం జరిగేది. ఈ నేపథ్యంలో బాలమురళికి తండ్రే తొలిగురువైనాడు.

బాలమురళి సంగీత విద్వాంసుడే కాకుండా వాగ్గేయకారునిగా కొన్ని వేల సంకీర్తనలు స్వయంగా వ్రాసి, స్వరపరచారు.

72 మేళకర్తల రాగాలలోనూ కీర్తనలను (జనక రాగకృతిమంజరి పేరుతో) సంగీత యుక్తంగా స్వరపరచి వాగ్గేయ చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. ఆ రకంగా బాలమురళి స్వరార్చనలో ఒక విప్లవం తీసుకొని వచ్చారు. సంగీత శాస్త్రం ప్రకారం రాగానికి కనీసం అయిదు స్వరాలుండాలి. బాలమురళి నాలుగు స్వరాలతో 'సుముఖం', 'లవంగి', 'మహతి' మొదలైన రాగాలను, మూడు స్వరాలతో 'సర్వశ్రీ' అనే రాగాన్ని సృష్టించారు. ఈ విషయంలో ఆయన కొన్ని విమర్శలను ఎదుర్కొన్నారు. "సంప్రదాయం అనేది నేర్చుకునే దశలో పనికొస్తుంది. దాన్ని ఒక పునాదిగానో, బ్లూప్రింట్‌గానో మాత్రమే పరిగణించి, భవన నిర్మాణం స్వంత పద్ధతులలో చెయ్యాలి. పాతవి ఎప్పుడూ వింటూనే ఉంటారు కదా. కాస్త క్రొత్తశైలిని కూడా వినండ"న్నది ఆయన సమాధానం.

1973వ సం॥ బాలమురళి తన పుట్టినరోజు సందర్భంగా పక్కవాయిద్యాలు లేకుండా కచేరీ మద్రాసులో చేశారు. హిందూ దిన పత్రికలో సంగీత విమర్శకులు ఎన్.ఎం.ఎన్. "శ్రుతి శుద్ధంగా, అపస్వరాలు లేకుండా, అలసిపోకుండా ఇలా ఒంటరిగా పాడగలగటం ఆయనకే సాధ్యం" అని సమీక్ష రాశారు.

భారతావనికి బాలమురళి గొప్పవరం. జాతికి ఆయన గళం గర్వకారణం. ✦

వయొలిన్ శ్రుతిచేసి, "ఏమి పాడతావమ్మా' అని చనువుగా అడిగేటప్పటికి, ఆ అమ్మాయికి తన పాటసంగతి అటుంచి నోటమాటరాలేదు. తనలాంటి చిన్న లైట్ మ్యూజిక్ ఆర్టిస్టుకి, బాలమురళిగారు వయొలిన్ వాయించడమా! చిరునవ్వుతో ఆ అమ్మాయి కంగారు పోగొట్టి, ప్రోత్సాహపరచి, పక్కన అనుకూలంగా వయొలిన్ వాయించారు. కార్యక్రమం పూర్తయిన తరువాత ఆ అమ్మాయి ఆయన కాళ్ళ మీద పడి "ఎవరికీ దొరకని అదృష్టం నాకు దొరికింది. నాకు జన్మంతా జ్ఞాపకం ఉంటుంది ఈ సంఘటన" అంది కంటినిండా నీళ్ళతో.

మరొకసారి ఎక్కడో ఒక సంస్థ బాలమురళికి సన్మానం, కచేరీ ఏర్పాటు చేసిన సందర్భంలో ఆ కార్యక్రమం ఏర్పాటు చేసిన యువకుల్లో కొంతమంది యువకళాకారులు తమ పాటను మురళిగారి ఎదుట ప్రదర్శించి ఆశీస్సులు తీసుకోవాలని ఓ చిన్న కచేరీ ఏర్పాటు చేసుకున్నారు. బాలమురళిగారు వచ్చి కూర్చున్నారు. కచేరీ ఇంకా ఆరంభం కాలేదు. కంగారు పడుతున్నారు. ఇంతలో ఒక యువకుడు బాలమురళిగారి ప్రక్కన కూర్చున్న ఒక వయొలిన్ విద్వాంసుడి దగ్గరకు (బాలమురళిగారి కచేరీకి వాయించడానికి వచ్చిన విద్వాంసుడు) భయపడుతూ వచ్చి "అయ్యా, మాకు వయొలిన్ వాయించే అతనికి జ్వరం వచ్చి రాలేకపోయాడు. మీరు దయచేసి వాయిస్తారా?'' అని అడిగేటప్పటికి ఈ విద్వాంసుడు "నేను ఎవరని అనుకున్నావ్? ఇలాంటి కుర్రాళ్ళందరికీ వాయిస్తానా?" అని కళ్ళెర్రజేసి అనేటప్పటికి, ఆ వచ్చినతను గాభరాపడి వెడుతుంటే, అది విన్న బాలమురళి ఆ కుర్రాణ్ణి పిలిచి, "ఫరవాలేదు, నేను వాయిస్తాను. వయొలిన్ ఒకటి తెప్పించు" అని, ఆయన గాయకుడి ప్రక్కన కూచుని వాయిస్తుంటే ఆ యువగాయకుడు పట్టరాని సంతోషంతో అద్భుతంగా పాడేడట. బాలమురళి ఔన్నత్యాన్నీ, ఔదార్యాన్నీ చాటే ఇలాంటి సంఘటనలు ఎన్నెన్నో!

తనమీద వచ్చే విమర్శలకి బాలమురళి ''నేను పాడేది కర్ణాటక సంగీతంకాదు – పోనీ లెండి ఇది బాలమురళి సంగీతం అనుకోండి. శాస్త్రీయ సంగీతం వినిపించే వేదికలపై నుంచే నేనూ పాడుతున్నాను. జనం వచ్చి వింటున్నారు" అని జవాబిచ్చారు. మరో విమర్శకి ఆయన జవాబు:

''నేను వెనకపాడినట్టు పాడటంలేదు. ఈ ఇరవై ముప్పై ఏళ్ళలో నాలో మార్పు రాకూడదా? ఎదుగూ బొదుగూ లేకుండా అల్లాగే ఉండిపోయి, అప్పుడు పాడిందే తిరిగి అప్పజెప్పనా?" బాలమురళి సంగీతం గురించి దూషణ భూషణాలు ఎన్ని ఉన్నా ఒకటి మాత్రం నిజం. సంగీత ప్రపంచంలో ఆయన సలిపిన సంగ్రామాలు ఎన్నెన్నో! కాని ఎప్పుడూ తలవంచలేదు. ఎప్పుడూ ఓటమన్నది చవిచూడలేదు.

బాలమురళి ఒక సందర్భంలో ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ధిక్కరించి, "ఈ రాష్ట్రానికి ఈ ముఖ్యమంత్రి ఉన్నంతకాలం, నేను ఏ ప్రభుత్వ సంబంధమైన కార్యక్రమానికి వచ్చి పాడను" అని శపథం చేసి, తిరిగి అదే ముఖ్యమంత్రి చేత పిలిపించుకుని రవీంద్రభారతి వేదికపై క్రిక్కిరిసిన ప్రేక్షకుల సమక్షంలో, ''జరిగిన పొరబాటును మనసులో పెట్టుకోవద్దని'' అనిపించుకుని, తెలుగువిశ్వవిద్యాలయం ప్రోఛాన్సలర్ పదవితో సత్కరింపబడిన బాలమురళి సంగీతలోకానికే గర్వకారణం.

ఇది వరకు ప్రచారంలో లేని కీర్తనలు, రామదాసుల వారి హృదయవేదనలోంచి ఉద్భవించిన కీర్తనలు, బాలమురళి ఎంతో ఆర్తితో పాడారు. ముఖ్యంగా రామదాసు జైలుకి వెళ్ళేముందు అందరి వద్దా సెలవు తీసుకునేప్పుడు మురళిగారు పాడిన "సెలవా! మా కింక సెలవా! ఈ చెరకేగ" అన్న కీర్తనలో మన కళ్ళముందు ఆ దృశ్యం నుంచుంటుంది. ✿

---

మద్రాసు వెళ్ళే జి.టి ఎక్స్‌ప్రెస్ చీరాలలో ఒక్క నిమిషమే ఆగుతుంది. ఆ రాత్రి రెండు నిమిషాలు ఆపారు. బండి బయలు దేరిన సమయానికి నేనున్న మొదటి తరగతి కూపేలోనికి వచ్చారు, సిల్కుచొక్కా తెల్లపంచె-అయిదడుగుల మనిషి-వళ్ళంతా ఆనందంగా నవ్వుతూ-నేను ఆయనకు తెలియక పోయినా-నాకాయన తెలుసుకదా -నమస్కారం- స్వాగతం అని ఆహ్వానించాను. ఆయనతో చిన్న బ్రీఫ్‌కేస్ మాత్రమే వుంది. కూపేలో క్రింది బెర్త్‌మీద కూర్చున్నాం. మంచీ, చెడూ మాట్లాడుకుంటూ-ప్రయాణాల్లో పరిచయాలు తొందరగా జరిగిపోతాయి – "మీరు బెజవాడవదలి వెళ్ళిపోయారు. ఇప్పుడు రేడియో స్టేషన్ చిన్న బోయింది" అన్నాను. "ఎక్కడ వున్నా-నేను బెజవాడ వాణ్ణే" అంటూ నవ్వారు.

అంతకు కొన్ని రోజులకు పూర్వమే వారిని తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఆస్థాన గాయకుడిగా నియమించి, గౌరవించారు. ఆ విషయం ప్రస్తావిస్తే-"మొన్ననే వెళ్లాను." "స్థాన బలిమి నీది. ఆస్థాన బలిమి నాది" అని స్వీయకీర్తన పాడి వినిపించారు. అదృష్టం అంటే నాదే కదా! అప్పటికే అర్థరాత్రి దాటింది. ఆయన చాలా హాస్య ప్రియుడు. ఎన్ని జోకులో! "మీరు చాలా చలాకీగా వున్నారు. మీ సంతాన బలిమి ఏమి?" అని అడిగాను. "ఎనిమిదిన్నర" అన్నారు. అదెలా? "అదేనండి తొమ్మిదో గ్రహం వస్తోంది..." అని పగలబడి నవ్వారు. జి.టి. ప్రయాణంలో తర్వాత నిద్రలోకి జారుకున్నాం. వారికి క్రింది బెర్త్ ఇచ్చి-నేను మేడ ఎక్కానన్నమాట. ఇప్పటికీ వారికి నేను అపరిచితుణ్ణే!

- వి.ఎ.కె

## ప్రసార మాధ్యమాల పతనం

*31 పుట తరువాయి...*

మనకు గొప్ప వారసత్వమున్నది. మహాత్మాగాంధీ 'హరిజన్'లో "పత్రికలంటే వ్యాపారం కాదు – అది నిబద్ధతగల వారి వృత్తి" అని వ్రాశారు.

అలాగే నెహ్రూ 1950లో "పత్రికా సంపాదకులు, జర్నలిస్టులు ప్రభుత్వాలకు పత్రికలు స్వేచ్ఛగా ప్రవర్తించటం, ఇష్టంలేకపోయినా, దాని మనుగడకు ముప్పని అనుకున్నా సరే – వారి వ్యవహారంలో కల్పించుకోవడం, వారి స్వాతంత్ర్యాన్ని హరించటం నేను హర్షించలేను. నా దృష్టిలో పత్రికలను అణచిపెట్టటంలోనే ఎక్కువ ప్రమాదం వుంది. అవి ఎంత స్వతంత్రంగా వ్యవహరించినా – అందులోని ముప్పు కంటే" అన్నారు ఒక సందర్భంలో.


THE FACTS

The purpose of this paid public comment is to present historical facts.

FACT 1

FACT 2

FACT 3

FACT 4

FACT 5

Assentors

ప్రభుత్వం ఎక్కువగా పత్రికలను నియంత్రించాలనే అనుకుంటాయి – కాని అసలు ప్రమాదం పత్రికా ప్రపంచానికి అంతర్గతంగానే వుంది. చాలామంది పాత్రికేయులు ప్రభుత్వాల ప్రాపకంకోసం ఏ స్థితికైనా దిగజారుతారు. ఇలా లొంగిపోతున్న పత్రికాధిపతులు ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి – వారు భావితరాలకు ఎంత ద్రోహం చేస్తున్నారో.

నిజంగా వారి కొడుకుల్ని, కూతుర్లను ఈ అనారోగ్యకరమైన నీడలోనే పెంచదలుచుకున్నారా–ఇవే విలువలుగా చూపదలచుకున్నారా? మనం చూసే నల్ల బజార్ల వ్యాపారమే– మన భావితరాలకు వారసత్వంగా ఇవ్వదలచుకున్నారా? ఆదర్శాలు ఏమయి పోయాయి? ఒకప్పుడు ఈ పాత్రికేయవృత్తి ఎటువంటి మహనీయుల్ని ఆకర్షించింది? వీరు ఆశించింది, అప్పటి దేశకాల పరిస్థితుల సవాళ్లను ఎదుర్కొని సమాజానికి హితమైన దిశానిర్దేశం చేయడమే–వారు నిరంకుశ భావాలను వ్యతిరేకించి, అధికార 'బ్రోకర్లు' చేసే అన్యాయానికి, ప్రమాదకరమైన వ్యవహారాలను త్రిప్పి కొట్టడమే.

ఈ మధ్యజరిగిన 'నీరారాడియా' వ్యవహారంలో, రాజకీయనాయకులు, బ్రోకర్లు, ప్రభుత్వాధికార్లు – వీరేకాకుండా పాత్రికేయులు కూడా వున్నారు కదా – ఇది పాత్రికేయవృత్తికేమి గౌరవం తెస్తుంది? ఇది కొత్త తరహా పాత్రికేయవృత్తా?

ఈనాటి వార్తా పత్రికలు, టీవీ చానెళ్లు చూడండి – వారు చూపించేది చెప్పేది – వారి స్వార్థానికి పనికి వచ్చేదే. ఏ విషయాన్నీ కూలంకషంగా చర్చించరు. వారికి వ్యతిరేకంగా పలికే గొంతుల్ని విన్పించరు. నిజానికి ఇవన్నీ ప్రభుత్వానికి వ్యతిరేకమే – ప్రజాస్వామ్యపు ముసుగులో ప్రమాదకరమైన శక్తులే – వీరికి ఎటువంటి దేశం కావాలి? వీరి దృష్టి దేని మీద? కేవలం తెరమీద బొమ్మలాటనా? అటువంటి వీరికి పాత్రికేయ హోదా ఎందుకు?

ఇటీవల కాలంలో 'వాషింగ్టన్ పోస్ట్', ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ వ్యవహారాన్ని నిర్భయంగా వెలుగులోకి తెచ్చింది. చివరికి ఆయన పదవినుంచి దిగిపోవలసి వచ్చింది. ఇప్పుడు అటువంటి విలేఖరులేరి? అంతమాత్రాన పాశ్చాత్య పత్రికా ప్రపంచం మచ్చలేనిదని కాదు. ఈ మధ్యనేకదా – ఇరాక్ యుద్ధాల విషయంలో పాశ్చాత్య పత్రికలన్నీ ప్రభుత్వానికి అమ్ముడు పోయాయి.

ప్రభుత్వం నియమించిన విలేఖర్లు నిజాన్ని చెప్పలేరు. పాత్రికేయుడు – విలువలకు కట్టుబడి పనిచేయకపోతే అతని పతనంతోపాటు, ఆ వృత్తి పతన మవుతుంది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది. జాతికే ద్రోహం జరుగుతుంది. ఇది – రాజకీయ నాయకులు, వారి కుంభకోణాలను దాచి పెట్టుకోవటానికి చేసే ప్రయత్నాలన్నింటికంటే ప్రమాద మయినది.

ఇవ్వాళ మన ప్రచురణలన్నీ ఎంతగా రోగ భూయిష్ట మైనాయంటే– వాటికి 'టాబ్లాయిడ్ సిన్‌డ్రోమ్' పట్టుకుంది.

ఏ పత్రికైనా తీయండి, అందులో అన్ని అర్ధనగ్న చిత్రాలే. సూపర్ మోడల్స్ – ఎప్పుడు పేరయినా వినని ఫ్యాషన్ డిజైనర్స్ వారి ఊసుపోక కబుర్లు! వారు ఏం తింటారు. ఏ బికిని



అలనాటి టివి

వేస్తారు. విశ్రాంతి ఎక్కడ తీసుకుంటారు. ఇంకా వారి ఇష్టా ఇష్టాలు – ఇటువంటి చెత్తతో నింపుతారు. మిగిలిన పుటలో – సినిమా కబుర్లు – చిన్నా పెద్దా నటీనటులు, ప్రేమ ఇతిహాసాలు, రంగు బొమ్మలతో సహా!

వార్తా పత్రికంటే చెత్త బుట్టా? కానేకాదు–అది వార్తలను ప్రచురించేది – అందులో నిజాయితీ వుండాలి, సమాచారం వుండా,. ప్రజలకు విషయ పరిజ్ఞానాన్ని అందించాలి, వార్తల వెనక కథనాలు చెప్పాలి, సంపాదకీయాలు సమాజ హితాన్ని చెప్పాలి.

అన్ని వస్తువుల్లాగానే పత్రికలు కూడా 'వినియోగ' వస్తువయిపోయింది. అర్ధనగ్నమైన రంగుబొమ్మలతో అందంగా ముద్రించి – ఇంకా అందంగ 'పాక్' చేసి అందిస్తే – అదీ వస్తువే కదా – ఇంక దీనికి పత్రికా విలువే ముంటుంది. చిన్న చితక సినిమా తారల బికినీ కథలు, వారి చెత్త అభిప్రాయాలు ప్రచురించే పత్రాలు వార్తా పత్రిక లెలా అవుతాయి. విలేఖర్లు నిజాన్ని చూడాలనుకోరు. వారి దగ్గరకు ఏది వస్తే అదే ముద్రిస్తారు. వారికేది కావాలంటే అదే అచ్చు వేస్తారు. మొదటి పుటలో – బొమ్మ పెట్టి అన్ని వార్తలు – సెన్సేషన్ కోసమే – నిజాయితీతో పనిలేదు – అనామకుడు గురించి అధికంగా రాస్తారు. మంచి కథనాలకు ఎక్కువ సమయం, ప్రాముఖ్యత ఇవ్వరు. ఇంక 'క్విజ్' ను నడిపేవారు కూడా సరిగా హోంవర్క్ చేయరు.

నాలుగేళ్ల క్రింద ఒక న్యూఢిల్లీ నుంచి వెలువడే వార్తపత్రికలో సాహిత్య విభాగంలో 'ప్రోమిథన్ బౌండ్' హోమర్ రచించునట్లు ప్రచురించారు. ఇక ప్రతివారం నడిపే 'క్విజ్'లో అన్ని అవాస్తవాలే. రెండు ఉదాహరణలిస్తాను. "ఫిఫ్త్‌కాలమ్" అనే మాటను ఎవరు వాడారు – "హెమింగ్ వే" అని సమాధానం. కాని ఆ పదం మొదటిసారిగా స్పానిష్ జనరల్ అయిన 'మోలా' – స్పానిష్ అంతర్యుద్ధ సమయంలో 'మోలా' నాలుగు బెటాలియన్లు నడుపుతూ 'నా దగ్గర – అయిదో బెటాలియన్ నగరంలో వుంద'ని ప్రకటించాడు.

ఆ తర్వాత 'హెమింగ్‌వే' 'ఫిఫ్త్ కాలమ్' పుస్తకం మూడేళ్ళకు అచ్చయింది. అలాగే వర్జీనియా వుల్ఫ్ భర్త 'సర్‌లెస్‌లీ స్టీఫెన్' అని సమాధానం వ్రాశారు. నిజానికి 'సర్ లెస్‌లీ స్టీఫెన్' ఆమె తండ్రి! డజన్లకొద్దీ ఇలాంటి తప్పుడు తడకలు ప్రచురిస్తున్నారు. అంటే కనీసం నిజానిజాలు తెలుసుకునే బాధ్యతను విస్మరించి వృత్తికి అన్యాయం చేస్తున్నారు. ఇదంతా ఎంతైనా గర్హనీయం.

జోసెఫ్ పులిట్జర్ – అమెరికా వార్తా పత్రికలకు మూలపురుషుడు! ఆయన మూడు ముఖ్యమైన సూత్రాలు చెప్పాడు. అవి 1. Accuracy 2. Accuracy 3. Accuracy. ఇది ఎంతమంది ఆచరిస్తున్నారు? చివరికి ఈ రోజు 'పేపర్లో వచ్చిందా? అయితే అది అబద్ధమే!' అని నవ్వుల పాలవుతున్నాము.

రెండు వందల ఏళ్ళ పోరాటం తర్వాత భావ ప్రకటన పత్రికా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాం. దీన్ని రక్షించుకోవాలా లేదా? మరోప్రక్క ఇదే హక్కును డబ్బు దర్పం హరిస్తూ పోతున్నాయి.

ఈ రెండిటిలో మీకు ఏది కావాలో తేల్చుకోవలసిన సమయం ఆసన్నమయింది. ఇది తప్పనిసరిగా మారవలసిన పరిస్థితి. ఇది చాలా ప్రమాదమైనది కూడా.

ఈ పరిస్థితిని మీరే – యువకులు, విద్యావంతులయిన మీ లాంటి వారే మార్చగలరు. మాతరం అయిపోయింది. మాకు పోరాడే శక్తి లేదు–మీరు నడుంబిగించండి. మళ్లీ భావ ప్రకటనకు–పత్రికా స్వేచ్ఛకు పట్టంకట్టండి. విలువలను కాపాడండి. భవిష్యత్తు మీదే! ఇప్పటి పత్రికలన్నీ త్వరలోనే ఈ తుఫానుకు తట్టుకొని మంచితీరాన్ని చేరుతాయని ఆశిస్తున్నాను.

# నోబెల్ బహుమతి కథ



ప్రపంచంలో అనేక దేశాలు ప్రతి ఏటా అంతర్జాతీయ పురస్కారాలను ప్రకటిస్తూనే ఉంటాయి. వీటన్నింటిలోకీ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదీ, ఆర్థికంగా కూడా పరిపుష్టమైందీ నోబెల్ బహుమతి. రాజకీయాలకు, సామాజిక, సాంస్కృతిక సరిహద్దులకు అతీతంగా, ఎంపిక చేసిన కొన్ని రంగాలలో, విశేష కృషి చేసిన ఒకే ఒక్క విలక్షణ వ్యక్తికి ఈ బహుమతి ప్రదానం జరుగుతుంది.

ప్రముఖ పారిశ్రామికవేత్త, ఇంజనీరు, కెమిస్టు, 'డైనమైట్' ఆవిష్కర్త ఆల్ఫ్రెడ్ నోబెల్, స్వీడన్ రాజధాని స్టాక్‌హోంలో 1833లో జన్మించాడు. ఆయన పేరు మీద ఏర్పాటైన వార్షిక పురస్కారమే నోబెల్.

ఆల్ఫ్రెడ్ తండ్రి ఇమ్మాన్యుయెల్ కూడా పేరుమోసిన ఇంజనీరే. పుట్టిన ఎనిమిది మంది సంతానంలో ఆల్ఫ్రెడ్, మరో ముగ్గురు సోదరులు మాత్రమే మిగిలారు. బాల్యంలో ఆల్ఫ్రెడ్ కూడా పలుసార్లు అనారోగ్యంతో బాధపడ్డారు. శాస్త్ర విషయాలపట్ల ఆసక్తివున్న ఈ కుర్రాడు తండ్రివద్దే ఇంజనీరింగ్‌లో తొలిపాఠాలు నేర్చుకున్నాడు, కాని చదువు కొనసాగలేదు. వ్యాపారంలో నష్టం రావటంతో ఇమ్మాన్యుయెల్ 1837లో, కుటుంబాన్ని స్వీడన్‌లోనే వదిలి, సెయింట్ పీటర్స్‌బర్గ్ (రష్యా) వెళ్లి గనులలో వుపయోగించే పేలుడు పదార్థాలూ, మెషీన్ పరికరాల ఉత్పత్తి ప్రారంభించాడు. అనతికాలంలో బాగా లాభాలు వచ్చాయి. భార్యాపిల్లల్ని రష్యాకు పిలిపించుకున్నాడు. ప్రైవేట్ ట్యూటర్ల వద్ద ఆల్ఫ్రెడ్ విద్యాభ్యాసం కొనసాగింది (ఇది చాలా ఖరీదైన వ్యవహారం!). పదహారు సంవత్సరాలకే మంచి కెమిస్టుగా గుర్తింపు వచ్చింది. ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మన్, రష్యన్‌లలో ప్రావీణ్యం సంపాదించాడు.

1850లో, పారిస్ కెళ్ళి, ఏడాది పాటు కెమిస్ట్రీలో వున్నత విద్యనభ్యసించి, అమెరికాలో నౌకలు నిర్మించే జాన్ ఎరిక్‌సన్ వద్ద నాలుగేళ్లు సహాయకుడిగా పనిచేశాడు. ఆ తర్వాత, సెయింట్ పీటర్స్‌బర్గ్ తిరిగివచ్చి, తండ్రి ఫ్యాక్టరీలో, క్రిమియన్ యుద్ధానికి అవసరమైన ఆయుధ సామగ్రి ఉత్పత్తిలో సహాయం చేశాడు. కాని యుద్ధం తర్వాత, ఆయుధాలకు గిరాకీ తగ్గి, ఫ్యాక్టరీ మూతపడింది.

అప్పటికి, వాడుకలో వున్న ఒకే ఒక పేలుడు పదార్థం బ్లాక్ పౌడర్ (ఇది ఒక రకమైన గన్ పౌడర్). సంయోగ క్రియల ద్వారా కొత్త పదార్థాల కోసం ప్రయోగాలు ప్రారంభించాడు ఆల్‌ఫ్రెడ్. నైట్రోగ్లిసరిన్ గురించి తెలుసుగాని దానికి జ్వలనశక్తి చాలా ఎక్కువ. ముట్టుకుంటేనే పేలుతుందని అందరి భయం. సమకాలీన శాస్త్రజ్ఞులు, కెమిస్టులు ఆశ్చర్యపడేలా నైట్రోగ్లిసరిన్ ఉత్పత్తి కోసం ఫ్యాక్టరీ నెలకొల్పాడు ఆల్ఫ్రెడ్. 1863లో తొలి డిటోనేటర్‌ను రూపొందించాడు. చరిత్రలో చిరస్థాయిగా నిలచిన ఆవిష్కర్తగా ఆయనకు పేరు రావటానికీ, అపారమైన సంపాదనకూ మూలం యిదే. 1864లో సాంకేతికంగా దీన్ని మరింత మెరుగుపరిచాడు. అయితే, నైట్రోగ్లిసరిన్ విధ్వంసకశక్తి ఈయన్నూ వదిలిపెట్టలేదు. 1865లో ఫ్యాక్టరీ పేలిపోయింది. ఆ ప్రమాదంలో ఒక సోదరుడు మరణించాడు. విస్తృత అధ్యయనం, పలు ప్రయోగాల తర్వాత, అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర పరిజ్ఞానంతో, కొత్త 'మోడల్'ను తయారుచేసి ఈసారి దీనికి 'డైనమైట్' అని పేరు కూడా పెట్టాడు. (గ్రీకుభాషలో Dynamis అంటే శక్తి), ఇంగ్లండు, అమెరికాలో దీనికి పేటెంట్లు సంపాదించాడు. సొరంగాలు తవ్వటానికీ, కాలువలు తీయటానికీ, రైలు మార్గాలు, రోడ్లు నిర్మించటానికీ దీన్ని విరివిగా వాడటంతో అనతికాలంలోనే ఆల్ఫ్రెడ్ అపర కుబేరుడయ్యాడు.

1893లో, స్వీడన్‌లోని ఆయుధ పరిశ్రమపట్ల దృష్టి సారించిన ఆల్ఫ్రెడ్, 'బోఫోర్స్'లోని ఇనుప కర్మాగారాలను కొనుగోలు చేశాడు. బోఫోర్స్ ఆయుధ కర్మాగారానికి తొలి దశయిది. పేలుడు పదార్థాలు మాత్రమే గాక, కృత్రిమ సిల్కు, చర్మం వగైరాల గురించి చేసిన ప్రయోగాలలో కూడా విజయం సాధించాడు ఆల్ఫ్రెడ్. మరణించేనాటికి తన పేరుమీద మూడు వందల యాభైకిపైగా పేటెంట్లు రిజిష్టర్ చేయించుకున్నాడు. అవివాహితుడుగానే జీవితం గడిపిన ఆల్ఫ్రెడ్, పలు నాటకాలు, నవలలు, కవితలు కూడా రాశాడుగాని ప్రచురించలేదు. ఆల్‌ఫ్రెడ్ ఎప్పుడూ ఒకచోట నివసించలేదు. ఐరోపా – అమెరికా ఖండాలలో ఎక్కువగా ప్రయాణాలతోనే కాలం గడిచేది.

తనను తాను శాంతికాముకుడిననే భావించాడు. తన చివరి వీలునామా మీద నవంబర్ 27, 1895నాడు పారిస్‌లో సంతకం పెట్టాడు. ఆయన మరణానంతరం (10 డిసెంబర్, 1896) వెలుగులోకొచ్చిన ఆ వీలునామా అందర్నీ కలవర పర్చింది. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇంచుమించు తన ఆస్తినంతా ఒక బహుమతి ఏర్పాటు చెయ్యటానికే వినియోగించాలన్నది దాని సారాంశం.

*మనకు లభ్యమవుతున్న ఆ వీలునామాలోని ముఖ్యాంశాలివి:*

"ఆల్ఫ్రెడ్ బెర్న్‌హార్డ్ నోబెల్ అను నేను అన్ని విషయాలనూ పరిగణలోనికి తీసుకుని రాస్తున్న నా చివరి వీలునామా యిది. మరణానంతరం నా పేరిటవున్న ఆస్తిపాస్తుల్ని ఈ విధంగా పంచాలి :

★ నా తమ్ముడి కొడుకులకు (ఇద్దరు) ఒక్కొక్కరికి 2 లక్షల క్రౌనులు.

★ నా మరో తమ్ముడి కొడుకు (ఇమ్మాన్యుయెల్‌కు)–3 లక్షల క్రౌనులు.

★ నా తమ్ముడి కూతుళ్లకు – ఒక్కొక్కరికి లక్ష క్రౌనులు.

★ మిస్ ఓల్గా బొట్‌జెర్‌కు లక్ష క్రౌనులు.

★ శ్రీమతి సోఫియా కాపివాన్ కాపీకు ఆరువేల (ఫ్రో) సంవత్సర భత్యం, బాండ్ల రూపంలో పెట్టిన లక్షా యాభైవేల ఫ్లోలిన్స్.

★ అలరిక్ లీడ్‌బెక్‌కు వెయ్యి క్రౌన్లు.

★ పారిస్‌లోని కుమారి ఎలీసా ఆన్‌టన్‌కు 1500 ఫ్రాంకులతోపాటు, ఆమె సొమ్ము 48వేల ఫ్రాంకులు నా అధీనంలో వున్నవి తిరిగి ఇచ్చి వేయాలి.

★ అమెరికాలోని ఆల్ఫ్రెడ్ హామ్మండ్‌కు పదివేల డాలర్లు;

★ బెర్లిన్‌లోని చిన్నారులు ఎమ్మి – మేరీలకు చెరొక వెయ్యి మార్కులు.

★ పారిస్‌లోని శ్రీమతి గుచ్చర్‌కు వంద ఫ్రాంకులు.

★ నాకు ఇటలీలో సేవచేసిన ఆగస్ట ఆస్వాల్డ్, అతని భార్య టోర్నాండ్, సంవత్సర భృత్యం వెయ్యి ఫ్రాంకులు.

★ నాకు ఇంతకుముందు సేవకుడిగా వున్న జోసెఫ్ గిరార్ డార్ట్‌కు సంవత్సర భృత్యం అయిదువందల ఫ్రాంకులు – నా తోటమాలి (జీన్ లికాఫ్)కి సంవత్సర భృత్యం మూడువందల ఫ్రాంకులు చెల్లించాలి.

★ పారిస్‌లోని జార్జి ఫెరన్‌బాష్‌కు 1896 జనవరి 1 నుంచి జనవరి 1వ తేదీ 1899 వరకు సంవత్సర భృత్యం వేయి ఫ్రాంకులు.

★ నా సోదరుని బిడ్డలైన జామర్, లుడ్‌విగ్, ఇంగ్‌బర్గ్ చివరగా టైరా నా అధీనంలో వున్న వారి ఇరవై వేల క్రౌన్‌లు ప్రతి ఒక్కరికి చెల్లించాలి.

★ "మిగిలిన సంపదను సురక్షితమైన బాండ్లు, సెక్యూరిటీలలో పెట్టుబడిపెట్టి, వచ్చిన సాలీనా వడ్డీతో కొన్ని బహుమతులు ప్రదానం చెయ్యాలి. మానవాళి కల్యాణానికి అత్యంత సేవచేసిన వారినే యిందుకు ఎంపిక చెయ్యాలి. ఈ బహుమతులు భౌతిక, రసాయన శాస్త్రాలలో వైద్య, సాహిత్యం కోసమూ, దేశాలకుమధ్య శాంతి సౌభ్రాతృత్వాల కోసం కృషి చేసిన మరొక వ్యక్తికీ (శాంతి) యివ్వాలి.

భౌతిక, రసాయన శాస్త్రజ్ఞులకు బహుమతుల ఎంపికకు స్వీడిష్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ వారూ; వైద్యానికీ, స్టాక్‌హోం ఇన్‌స్టిట్యూట్‌వారూ; సాహిత్యానికి స్టాక్‌హోం అకాడెమీవారూ న్యాయనిర్ణేతలుగా వుంటారు. శాంతిబహుమతిని, నార్వేజియన్ పార్లమెంటు ఎంపిక చేసిన అయిదుగురు సభ్యుల బృందం ప్రకటిస్తుంది.

***ప్రస్తుతం ఆ ఆస్తి :*** పారిస్, సాన్ రెమోలలో వున్న భూములు, భవనమూ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్కాట్లండ్, క్రెడిట్ లిమొనేస్ (బ్యాంక్), కాంప్టార్ నేషనల్ ఎస్కొలిస్ట్, యితర స్టాక్ బ్రోకర్లవద్ద (అనేక మంచిషేర్లు...) సెక్యూరిటీలు, డిపాజిట్లు వగైరా. నా మరణానంతరం, నా రక్తనాళాలు కోసి, మరణాన్ని డాక్టర్లు ధృవీకరించిన తర్వాత, నన్ను దహనం చెయ్యాలి.

***పారిస్, 27 నవంబర్ 1895 ఆల్ఫ్రెడ్ బెర్న్‌హార్డ్ నోబెల్.***

## మనసుంటే - మార్గముండదా !

ఆల్‌ఫ్రెడ్ నోబెల్ స్వయంగా వ్రాసిన వీలునామా ఆయన మరణానంతరం, (10 డిసెంబరు 1896;) 1897 జనవరి 2వ తేదీన ప్రముఖంగా పత్రికలలో వచ్చింది. దాని సారాంశం: ఆయన వదలి వెళ్లిన సంపదలో సింహ భాగంతో ఒక 'నిధిని' ఏర్పాటుచేసి–దానిపై వచ్చే ఆదాయంతో ప్రతి సంవత్సరం, భౌతిక, రసాయనిక, వైద్యశాస్త్రాలలోను, సాహిత్యంలోను, ప్రపంచదేశాల శాంతికై కృషిసల్పిన వ్యక్తిని ముందటేడాదిలో ఈ అయిదు పురస్కారాలు మానవజాతికి మేలు జరిగేవిధంగా కృషిసల్పిన వారికి–వారు ఏ దేశస్థులైనా సరే ప్రదానంచేయాలి అని స్పష్టంగా వ్రాసి సంతకం చేశాడు. నోబెల్. మరో ఇద్దరు స్నేహితులు సాక్షి సంతకాలు కూడా చేశారు.

ఇంతవరకు చరిత్రలో ఇటువంటి మహత్తర కార్యం ఎవ్వరూ చేయలేదు. అందుకనే ఈ వార్త ప్రపంచ వ్యాప్తంగా సంచలనం కలిగించింది. కాని నోబెల్ బంధువర్గం మాత్రం చాలా నిరాశకు గురయినారు.

దీనికి మరో పార్శ్వం–నోబెల్‌కి సహాయకుడైన యువకుడు (27 సం॥) రాగ్నర్ సోల్‌మన్‌ని ఈ వీలునామా చాలా ఇరుకున పెట్టింది. ఎందుకంటే ఆయనే ఈ వీలునామాను అమలు చేయవలన వ్యక్తి. స్వీడిష్ ఇంజనీర్ లోడాల్ఫ్ లిల్జికిస్ట్ తోడుగా.


రాగ్నర్ సోల్‌మన్

సోల్‌మన్, అతను కూడా రసాయన శాస్త్రంలో ఇంజనీరే. అప్పటికి 27 ఏళ్ళ వయసు. అమెరికాలో డూ–పాంట్ డైనమైట్ కంపెనీకి పనిచేశాడు. అప్పుడు చికాగోలో (1893) జరుగుతున్న ప్రపంచ సంతలో పాల్గొనటానికి వచ్చాడు– అక్కడ అతనికోసం ఒక టెలిగ్రాం వచ్చింది. సోల్‌మన్‌ను అప్పటివరకు కలవని నోబెల్ – అతన్ని తన సహాయకునిగా తీసుకోవటానికి పంపిన ఆహ్వానం అది! ఆ తర్వాత మూడు సంవత్సరాలు నోబెల్‌కి వ్యాపారపరంగా – స్నేహపరంగా ఎంతో సేవ చేశాడు సోల్‌మన్. నోబెల్‌కు సామాన్యంగా ఎవరూ స్నేహపూర్వకంగా దగ్గరగా రారు. కాని సోల్‌మన్ ఒక్కడే ఆ అరుదైన బంధాన్ని పొందగలిగాడు. లిల్జికిస్ట్ తన ఇంజనీరింగ్ పనుల్లో చాలా వత్తిడిలో వుండేవాడు.

అందుకని ఈ వీలునామా అమలు కేవలం సోల్‌మన్ భుజాలపైన పడింది. అందుకు అన్నివిధాలా అతను సమర్థుడు కూడా. అయితే అది అంత వీజీ కాదు ! మొట్టమొదట అడ్డంకి – వీలునామాలో చెప్పిన పురస్కార విధానం – చట్ట బద్ధమైనదిగాలేదు. నోబెల్ చాలా స్పష్టంగా – బహుమతులు ఎంపిక చేయవలసిన కమిటీలను స్పష్టంగానే తెలియజేశాడు. అవి రెండు స్వీడన్ దేశపు ఎకాడమీలు, కారొలిన్‌స్కా వైద్యపరిషత్తు – మరొకటి స్వీడన్ అధీనంలో వున్న నార్వే దేశంలోని పార్లమెంటు ఎంపిక చేయవలసిన కమిటీ!

కాని వీలునామాలో మధ్యవర్తిని చెప్పలేదు. ఎవరూ– ఏవిధంగా ఈ నిధిని 'మేనేజ్' చెయ్యాలో స్పష్టత లేదు. నోబెల్‌కి లాయర్లతో తన పూర్వానుభవంలో సదభిప్రాయంలేదు. వాళ్లను 'పరాన్నభుక్కులుగా' తిట్టి పోసాడు. అందుకనే తానే స్వయంగా వీలునామా రాశాడు. అందుకు చట్టపరమైన ఇబ్బందులు అడుగడుగునా సోల్‌మన్‌కి ఎదురైనాయి. అంతేకాదు నోబెల్ వీలునామాలో, ఏ సంస్థనూ పేర్కొనలేదు. తన వీలునామా ద్వారా బహుమతి ఇవ్వాలని, ఏ ఒక్కరు కాదన్న వీలునామాకు విలువ లేకుండా పోతుంది! ఈ లొసుగునే స్వీడన్‌లోవున్న నోబెల్ బంధువర్గం పట్టుకుంది.

అయితే సోల్‌మన్ సమర్థుడు– కార్యశూరుడు–అతను వెంటనే అప్పటి వరకు స్టాక్ హెూం మేయరుగా పనిచేసిన ఒక యువ న్యాయమూర్తి హెూదావున్న కార్ల్ లిండ్ హాగెన్‌ని నియమించుకున్నాడు, తనకు న్యాయ సలహాదారునిగా! అసలు పోరాటం ఇప్పుడే మొదలయింది. ఈ వీలునామాను దేశాలకు – బంధువర్గాలకు అందకుండా, సంపదనంతా స్వీడన్ చేర్చి నిధి ఏర్పాటు చేయాల్సిన బాధ్యతను కోర్టులద్వారా అతడు చట్టబద్ధతను చేకూర్చాల్సిన అవసరాన్ని గుర్తించాడు.

మొదట సమస్య – ఈ వీలునామా ఏ దేశానిది? అసలు నోబెల్ ఏ దేశస్తుడు? అతను పుట్టింది స్వీడన్‌లోనా? అయితే విక్టర్‌హ్యూగో 'నోబెల్ చాలా సంపన్న మైన దేశద్రిమ్మరి' అన్నాడు. నోబెల్ ఎక్కువ కాలం పారిస్‌లో నివసించాడు. తర్వాత ఇటలీలోని సాన్‌రిమోలో 10 డిశంబర్ 1896లో చనిపోయాడు.

బోఫోర్స్ ఫ్యాక్టరీ కొన్న తర్వాత దగ్గర్లోనూ ఇల్లు కూడా కొని 1894 నుంచి అక్కడే వున్నట్లుగా రుజువులున్నాయి. అందుకని స్వీడన్ దేశస్థునిగా సోల్‌మన్ చూపగలిగాడు.

అంతే కాదు – వీలునామా స్వీడిష్ భాషలో వ్రాశాడు. పారిస్‌లోని స్వీడిష్ క్లబ్‌లో సంతకం పెట్టాడు. ఇంకా ఇద్దరు స్వీడిష్ స్నేహితులు సాక్షి సంతకంపెట్టారు. అంతేకాదు అయిదు పురస్కారాలలో నాలుగు స్వీడిష్ పరిషత్తుకే ఇవ్వాలి. ఈ కారణాల మూలంగా నోబెల్ స్వీడిష్ దేశస్థుడి వీలునామా స్వీడిష్‌లోనే అమలు పరచాలని సోల్‌మన్, కార్ల్ లిండ్ హాగెన్ నిర్ణయానికి వచ్చారు.

తర్వాత పెద్ద చిక్కు – నోబెల్ సంపదంతా ఎలా పోగు చేయటం? అవి అన్ని దేశాల్లో ఎన్నో రూపాల్లో వున్నాయి. ముఖ్యంగా పారిస్‌లో ఉన్నది చాలా పెద్ద మొత్తం. అక్కడి అధికారులకు ఉప్పు అందినా, కోర్టులకు వెళ్లినా వాళ్లు తప్పని సరిగా మొండి చెయ్యి చూపుతారు! బ్యాంకులకు చెప్పి–స్వీడన్ పంపమంటే – చాలా మొత్తం టాక్సులకే సరిపోతుంది. అంతేకాదు–నోబెల్ బంధువులు–ఈ సంపద పారిస్‌లో వుంటేనే వారికి ఎక్కువ వాటా రావటానికి– ఈ నిధి ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడటానికి ఉపయోగం అని వాళ్లు కూడా పారిస్ చేరారు. ఆ విషయం తెలియగానే–సోల్‌మన్ రంగంలోకి దిగి, అమలుదారు హోదాలో, బ్యాంకుల్లో వున్న సెక్యూరిటీలు, షేర్లు, బాండ్లు అన్నీ పెట్టెల్లో సర్ది అక్కడ నుంచి గుర్రపు బగ్గీలో స్వీడిష్ రాయబారి దగ్గరకు వెళ్లాడు. ఈ రాయబారి తప్పని సరిగా సహాయం చేస్తానని మాట ఇచ్చాడు. అప్పటికే నోబెల్ బంధువులిద్దరు ఆ రాయబారి కార్యాలయంలోని మరో గదిలో తిష్టవేసివున్నారు. ఇక్కడే మరో పెద్దచిక్కు–ఎన్నో పెట్టెల్లో ఉన్న ఈ బాండ్లు – సెక్యూరిటీలు స్వీడన్ పంపించడానికి 'గారి డి నార్డ్' అనే కొరియర్ కంపెనీ అంగీకరించింది. కాని ఇన్సూరెన్సు కంపెనీ అవన్నీ చిన్న చిన్న కట్టలుగా విడదీసి – విలువ తక్కువగా వుండేవిధంగా పార్సెల్ చేయమని అడిగింది.

సోల్‌మన్ అవన్నీ అన్ని కట్టలూ కట్టించి – 'గారి డి నార్డ్' కంపెనీ దగ్గరవున్న ఫైనాన్స్‌కంపెనీకి బగ్గీలో ముందుకూర్చొని – రివాల్వర్ పెట్టుకుని – తీసుకువెళ్ళాడు. అతనికి దారిలో దొంగల బెడద కూడా వుందన్న మాట! ఆ రకంగా బ్యాంకు నుంచి కాన్సులేట్‌కు, కాన్సులేట్ నుంచి చిన్న చిన్న కట్టలతో ఫైనాన్స్ ఆఫీసుకి–చివరగా కొరియర్ ఆఫీసుకు చేర్చి–అక్కడ నుంచి కొన్ని సెక్యూరిటీలు లండన్‌కు అమ్మకం నిమిత్తం పంపాడు. మిగిలినవి స్వీడన్‌లోని స్టాక్ హోంకు పంపాడు. ఈ విధంగా సోల్‌మన్ చేరవేసిన నిధి–31 మిలియన్ స్వీడిష్ క్రౌన్లు–లేదా 9 మిలియన్ల డాలర్లు–ఇది 1897లో! నిధి మొత్తం స్టాక్‌హోం చేర్చి–బోఫోర్స్ జిల్లాకోర్టులో వీలునామా అమలుకు దరఖాస్తు పెట్టాడు.

తర్వాత పెద్ద సమస్య – పురస్కార కమిటీలు వేయటం. నార్వేజియన్ పార్లమెంటు అదొక గౌరవంగా భావించి వెంటనే కమిటీని నియమించింది. అది శాంతి పురస్కారానికి! అయితే స్వీడిష్ వారికి ఇది ఇష్టం లేదు. ఎందుకంటే నార్వే స్వీడన్ ఏలుబడిలో ఉంది. ఈ శాంతి బహుమతి పేరుతో ఏ ఇతర దేశ పెద్దను తీసుకువచ్చి–నార్వే స్వాతంత్ర్యం ప్రకటించుకోవచ్చని వారి అనుమానం.

తర్వాత సమస్య–స్వీడిష్ అకాడమీలు–ఇతర భాషల్లో ఉన్న పుస్తకాలు చదవాల్సిన ఖర్మ మాకేమిటి, అని భీష్మించుకున్నారు. ఇంక దేశ శాస్త్ర విభాగాలలో మరీ అన్యాయం. ఇంత సొమ్ము ఇతర దేశ శాస్త్రజ్ఞులకు ఎందుకివ్వాలి – కేవలం స్వీడన్ శాస్త్రజ్ఞులకే ఇవ్వాలని పేచీ పెట్టారు.

సోల్‌మన్‌కి ఒక విషయం కలిసి వచ్చింది. అది నోబెల్ బంధువులు ఒక మాట మీద లేకపోవడం. స్వీడన్‌లో ఉన్న వాళ్ళు–రష్యాలో వున్న వాళ్ళు వేరు కుంపట్లు పెట్టుకున్నారు. అప్పుడు ఇమ్మాన్యుయేల్, ఇతను నోబెల్ మేనల్లుడు, అందర్ని ఒక తాటి మీదకు తెచ్చి–నోబెల్ వీలునామాకు పూర్తి అధికారం సోల్‌మన్‌దే అని ఒప్పించాడు.

అయినా స్వీడిష్ సభ్యులు గొణుగుతూనే ఉన్నారు. ఇది దేశద్రోహం. పురస్కారాలన్నీ స్వీడన్‌కేవుండాలి అంటూ, నార్వే విడిపోతూంది అంటూ – స్వీడన్‌రాజు ఆస్కార్ II ఇమ్మాన్యుయేల్‌తో వీలునామాను మార్చమని "మీ మామ పిచ్చి ఆశయాలు" – అదీ ఆడవాళ్ల ప్రోద్బలంతో పెట్టిన (బారెకస్

విశ్వవిఖ్యాత శాస్త్రజ్ఞుడు 'ఐన్‌స్టీన్' పేరు వింటూనే అందరికీ చప్పున స్ఫురించేది 'థియరీ ఆఫ్ రెలిటివిటీ.' ఇది ఈనాటికీ 20వ శతాబ్దపు అత్యున్నత శాస్త్రీయ ఆవిష్కరణగా భావించబడుతుంది. విచిత్రమేమిటంటే ఈ విషయం నోబెల్ కమిటీ పరిశీలనకు వచ్చినపుడు కమిటీ సభ్యులలో ఒకరైన (జర్మనీ) ఫిలిప్ రెనార్ట్ "సాపేక్ష సిద్ధాంతం కొత్తదేమీ కాదు. దీనికి బహుమతి ఇవ్వవలసిన అవసరం లేదు" అని ఐన్‌స్టీన్‌కు బహుమతి నిరాకరింపబడినది. చివరికి 1921లో 'ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్'కు గాను ఆయనకు నోబెల్ బహుమతి ప్రదానం చేశారు. ఆవిధంగా ఈ నోబెల్ న్యాయ నిర్ణేతలు ఎవరూ రాగద్వేషాలకు అతీతులు కారనే సత్యం మనం గుర్తుంచుకోవాలి.

బెర్తా వాన్ సుత్నార్) శాంతి బహుమతిని తీసివేయమని వత్తిడి తెచ్చాడు. కాని ఇమ్మాన్యుయేల్ తన మామ ఆశయాన్ని నీరు కారనివ్వలేదు. 'అన్ని పురస్కారాలు ఇవ్వవలసిందే అన్నింటికీ సరిపడా నిధివుంది' అని గట్టిగా పట్టుబట్టాడు.

ఇదంతా జరుగుతుండగా – సోల్‌మన్‌కి బంధువుల్ని, స్వీడన్ కమిటీలను సర్దుకోవటమే కాకుండా ఎక్కడెక్కడో వున్న నోబెల్ ఆస్తులన్నీ ఒక కొలిక్కి తేవటానికి తలప్రాణం తోకకొచ్చింది సోల్‌మన్‌కి. అంతలో సోల్‌మన్ మిలిటరీ సర్వీస్‌కి రావలసిందిగా ఉత్తరవు వచ్చింది.

మిలిటరీ సర్వీసులో వుంటూనే ఈ ఎస్టేట్ వ్యవహారాన్ని ఒక ఫోన్ పెట్టుకుని ఒక అకౌంటెంటును పెట్టుకుని, తను ఉన్న బిల్డింగ్ దగ్గర్నుంచే అంతా ఒక కొలిక్కి తెచ్చాడు. అతనికోసం రోజూ ఒక సైకిల్ మీద కార్పొరేల్ పెద్ద కవరు తెచ్చేవాడు. మళ్లీ అన్ని ఉత్తరాలు తీసుకుని పోస్టాఫీసులో ఇచ్చేవాడు. అప్పట్లో ఫోన్ పెట్టుకోవడం అంటే చాలా పెద్ద విషయం. అయినా సోల్‌మన్ తన నివాసంలో ఫోన్‌తోనే వ్యవహారం నడిపాడు. సోల్‌మన్ మిలిటరీ సర్వీస్ అయిపోగానే ఆర్మీ వాళ్లు అమ్మయ్య అనుకున్నారు.

వీలునామా విషయంలో బంధువులు లేవనెత్తిన అభ్యంతరాలకు లిండ్ హాగెన్ సరయిన సమాధానాలే చెప్పాడు. మాకు చాలా అన్యాయం జరిగింది. మాకు రావలసిన సంపద నిధికి తరలించాడు అని గోల పెట్టారు బంధువులు. వీలునామాలో స్పష్టతలేదు అనేది వారి వాదన! దానికి లిండ్ హాగెన్ "అవును నోబెల్ ఎపుడూ స్పష్టంగా చెప్పడు – తను నమ్మిన వాడికి ఆపని అప్పగిస్తాడు. అదే ఆయన శైలి అని ఒప్పించాడు" అంతేకాదు–అతనికి సాక్షి సంతకం చేసిన వాళ్లతో నోబెల్ "ఏదైనా సాధించిన వాడికి బహుమతి ఇవ్వటంలో గొప్ప ఏమీలేదు; ప్రయోగాలు చేస్తూ – ఇంకా కొత్త విషయాలు ఆవిష్కరించే వారికే ఈ నిధి అవసరం ఎక్కువ" అని అన్నట్లు సాక్షులిద్దరూ చెప్పారు.

అంతేకాదు– "ఎక్కువగా మొక్కుబడిగా పనిచేసేవాడికి ఈ సొమ్ముతో పని వుండదు; ఏదైనా ఘనమైన కార్యాన్ని సాధించాలని కలలుగనే వాడికి దీని అవసరం" అనికూడా అన్నట్లు చెప్పారు. నిజానికి నోబెల్ 'కలలుకనేవాడికనే' మాట వీలునామాలో రాస్తే అది చెల్లకుండాపోయేదే!

నోబెల్ వీలునామాలో ఉన్న అస్పష్టతే–ఇవ్వాళ కమిటీలు స్వేచ్ఛగా పురస్కారాలను ఎంపిక చేయటానికి ఆస్కారం

> నోబెల్ బహుమతులలో సాహిత్యానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. సాహిత్యం భావవాదానికి చెందినది. రచయితలు ప్రచురణ కర్తల సహాయంతో తమ రచనలతో న్యాయనిర్ణేతల దృష్టిలో పడాలనుకుంటే చాలా కృషి చేయవలసి ఉంటుంది. ఒక రచయిత ప్రచురణకర్త సహాయంతో తమ రచనలను, మొదలు స్వీడిష్‌భాషలోకి అనువాదం చేయించవలసి ఉంటుంది. అంతేగాక ప్రముఖ విశ్వవిద్యాలయాలలో తమ రచనలపై సెమినార్లు, చర్చావేదిక లేర్పరచటం, ఉపన్యాసా లిప్పించటం నాటకీకరించి బ్రాడ్‌వేలాంటి ప్రఖ్యాతిచెందినచోట ప్రదర్శనలు ఏర్పాటు చేయించటం చేయాలి. మరికొందరు రచయితలు అంతకుముందు సాహితీగ్రహీతల ముఖంపై గుద్దటంలాంటి చిలిపిపనులతో ఆకర్షించే ప్రయత్నం చేయటం. ఈ విధమైన ప్రయత్నాలు అక్కడ సర్వసామాన్యం. దీనిని విమర్శించవలసిన పనిలేదు.
>
> చివరకు ఎవరు ఎంత కష్టపడ్డా ఈ సాహిత్యపు విలువలు మూల్యాంకనం చేయటంలో స్వీడిష్ కమిటీ సభ్యుల స్థానాన్ని అంచనా వేయటం ఎవరి ఊహకు అందదు. దీనికి మరో పార్శ్వం ప్రపంచంలోని అతివాద, మితవాదుల ప్రభావం ఎంతయినా ఉంటుంది. అందుకనే నోబెల్ బహుమతి ప్రకటన వెలువడిన మరుక్షణమే విమర్శల వెల్లువ మొదలవుతుంది.
>
> అందువల్లనే సాహితీ పురస్కారం ఎంత ప్రతిష్ఠాత్మకమైనదైనా, ఈ పురస్కారంతోపాటు లభించే ధనరాశులు కూడా బరువైనవే (దీనివిలువ మన రూపాయిలలో–అక్షరాల 45కోట్లు పై మాటే).

కలిగింది! అంతేకాదు–ఆ అస్పష్టతే సోల్‌మన్‌కి, లిండ్ హాగెన్‌కి–బంధువులతో బాగా బేరసారాలు చేయటానికి– అందరిని సామరస్యంగా ఒప్పించడానికి వీలు కలిగింది.

చివరికి నోబెల్ వీలునామా అందరి అంగీకారంతో న్యాయ స్థానాలు చట్టబద్ధత కావించబడింది.

1901 నుంచి స్వీడన్ రాజు పురస్కారాలు ప్రదానం చేయటం మొదలైంది. సోల్‌మన్ దాదాపు యాభై ఏండ్లు– ఈ నిధి అజమాయిషీతోపాటు నోబెల్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదేళ్ళు పనిచేసి 'పడిన కష్టానికి ఫలితం ఎప్పుడు బాగుంటుంది' అంటాడు చాలా తేలిగ్గా.

సోల్‌మన్‌ని నోబెల్ కనీసం చూడకుండా తన సహాయకునిగా అమెరికానుంచి తెచ్చుకున్నాడు. ఈ కథ సుఖాంతానికి మూల పురుషుడు సోల్‌మన్. నోబెల్ సంకల్పాన్ని సోల్‌మన్ సాకారం చేశాడు.

– 'మిసిమి'

# శంకరంబాడి సుందరాచారి లేఖ

*శంకరంబాడి సుందరాచారి, జానమద్ది హనుమచ్ఛాస్త్రి గారికి 1975లో వ్రాసిన ఉత్తరం; తన జీవనయానం, సాహితీ వ్యవసాయం, ఒడిదుడుకులు ఏకరవు పెట్టిన లేఖను శాస్త్రిగారు పంపారు.*

శ్రీ హనుమచ్ఛాస్త్రిగారికి సుందరాచారి నమస్కరించి వ్రాయునది.

అయ్యా మీ జాబు నానందపూర్వకముగా నందికొంటిని, రాయదుర్గంలో మీరంతా నా కొసంగిన అతిథ్యభావం చిరస్మరణీయం. నా సతీమణియు మిమ్ము గుర్తుపట్ట గలియుగియున్నది.

కవులెవరో కనుగొన దుస్సాధ్యమైన నేటి కాలంలో మీరు "మా సీమ కవుల"ను గుర్తించి వ్రాయబూనుట ముదావహం. నేను కవినో కానో నాకు తెలియదు. అయ్య మీరట్లు చేకొని నా జీవిత విశేషాల నడుగుటచేత కాదనలేక వ్రాయుచున్నాను.

నేను ప్రపంచ సంగ్రామ కాలంలో 10 ఆగస్టు 1914న జన్మించితినని నా తండ్రి తెలిపిరి. రేపటి ఆగస్టున నేనరువదియవ యేడు ద్రొక్కుచున్నాను. జన్మస్థానము తిరుపతి. నా తండ్రి రాజగోపాల్, తల్లి కమలమ్మ.

నాకు రెండవయేట నా పితామహుడు మరణింప; తండ్రి యుండియు; నా మాతామహుడు నన్ను చనువుతో నెత్తి పెంచెను. కట్టుబాట్లులేని స్వేచ్ఛా వాతావరణంలో సత్సంప్రదాయబద్ధ శ్రీ వైష్ణవుడుగ పెరిగితిని. పదియవ తరగతి వఱకు తిరుపతి దేవస్థానం హైందవోన్నత పాఠశాలలో చదివి, ఆపైని మదనపల్లి దివ్యజ్ఞాన సమాజ కళాశాలలో 'ఇంటర్మీడియేటు' చదివి నెగ్గితిని. ఆర్థికాభావమున పై చదువు సాగకపోగా, ఆంధ్రపత్రికా కార్యాలయమున సంవత్సరకాలము సహాయ సంపాదకుడుగా పనిచేసితిని. దానిని వదలి రెండు వత్సరములు బెంగుళూరు, 'హిస్ మాస్టర్ వాయిస్' కంపెనీలో కవిగా కొన్ని నాటకముల సెట్లను రచియించితిని. 1989లో పెండ్లాడి బ్రతుకుచెడి చిత్తూరు బోర్డు హైస్కూల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడనై చక్కని దేశికుడని పేరు పొందితిని. ఆ వృత్తి నాకు నచ్చినది కూడా. 1946లో సినిమా పిలుపందినది. రెండు సంవత్సరములు సెలవుగైకొని 'దీనబంధు' అను తెనుగు చిత్రమునకు మాటలు, పాటలు వ్రాసితిని. అప్పుడే ప్రజాదరణ నందుకొనిన 'మా తెలుగు తల్లికీ మల్లెపూదండ' అను రాష్ట్రీయ గేయమును రచించితిని. టంగుటూరి సూర్యకుమారిచే పాడించితిని. రేడియోలో సారస్వతోపన్యాసములను ప్రసారము చేయుటయు, స్వీయ కవితాగానము చేయుటయు నప్పుడే ప్రారంభించితిని. అంతలో నా భార్యకు మనోవ్యాధి కలిగినది. సినిమా వదలి మరలా బడిపంతులనైతిని. ప్రభుత్వము 1951 సంవత్సరంలో నన్ను జూనియర్ డిప్యూటి ఇన్‌స్పెక్టరుగా నెన్నుకున్నది. ఆ కొలువు మూడు సంవత్సరములు మాత్రమే. పై యధికారులకు బానిసనై లొంగి నడువలేక 1954లో రాజీనామానిచ్చి సాహసించి కవితా జీవనమునకు దొడగితిని.

నాకు బాల్యమునుండియు నాంధ్రభాషపై మక్కువ యెక్కువ. నేను నా పదునాల్గవయేటనే కవిత్వము వ్రాయ దలపడితిని. నాటి కవితాగతుల గుర్తించి యనేకములగు కావ్యఖండికలను, గేయములను వ్రాసి 1940–48వ సంవత్సరములలో వాటిని 'భారతి'లో ప్రకటింపబడ జూచితిని.

కాని వయసు ముదురు కొలది, యట్టి ఖండికలపై నాకాకర్షణ క్షీణించి పదుగురవలె వ్రాసి ప్రయోజనమేమి? సాహిత్యమునకు నేజేయగలిగిన ప్రత్యేక సేవ యేది? నా శక్తి యెంతటిది? అను ప్రశ్నలు నాలో బొడమినవి. "పండితుడుగాను, గురవర్య పంచజేరి పట్టుతో శిక్షణ పొందినవాడనుగాను, ప్రకృతి సిద్ధముగా లభ్యపడిన తెనుగుబాస – నే ప్రాపుగాగొని వ్రాయువాడ" అని కవితయన్న కరక్కాయగా భావించు నేటి విద్యార్థి లోకమునకు కవితాభిరుచిని పెంపొందించు దీక్షతో తేటతెలుగులో, తేటమాటలతో తెనుగువారి సొంత సొమ్మైన తేటగీతులలో సరళ కావ్యమునల్లి విద్యాశాలలో ప్రచారము ప్రారంభించితిని.

సేకరణ : డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి

సర్వేశ్వరుడు నాకు సరళ కవిత్వధారనేకాక చక్కని యుపన్యాసధోరణిని లభ్యపడ జేసిన కారణమున సుళువుగనే విద్యార్థుల ప్రేమను జూరగొంటిని. వారు ఆప్యాయతతో నా మాటలను కావ్యములను విని యానందించుచూ, నా పుస్తకములను స్వేచ్ఛగా కొని నా జీవితమున గడుప నార్థికముగ తోడ్పడుచున్నారు. ప్రజలలో దాతలింకా ముద్రణకు తెచ్చుచున్నారు. నేను 700 విద్యాశాలలు పర్యటించి భాషా ప్రచారము గావించితి నింతవరకు.

నేను వ్రాయు కావ్యములన్నియు విద్యార్థుల యుపయోగార్థమే అనుకొంటిని కాని అవి మహాకవులను, విమర్శకులను గూడా యాకర్షించుట నా యదృష్టము. కీ.శే. శ్రీపాదవారు, "ఇది విద్యార్థులకుపయోగ నిమిత్తమేయని చెప్పునే కానీ నేనట్లు తలంపను? ఎంత వారికైనా నేర్పుకు తగిన పద్ధతులిందు గలవు" అనిరి.

**"తేటగీతుల తెలుగు తేదీపిరుచుల యూట**
**కొసరుల కెంకుల కాటువడక**
**నమ్మి నమ్మించి నిత్యబోధనమ్ముదారి,**
**సారతరమిద సుందరాచారి కవిత"**

అనియు ఎవరికెవరో కందమును, సీసమును సొంతము చేసికొనినట్లు సుందరాచారిగారు తేటగీతులను సొంతము చేసికొన్నారేమో అన్నంత సామరస్యమును వారి రచనలలో చూపుతున్నారనిరి శ్రీ విశ్వనాథ; "తెలుగు, పలుకుబడి, కవితాశక్తి నాకు ముఖ్యము, ఈ మూడు గుణములను మూటగట్టి వీరు పొత్తములను రచించునట్టున్నది. వీరి శైలి సంస్కృత సమాసము నుండియు, మారుమూల పదము నుండియు విడివడి సరళమైనది. వీరు రచించుచున్న గ్రంథముల జూడ నీ యుగములో వీరికొక ప్రత్యేక వాఙ్మయముగ నేర్పాటు కాబోవుచున్నట్లున్నది" అన్నారు. శ్రీ పింగళి: "సుందరాచారిగారి ఖండకావ్యములను చదువుకొనియు, చదివించుకొని, వినియు ఉత్తమ కవితా పఠనవేళ పొందదగిన పరమాహ్లాదమును పొందుచుంటిని. తమ రచన యాబాల గోపాలము సర్వజన సంసేవ్యము కాదగినట్లు అప్రయత్నముగ సహజ ధోరణిలో వ్రాయగల తెలుగు కవులలో శ్రీ సుందరాచారి అగ్రశ్రేణికి చెందినవారు" అన్నారు. శ్రీ గడియారం: "ఈతని శైలి మిక్కిలి సహజమైనది. చక్కని తెలుగు నుడికారము జాతీయములు ఈతని రచనకు ఒక యందమును చేకూర్చినది" అని అన్నారు.

శ్రీరాయప్రోలు: "శ్రీ సుందరాచారిసూక్తి ఎంత తేటగా, సూటిగా వినబడుతుందో అంతస్ఫురితంగాను దూరంగా ధ్వనిస్తున్నది" అన్నారు.

సామాన్య సంఘము నా సాహిత్యసేవను గుర్తించినది. 40 విద్యాసంస్థలు ఒక్కొక్కటి 116/-లతో నన్ను సన్మానించినవి. 1956లో శ్రీ కల్లూరు సుబ్బారావుగారు హిందూపురంలో సన్మానించిరి. చిత్తూరు టాగూర్ సెంటెనరీ సెలబ్రేషన్ కమిటీవారు నా గీతాంజలి అనువాదాన్ని ప్రకటించి వెలువరిస్తూ సువర్ణాంగుళీయ ప్రదానముతో సత్కరించిరి. 1969లో జిల్లాస్థాయిలో ఆంధ్ర ప్రభుత్వం తిరుపతిలో సత్కరించింది. 1970లో చిత్తూరు రామవిలాస సభవారు జిల్లా కవిగా నన్ను, జిల్లా నటకుడుగా నాగయ్యను, జిల్లా గాయకునిగ చిత్తూరు సుబ్రమణ్యం పిళ్ళైను సత్కరించింది. 1970లో ఢిల్లీ ఆంధ్రసంఘము ఘన సన్మానమిచ్చినది. అనేక ఛందస్సులతో వ్రాసిన ఖండికలుగాక నేను నేటికి 9000 తేటగీతులను వ్రాసియున్నాను.

నాకు నటన కూడా నచ్చిన కళ, నటింపగలను కూడా. బళ్ళారి రాఘవ, స్థానంగార్ల నటనను విమర్శిస్తూ అనేక వ్యాసములను వ్రాసితిని.

**ఇక నే రచించిన ముద్రిత గ్రంథములు :**

***వచనములు :*** 1. నేటి కవిత్వము 2. సంగ్రహ సుందర భారతము 3. ఏకలవ్యుడు 4. కళాపూర్ణోదయము.

***కావ్యములు :*** 1. కెరటాలు (ఖండకావ్య సంపుటి) 2. సుందర సుధాబిందువులు (ఖండకావ్య సంపుటి) 3. బుద్ధగీత 4. ఏకలవ్యుడు 5. అపవాదం 6. పేదకవి 7. నాస్వామి 8. సంగ్రహ వాల్మీకి సుందర రామాయణము 9. సుందర భారతము (3 నుండి 9 వరకు అన్ని తేటగీతి కావ్యములే) 10 జపమాల (గేయ సంపుటి) 11. శాంతిదూతలు (బుద్ధుని గాంధీల బుజ్జి కథలు) 12. స్వప్న సుందరుడు (ఉషా పరిణయ గీత కావ్యము) 13. గీతాంజలి.

***ముద్రితములు :*** 1. రంగి రాళ్ళెం (పల్లెపదాలు) 2. గాలిమేడలు (నాటకము) 3. అరాచకము (నాటకము) 1936లో సుందర రామాయణము రాళ్ళపల్లివారి కంకితమగు సభలో వేంకటేశ్వర యూనివర్సిటి యుపాధ్యక్షులు, రిజిస్ట్రారు రామానుజులురావు నాయుడుగారు, రాయప్రోలు, మానపల్లి వారి సమక్షంలో "ప్రసన్నకవి" యను బిరుదము నందికొంటిని.

ఈ వివరములు చాలనిచో నా పంచాశద్వర్ష పూర్తి వర్ధంతి సన్మాన సంచిక నిందు వెంట ప్రత్యేకముగ బుక్ పోస్టులో పంపుచున్నాను. నన్ను గూర్చిన వివరము లన్నియు నందుగలవు. నా పుస్తకములనన్నింటిని తపాల ద్వారా మీకు పంపుట నాకు చేతకాని పని. మన్నింతురుగాక, మచ్చునకు నా పద్యములు కొన్ని –

**ఉ॥ వారును వీరు మెచ్చికొను భంగిని కోరి కలమ్ము పట్టి వ్రాయగా**
**నేరను, వ్రాయు కావ్యములు, నిండు మనమ్మది పొంగి యేరులై**
**పారెడు దాక యుక్త పదబంధము తీరెడుదాక భావముల్**
**జారపు నా కలమ్మునిడి సత్యము నా హృదయమ్ము తెల్పితిన్**

**చ॥ లలిత పదాల నేరి మృదులమ్మగు శయ్యను గూర్చి భావముల్**
**తెలియగ జెప్పి పామరుల తెల్వికి పంచ బురాణ గాథలం**
**దలి పరమార్థ ధర్మములు తత్త్వము నింపి సలక్షణమ్ముగా**
**కలమును కట్టుతో నిడిపి కైతల నల్లుదు విశ్వశాంతికై**

ఇక ఓపికలేదు. నిలుపుతాను. ఇది నా సోదె. వలసినంత వాడుకొనండి.

1975 ఏప్రిల్‌లో హైదరాబాదులో ప్రపంచ తెలుగు మహాసభలు వైభవంగా జరిగాయి. ఆ సభలో, నా గేయం మా 'తెలుగు తల్లికీ మల్లెపూదండ' పాడుటకు టంగుటూరి సూర్యకుమారిగారిని పిలిపించారు. నన్ను గుర్తించలేదు. సభలకు వెళ్ళిన నన్ను గుర్తించలేదు. కొందరు నా అభిమానులు నేను బయటవున్న విషయం విద్యాశాఖమంత్రి మండలి కృష్ణారావుగారికి తెల్పారు. ఆయన స్వయంగా వచ్చి నన్ను ఆహ్వానించి, సభలో సత్కరించారు.

**అర్థము గడియించి, అధికారమున పొంగి**
**అతివలిచ్చు సుఖములనుభవించి**
**ఆశదీరత్రాగి ఆడినా, పాడినా**
**చిక్కలేదు సుఖము శ్రీనివాస ॥**

మీవాడు
**సుందరాచారి**
**(శంకరంబాడి సుందరాచారి – 1914–1977)**

---

**'నలదమయంతి' మహాభారతంలోని ప్రణయ గాథ**
**అనువాదకుడు : వి.ఏ.జెకోస్కాజి**
**చిత్రకారుడు : ఐ.ఇ. ఫెన్‌బర్గ్**
**ఈ అనువాదం 1954 సం॥లో**



"మహాభారతం అనే అతిప్రాచీన ఇతిహాసంలోని అద్భుతమైన ప్రణయగాథ ఈ 'నలదమయంతి' అంటూ'' అనువాదకుని తొలిపలుకులతో అనువాదం మొదలవుతుంది.

ఈ అనువాద గ్రంథం 1954లో మాస్కోలో ప్రచురణ జరిగింది. కాని దీనిలో విశేషం ఏమిటంటే అన్ని ముఖ్యమైన ఘట్టాలను దృశ్యరూపంలో చిత్రించిన ఐ.ఇ. ఫెన్‌బర్గ్ ప్రతిభను ఎంతైనా కొనియాడాలి. భారతీయ వ్యక్తులను–స్త్రీ పురుషులను రాజరికపు ఠీవితో–సౌందర్య భరితంగా, భావస్ఫోరకంగా చిత్రించిన తీరుకు ముగ్ధులవుతాము.

దమయంతి హంసలేఖలు, నలుని సాహసాలు, శనిదేవుని పరీక్షలు, నలుని అశ్వసారథ్యం–ఇలా ఎన్నో ఘట్టాలను దృశ్యమానం చేసిన ఫెన్‌బర్గ్‌కు 'మిసిమి' ధన్యవాదాలు (శీలా వీర్రాజు ఇచ్చిన ఈ గుప్తనిధి పూర్తిగా రష్యన్ భాషలోనే వుంది–'గూగుల్ అనువాదం' సహాయంతో ఈ మాత్రం చెప్పగలిగాము).

ఎలిజబెత్ టేలర్ పన్నెండు సంవత్సరాల వయసులోనే కెమెరా ముందుకు వచ్చింది. ఆ తర్వాత వెనుతిరిగి చూడలేదు. ఆమెది "Most Photographed Face" ఆమె అందంలో పవిత్రత వుంది. ఆమె నటనలో పరిణతి వుంది. ఆమె జీవితాన్ని పండగలా, ఉత్సవంలా గడిపింది. ఆమె వితరణ పసిఫిక్ సముద్రమంత, ఎయిడ్స్ రోగులకు ప్రత్యక్షంగా సేవ చేసింది. కష్టాల్లో పడినప్పుడు మైకేల్ జాక్సన్‌కు Moral Support గా నిలబడింది. ఆమె ప్రేమ ఉప్పెనలాంటిది. రిచర్డ్ బర్టన్‌ను అంతగా ప్రేమించింది. ఆమె నటించిన సినిమాలు ముఖ్యంగా ఆమె పోషించిన పాత్రలు–అజరామరమైనవి. క్లియో పాత్ర–టేమింగ్ ఆఫ్ ది ష్రూ (గయ్యాళి)–ఇలా ఎన్నైనా చెప్పవచ్చు. అంతటి అందాలరాశి, కడిగిన ముత్యం–ఏనాడూ శృంగార ప్రతీకగా ప్రపంచానికి కనపడలేదంటే –ఆ అందంలోని పవిత్రతను అర్థం చేసుకోవచ్చు. నుదుటిబొట్టు పెడితే తెలుగు పడతిలాగానే వుంటుంది! ఎంతటి సౌందర్యమైనా కాలానికి అతీతంకాదు – అందుకే అందానికి వందనం – కాలానికి అందని భావానికీ వందనం...



# ప్రేమించడం సులువే - పెళ్ళే కష్టం!

- కె. రామలక్ష్మి

ప్రత్యేక వివాహాల చట్టం 1955లో అమల్లోకి వచ్చింది. ఈ చట్టం కింద నేనూ, ఆరుద్ర వివాహం చేసుకోవాలని అనుకున్నాం. దీనికోసం మేం ఇద్దరం ఫస్ట్ లైన్ బీచ్‌లోనున్న కార్యాలయానికి వెళ్లాం. "చావు, పుట్టుక మరియు పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్" కార్యాలయం అంటూ ఊరంత బోర్డు. "ఇదేమిటి? బోర్డులో ఆర్డర్ తలకిందులుగా వుంది" అంటూ ఆరుద్ర జోక్ చేశాడు. "పుట్టుక, పెళ్లి, చావు" అని వుండాలని అతని ఉద్దేశ్యం! "ఏదో ఒకటి ముందు ఒకటి వెనుకా" తప్పదు కదా అన్నాను. ఫారం తీసుకొని ఏడు రూపాయలు కట్టి రిజిస్టర్ చేసుకున్నాం. "ఈ తేదీ తరవాత దరిదాపు నాల్గు వారాలు దాటాక, మూడు నెలలలోపు మీరు ఇక్కడికి వచ్చి వివాహం చేసుకోవచ్చునని, చివరి రోజు దాటితే మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవా"లని చెప్పారు. బిళ్ల బంట్రోతు తలగోక్కున్నా - మేం పట్టించుకోలేదు. "మీ ఇంటి దగ్గిర చేసుకోవాలంటే పన్నెండు రూపాయలు ఖర్చవుతుంది. వివాహ రిజిస్ట్రేషన్ కాపీ కావాలంటే - రెండున్నరో ఎంతో అవుతుందని వివరించారు. మేం ఇంటి దగ్గిరే చేసుకోవాలని అనుకున్నాం. నన్నూ, అతన్నీ అభిమానించే వాళ్లని ఆఫీసుదాకా రమ్మనడం అంత బాగుండదని అనుకున్నాం. అందుకే "26/2 బజార్ రోడ్డు చిరునామా ఇచ్చాం. టైముకి తెలియ చేస్తాం" అని చెప్పి బయలుదేరాం. రామకృష్ణా హొటల్‌కి వెళ్లి కాస్త టిఫిన్ తిని ఇంటిముఖం పట్టాం... రిజిస్ట్రారుగారి లెక్క ప్రకారం ఏప్రిల్ 30లోగా మేం పెళ్లి చేసుకోవాలి. అదీ విశేషం.

కాని ఇంతలో ఉరమని పిడుగులా శ్రీనివాసరావుగారికి మతిస్థిమితం తప్పి బెజవాడ నుంచి వాన్‌లో మద్రాసు వస్తున్నారని వార్త. ఇక ఆ రోజు హడావిడి చెప్పలేను నేను. నేను ఆఫీసులో ఉండగా ఆరుద్ర ఆదరా బాదరాగా వచ్చి విషయం చెప్పాడు. అతను మనిషి మనిషిగా లేడు. భయంతో ఆయన ఎర్రగా కందిపోయాడు. సిగరెట్టు కూడా అంటించుకోలేనంత ఒణుకుతున్నాడు. 'నేను ఖాసాకి చెప్పి వస్తాలే - చూద్దాం' అని ఇంటికి పంపించాను. "ఉదయాన్నే వచ్చేస్తాడు. నాకేం పాలుపోవడం లేదు" అన్నాడు. "మనిషికి జబ్బు చేస్తే డాక్టర్‌ని పిలుస్తారు ఆరుద్రా ఇలా ఒణికి పోరు వెళ్లు" అని పంపాను. ఆ రోజు నేను వెళ్ళలేదు. కారణం ఏమీ లేదు. అన్నారుద్ర వున్నారు, చాలా మంది మిత్రులు వున్నారు. నేను సాయంత్రానికిగాని ఆఫీసు వదలలేక పోయాను.

రాజాబత్తర్ రోడ్డు సరిగ్గా పాండీ బజార్ సమాంతర వీధి, దిగి అడ్డంపడి పోవచ్చు. మర్నాడు నేను రానని చెప్పి జరిగిన విషయం నాన్నతో చెప్పి, పాండీ బజారు బయలుదేరాను. అది - రాజాబత్తర్ రోడ్డు. మరీ విశాలమైన వీధి కాదు. రద్దీ వీధి.. ఒక చివరికి వెడితే కైలాసం కిళ్లీషాపు.



కె. రామలక్ష్మి  ఆరుద్ర

కె. రామలక్ష్మి, ఫోన్ 040-24162885

చాలా పాపులర్. కిమామ్, జరదా కిళ్లీల స్పెషలిస్టు. సినిమా జనాల అభిమాన సెంటర్. అక్కడ రోడ్డు దాటితే పాండీ బజార్ మధ్య వుంటాం. ఆంధ్రా బ్యాంకు ఎదురుగా డాక్టర్ గాలి బాలసుందరరావుగారి క్లినిక్. అక్కడే డా. పి. తిరుమలరావు కూడా వుండేవారు. నన్ను చిన్ననాటి నుండీ తెలిసి, ఎత్తుకు మోసి 'బండ రావుడూ' అని ముద్దుగా పిలిచే ఆత్మీయుడు. ఇక గాలి బాలసుందరరావుగారు సరేసరి. నాటకాల పిచ్చి. వేయించడం పిచ్చి, ఇంటి కాంపౌండులోనే ఒక పక్క స్టేజి వేసి నాటకాలు వేయించేవారు. తరుచు నేనూ ఆరుద్రా కూడా వెళ్లి కాస్సేపు చూసే వాళ్లం. డాక్టర్‌గారి అనేక సరదాలలో 'నాడీ' గ్రంథం, జాతకాలు వుండేవి. ఎప్పుడేనా పద్మావతిగారు (కొమ్మూరి) ఒంట్లో బాగుండకో, బాగా దగ్గు జ్వరం అనో, సాయంత్రం ఆయన దగ్గిరకి వైద్యానికి వచ్చి... ఈ డాక్టరుతో ''ఇదీ గొడవ రామలక్ష్మీ, అసలు నాడి చూడకుండ ఆ నాడి చూస్తాడు! మన రోగం కోసం వస్తాంగాని, రాత తెలుసు కోడానికా! గంటలు గడిచి పోతాయి'' అని నవ్వేసేవారు. పద్మావతిగారి నవ్వు చాలా చక్కగా వుండేది – చిరుగంటల చప్పుడు లాగా.

**"ముందు అతనికి కలాలు, పెన్సిళ్లూ, కాగితాలు ఇవ్వకండి. న్యూస్ పేపరు, కొమ్మ రంగులు ఇవ్వండి, తిన్నా ప్రమాదం వుండదు" అని చెప్పాడు. కాళీని పంపించి నగార్స్ నుంచి క్రాయన్స్ రంగులు తెమ్మన్నా – న్యూస్ పేపరుమీద కావలసినంత రాసుకోవచ్చని.**

చెప్పొచ్చినది ఏమిటంటే – నేను ఆరుద్ర ఇంటికి వెళ్ళే సరికి హేమా హేమీలు అక్కడవున్నారు. ఒకళ్ల ముఖంలో కళలేదు. "రా, రా ఏం చేద్దామన్న ఆలోచనతో వున్నాం" అంటూ – అనిసెట్టి పిలిచాడు. మల్లాది వారు, అన్నారుద్రా ఇంకా సూరిగారు వున్నారు. శ్రీనివాసరావుగారి భార్య రమణమ్మ గారున్నారు. ఆవిడ చాలా గోలగోలగా ఏడుస్తున్నారు. "వారికి మందెట్టారే, చంపేయాలని చూశారే" అంటూ అందరినీ దోషులు చేసి విచారిస్తున్నారు. నాకు చచ్చే భయం వేసింది. నేను పిచ్చివాడిని దగ్గిర నుండి చూడడం ఇదే మొదటిసారి. తలమీద జుట్టు విగ్గులాగ నిక్కపొడుచుకుని వుంది. కళ్లు నిప్పు కణాల్లా వున్నాయి. కాని ప్రత్యేకం దేన్నీ చూస్తున్నట్టు లేదు. మంచి నీళ్ళు అందించినా పారబోసి అలికేసి వూరుకుంటున్నాడు. అది ఆరుద్ర గది. దానికి చువ్వలున్న పెద్ద కిటికీ వుంది. తలుపు మూసి గొళ్ళెం పెట్టారు ''వాడికి ఏమైనా పెట్టలేకపోయాం, డాక్టరుగారు ఫరవాలేదన్నారు" అన్నాడు అన్నారుద్ర. ఏదైనా ఇంజెక్షన్ ఇవ్వలేదా అని అడిగాను. 'ఎలా! ఎవరూ దగ్గిరకి వెళ్లడానికి సాహసించలేదు. ఇప్పుడు డాక్టరు వస్తానన్నారు. అన్నారుద్ర కాస్త అన్నం అందించాడు కాని చిందర వందరగా చిమ్మేశాడు. 'రోతగా ఆ గోడలు చూడు. ఎలాంటి రాతలు రాశాడో' అనిసెట్టి అన్నాడు. (బహుశా మనసులోది పైకి వెదజిమ్మాలంటే–పిచ్చే దారేమో అనుకున్నా) వ్యక్తుల మీద – నచ్చని వారి మీద, తనని ఆకాశానికెత్తని వారి మీదా ఉన్న కసి బయటపెట్టే చెత్త రాతలు – ఇంతట్లో డా. తిరుమలరావు వచ్చాడు. 'నువ్వెందు కిక్కడ?' కోప్పడ్డాడు. 'నేనే – ఏం చేయాలో తోచక తనకి చెప్పాను' అన్నాడు ఆరుద్ర. "ముందు ఎలాగో తలుపు తీసి చేతులూ, కాళ్లూ పట్టుకోండి ఇంజెక్షన్ ఇస్తా–తరవాత మాట్లాడుదాం" అన్నాడు డాక్టరు.

అందరూ బలవంతులే కాని ఆ మనిషిని పట్టుకోవడం ఎలాగో తెలియడంలేదు. తలుపు తెరిచేస్తే బయటికి వచ్చేస్తే... పిచ్చ ఆలోచనలు. నా రిక్షావాడున్నాడు–కాళీ అని అన్నారుద్రని పిలువమంటే పిలిచాడు. 'ఎన్నయా? ఇదెన్న; కాలుకై కట్టి పోడ వేండిది దానె' అంటూ తాడు తెమ్మని అన్నారుద్రని తలుపు తీయమని లోపలికి వెళ్లి తెలివిగా చేతులు బిగించి కట్టాడు అదే తాడుతో కాళ్లూ కట్టేశాడు. తిరుమలరావు ఇంజెక్షన్ ఇచ్చాడు. కొద్ది నిమిషాల్లో ...కాస్త చల్లబడ్డాడు. కాళిగాడు తాళ్లు విప్పి బయటికి వచ్చాడు.

"ముందు అతనికి కలాలు, పెన్సిళ్లూ, కాగితాలు ఇవ్వకండి. న్యూస్ పేపరు, కొమ్మ రంగులు ఇవ్వండి, తిన్నా ప్రమాదం వుండదు" అని చెప్పాడు. కాళీని పంపించి నగార్స్ నుంచి క్రాయన్స్ రంగులు తెమ్మన్నా – న్యూస్ పేపరుమీద కావలసినంత రాసుకోవచ్చని.

"మీరు ఏం చెయ్యలేరు. ఆస్పత్రికి పంపడం మంచిది. పిలుస్తే వ్యాన్ తెస్తారు. కాస్త త్వరగా జేరిస్తే కోలుకుంటాడు. అసలు ఏమైందీ – ఇంతగా మతి తప్పడానికి? 'అడిగాడు డాక్టర్. ఎలక్షన్ సభలో ఉద్రిక్తత, రాళ్లు విసురుకున్నారు, రక్తం చిందింది, తనక్కాదు – సభలో వాళ్లకి. బహుశా రక్తం

కేకలు హడావిడికి" అన్నాడు అనిసెట్టి. డాక్టర్ తిరుమలరావు, కాంగ్రెస్ భక్తుడు కాని రాజకీయాల పిచ్చి కాదు. "ఏదో రక్త తర్పణం అంటూ కేకలు వేస్తారు – మీ కమ్యూనిస్టులు" అన్నాడు. అంటూనే సాయంత్రం దాకా రాను, ఆస్పత్రిలో పని వుంది, అంటూ "నిన్ను దింపి వెళ్ళేనా" అడిగాడు. "లేదు, రిక్షావాడున్నాడు" అన్నాను. "వెళ్లు, అనవసరం, ఇక్కడ, నువ్వు. మీ నాన్న ఆదుర్దాగా వుంటారు" అని చెప్పి, చక్కాపోయాడు. తిరుమలరావు అప్పుడు స్టాన్లీలో పనిచేసే వాడు.

రెండు, మూడు గంటల చర్చల తరువాత మల్లాది రామకృష్ణ శాస్త్రిగారు – "ఆరుద్రా – డాక్టరుగారు చెప్పినట్టు కీల్పాక్ తరలించడం మంచిది. ఆడతోడు లేని కొంప. మీరేం చేయగలరు!" అన్నారు. అందరూ అదే మంచిదన్నారు. కాని ఆరుద్ర చిన్నపిల్లాడిగా వెక్కివెక్కి ఏడవడం మొదలు పెట్టాడు, "పిచ్చాసుపత్రికా!" అని...

రెండు గంటలు పనిచేసిన డాక్టరుగారి ఇంజెక్షన్ పని అయిపోయింది. చుట్టూ వున్న కాగితాలు విప్పి నేలమీద పరిచి చూస్తున్నారు శ్రీనివాసరావుగారు. కొద్దినిమిషాల తరువాత కొవ్వు రంగులతో పెద్ద పెద్ద అక్షరాలు అడ్డంగా, నిలువుగా హంసపాదులు పెట్టీ కసిగా రాయడం మొదలుపెట్టారు. "ఇంక ఆలోచించకు ఆరుద్రా" అన్నారు మల్లాది. "మనందరం కోరేది అతని బాగే కాని... వదుల్చుకోడానికి కాదుకదా" అన్నారు.

"నీకు కీల్పాక్‌కి తరలించడం ఇష్టం లేదా!" నేను అడిగాను. లేదన్నాడు.

"ప్రయివేటు క్లినిక్‌లు ఎంత అవుతాయో తెలుసా?" అడిగాను. తెలుసన్నాడు. అయితే "కోడంబాకమ్ పడమరగా డాక్టర్ ధైర్యం క్లినిక్ వుంది. ఫోను చెయ్యి వ్యానే కాదు తీసుకెళ్లడానికి మనుషులనీ పంపిస్తారు – అక్కడ నాకు తెలిసిన యమునా ప్రభు పని చేస్తూంది" అన్నాను.

ఇంకో గంట తరవాత వ్యాను వచ్చింది. శ్రీనివాసరావు గారిని వాళ్లు సులభంగా వ్యాన్లో ఎక్కించుకున్నారు. ఆరుద్ర, అన్నారుద్ర కూడా ఎక్కారు. నేను, ఆంధ్రాబ్యాంకుకి వెళ్లి డబ్బు తీసి అనిసెట్టికిచ్చాను. "డబ్బు ముందు కట్టకుంటే ఎడ్మిట్ చేసుకోరు – వెళ్లి యిచ్చెయి. నేనీలోగా ఈ రూము కాస్త చూస్తా" అన్నాను. అందరూ వెళ్లిపోయారు.

నేను నేలమీద పరచివున్న న్యూస్‌పేపర్లు తీసి, రోల్ చేశాను. కాళీ గాడిని పిలిచి గోడలు కడిగించాను. వాడికి తెలుగే కాదు, అక్షరం ముక్క రాదు కనక – ఏం అడిగినా పైత్యం! పిచ్చోడు. అని గీకి గీకి శుభ్రపరిచాడు.

రమణమ్మ గారు తనివితీరా కన్నీళ్లు కార్చి – "ఇంటికి వెడతా" నన్నారు.

"నేను ఇంటికి తాళం వేసి పక్కింటావిడకిచ్చా, వస్తే ఇవ్వండి" అని.

ఇంత జరిగింది కదా అని శ్రీనివాసరావు భక్తులు – మాకేంతెచ్చి మేకతోలు కప్పలేదు. పైగా అసలు ఆరుద్ర పట్టించుకోలేదు అని చెప్పారు కూడా.. నయం అతను మామూలుగా వున్నప్పుడు మేం పెళ్లి చేసుకుని వుంటే – దానివల్లే – అనేవారేమో!

ఇంతకీ... రోజులూ, డబ్బులూ కరిగిపోయాయి. మేం ఏ యమగండ కాలంలో కాలు పెట్టామో – రిజిస్టరాఫీసులో... ఏప్రిల్ దాటిపోడానికి రడీ అవుతోంది... ఎంత ఇష్టం వున్నా లేకపోయినా శ్రీనివాసరావు సంతకం పెట్టాలి పెళ్ళికి అన్న ఆరుద్ర కోరిక తీరింది. ఏప్రిల్ చివర "మళ్లీ ఆవేశకావేశాలకు చోటు రానివ్వకుండా జాగ్రత్తగా చూసుకుంటూ ఫరవా లేదంటూ" ఇంటికి తీసుకెళ్లమన్నారు. అందుకే ఏప్రిల్ 28న పెళ్లి రిజిస్ట్రేషన్ మా యింట్లో జరిగింది. నన్నెంతో ఇష్టపడే వి.ఎన్. శర్మగారు, మా నాన్న, శ్రీనివాసరావు – సాక్షులుగా మా రెండు గదుల ఇంట్లో జరుపుకున్నాం. నా మిత్రుల కూటానికెప్పుడూ టీ – తెచ్చే బాషా, టీ, బిస్కెట్లు అందించాడు.

కానీ తీరా సంతకాల టైముకి – హెచ్.ఎమ్. రెడ్డిగారు చక్కా వచ్చారు. "ఆరుద్ర పెళ్లికి నేను సంతకం చెయ్యకుండ ఎలా" అని! మా నాన్న వెనక్కి తగ్గాడు. ఇంత అభిమానించే వాళ్లుంటే నీకేం లోటు? అన్నారు – నేను చిన్న బుచ్చుకుంటే.

వారాంతం మేం బెంగుళూరు వెళ్లాలని కె.బి. తిలక్ బలవంతం చేశాడు. అదిగో మేం అక్కడ ప్రెస్‌వారికి దొరికి పోయాం. ఫోటో వచ్చింది. అదే రోజు ఆంధ్రపత్రిక రాధాకృష్ణ – చిన్న నోట్ వేశారు – "రచయిత్రి రామలక్ష్మి, కవి ఆరుద్ర నిన్నటి రోజున పెళ్లి చేసుకున్నారని!"

యధావిధంగా సోమవారం ఆఫీసులో నన్నుచూసి "అప్పుడే వచ్చేశావా!" అని ఆనందం ప్రకటించారు – ఖాసా. ఇక – నా దగ్గిర వున్న న్యూసుపేపరు రాతల కాగితాల గోల! అది ఇంకోసారి!

***(జూన్ 4, ఆరుద్ర వర్ధంతి)*** మి



జె. బ్రొనొస్కి

# ఆరోహణ-4

- ముక్తవరం పార్థసారథి

క్రీ.పూ.1400 ప్రాంతంలో జెరికో నగరం మీద దాడి చేశాడు జాషువా. అప్పటికే, చక్రాన్ని గిలకగా మార్చి, లోతు బావుల నుండి నీటిని తోడటం ప్రారంభించారు. సుమేరు, అసీరియా దేశాల మెకానికల్ ఇంజనీర్ల ఆవిష్కరణల ఫలితమిది. సాగునీరు కూడా అందుబాటులోకొచ్చింది. ఇప్పటికీ, పర్షియా (ఇరాన్) లో యిలాంటి బావులు మనకు కొల్లలుగా దర్శనమిస్తాయి. ఒక్కొక్కటీ సుమారు మూడు వందల అడుగుల లోతున్న ఈ బావుల సహాయంతో భూగర్భకాలువలు కూడా ఏర్పాటు చేశారు. ఈ నీరు ఎండవేడికి ఆవిరి కాదు. ఇదంతా జరిగిన మూడువేల ఏళ్లకు - అంటే నేటికీ కుజిస్తాన్‌లోని గ్రామీణ స్త్రీలు బావులనుండి నీరు తోడుకుంటున్నారు.

భూగర్భకాలువలు, నగర (సిటీ) నాగరికతా పరిణామంలోని మలిదశ ఆవిష్కరణలే. నీటి వాడకం గురించి కొన్ని కట్టుబాట్లు, నిబంధనలకు అనుగుణంగానే పౌరసంబంధాలుండేవని కూడా అర్థమవుతుంది. స్థిరజీవితానికి అలవాటుపడిన వ్యవసాయ సమాజానికీ, సంచార తెగలకూ ఒకే చట్టం వర్తించదు. ఎవరైనా ఒక మేకనో, గొర్రెనో దొంగిలిస్తే దాని పరిణామం ఆ వ్యక్తికి మాత్రమే పరిమితం. కాని నగర జీవితంలో ఒకరు చేసిన నేరం మొత్తం సమాజం మీద ప్రభావం చూపుతుంది. భూమి హక్కు, నీటిహక్కు, ఎవరెంత వాడుకోవాలి, ఎప్పుడు వాడుకోవాలి వంటి సమస్యల్ని వ్యవసాయిక సమాజం సామరస్యంగా పరిష్కరించుకోవాలి.

గ్రామాల్లోని వృత్తి పనివాళ్లే ఆవిష్కర్తలుగా ఆవిర్భవించారు. ఆ ప్రాథమిక పరిజ్ఞానంతోనే పనిముట్లు తయారు చేశారు. ఇవే 'తొలి' యంత్రాలు. యంత్రమంటే, ప్రకృతి శక్తిని మన అధీనంలోకి తెచ్చుకునే ఒక సాధనం. బక్తియారీ స్త్రీలుపయోగించిన నూలుకండెల (spindle) నుండి, అణురియాక్టర్ల దాకా అన్నీ యంత్రాలే మనిషి ప్రాథమిక అవసరాలు తీర్చటానికి తయారు చేసుకున్న యంత్రాలే, యిప్పుడు మానవమనుగడకు ప్రమాదంగా పరిణమిస్తున్నాయంటున్నారు కొందరు.

యంత్రం సృష్టించగల శక్తినిబట్టి ఈ ప్రశ్న వుత్పన్నమవుతుంది. మనిషి యంత్రాన్ని శాసించగలిగినంత వరకూ మంచిదే. యంత్రం మనిషిని శాసిస్తే అది వినాశానికి దారితీస్తుంది. తొలిదశలో, తను స్వయంగా చెయ్యలేని పనులకోసం, మనిషి జంతువులను వాడుకున్నాడు. బరువులు మోసే, రవాణాకి వుపయోగపడే ఈ జంతువులు కూడా ఒక రకమైన యంత్రాలే. ఈ జంతువుల వాడకంతోనే 'అదనపు సంపద' వుత్పత్తి సాధ్యమైంది. మన చర్చ మళ్ళీ మొదటికొస్తున్నది. 'యంత్రం' మనిషికుపయోగపడుతున్నదా లేక అది అతడి అదుపు తప్పిపోతున్నదా?

జీవ విప్లవంలో వ్యవసాయం ఒక పార్శ్వం మాత్రమే జంతువులను మచ్చిక చేసుకోవటంకూడా ప్రధాన పాత్ర పోషించింది. ఈ ప్రక్రియ (మచ్చిక) చాల క్రమబద్ధంగా కొనసాగింది. బహుశా, క్రీ.పూ.10,000 ఏళ్లనాడే కుక్కల్ని పెంచుకున్నాడు మనిషి. ఆ తర్వాత, మేకలు, గొర్రెలతో ప్రారంభించి యితర ఆహార జంతువులను మచ్చిక చేసుకున్నాడు. ఆ తర్వాత, బరువులుమోసే జంతువులు - ఉదాహరణకు, ఒనాగర్ (ఒక అడవి గాడిద) వంతు వచ్చింది.

ముక్తవరం పార్థసారథి, ఫోన్ : 9177618708

ఈ జంతువులన్నీ, తాము తిన్నదానికన్న ఎక్కువ 'అదనపు' విలువను సృష్టిస్తాయి.

ఈ పెంపుడు జంతువులు సృష్టించిన అదనపు ఆహారం, యితర సౌకర్యాలతో స్థిరజీవితం ప్రారంభించిన సమాజాల రూపురేఖలు మారిపోయాయి. గాడిద, ఎద్దు, యితర బరువులు మోసే జంతువులే గద ఈ 'అదనపు సంపద'కు కారణం (పాత నిబంధన (ఓల్డ్ టెస్టమెంట్)లో దీని గురించి యిలా చెప్పబడింది: "పెంపుడు జంతువులను ప్రేమగా చూసుకోవాలి. ఎద్దునూ, గాడిదనూ ఒకే కాడికి కట్టగూడదు – వీటి శారీరక సామర్థ్యాలు భిన్నంగా వుంటాయి"). సుమారు ఐదువేల సంవత్సరాల క్రితం మరో జంతువు తెరమీది కొచ్చింది. అదే గుర్రం. దీని రాకతో, అప్పటి దాకా వున్న జీవన విధానం సమూలంగా మారిపోయింది. గ్రామాలలోని 'అదనపు సంపద'కు రక్షణ కరువైంది.

మొదట, ఎద్దులాగే, గుర్రాన్నికూడా, బళ్లు లాగటానికే వినియోగించారు. కాకపోతే, యిది హోదా పెంచుకుని, రాజుల రథాలను పరిగెత్తించింది. క్రీ.పూ. 2000 ప్రాంతంలో, మనిషి, గుర్రపుస్వారీ నేర్చుకున్నాడు. ఇదెంత కీలకమైన మలుపంటే, గత శతాబ్దంలో మనం విమానాలలో మొదటిసారి విహరించినట్టే తొలి దశలో దక్షిణ అమెరికాలోని ఇలా మాలాగ, గుర్రం చిన్న జంతువే. కాని, దౌడుతియ్యాలంటే మరింత పెద్ద బలమైన జంతువు అవసరమైంది. సంచార తెగలవాళ్లు గుర్రాల పెంపకం ప్రారంభించారు. మధ్య ఆసియా, పెర్షియా, అఫ్ఘానిస్తాన్‌లలో అశ్వక్రీడలు కూడా ప్రారంభమైనాయి. యూరోప్‌లో మాత్రం 'భయానకమైన', 'ప్రకృతివింత' అనే అర్థంలో గుర్రాన్ని 'స్కితియన్' అన్నారు.

నేల మీద నడిచే మనిషికన్న, అశ్వికుని సామర్థ్యం చాలా రెట్లు ఎక్కువ. అతడు వేగంగా కదలగలడు. ఇతరుల మీద పైచేయి సాధించగలడు. గుర్రాలను మచ్చిక చేసుకుని, స్వారీకి వినియోగించటం, ప్రకృతిమీద మనిషి సాధించిన ఘనవిజయం. చరిత్రలో పలుమార్లు నిరూపితమైన వాస్తవమిది. అశ్వారూఢులైన స్పానిష్ సైనికులు, గుర్రమంటే తెలియని పెరూ దేశవాసులను (1532లో) సులభంగా ఓడించారు. గుర్రపుస్వారీ చేస్తూ వచ్చిన సైనికులను చూసి, గ్రీకులు గుర్రం రౌతును ఒకే ఆకారంగా భావించి దాన్ని సెంటార్ (centaur) అన్నారు. గ్రీకుపురాణ గాథల్లోని యితర వూహారూపాలు, (ఉదాహరణకు సటీర్ (satyr) – ఇది మేక తలవున్న మనిషి) కూడా అశ్వారూఢులవల్ల ప్రేరణ పొందినవే.



తొలిరోజుల్లో గుర్రం మీద వచ్చిన మూకలను చూసి మధ్య ఆసియా, యూరోపు ఖండాల ప్రజలు ఎంత భయకంపితులయ్యారో యిప్పుడు మన వూహక్కూడా అందదు. కాని, అలాంటి భయాన్ని, 1939లో (హిట్లర్) టాంక్‌లు పోలండ్‌లో ప్రవేశించినప్పుడు మేం అనుభవించాం. అవును. మృత్యువు కదిలి వస్తున్నట్టుగా వుంటాయవి. యుద్ధతంత్రంలో కీలకపాత్ర పోషించింది అశ్వం. హూణులు, ఫ్రిజియన్లు, మంగోలులు అందరూ అశ్విక సైన్యంతోనే శత్రువుల్ని మట్టి కరిపించారు. వినోదం కోసం యుద్ధక్రీడల్ని ప్రోత్సహించారు.

అలాంటి ఒక వార్‌గేమ్ బజ్‌కషి (చదరంగం, పోలో కూడా యిలాంటి క్రీడలే) సుశిక్షితులైన యువకులు, గెలుపే ధ్యేయంగా ఆడే ఆట యిది. జట్ల మధ్య పోటీ జరగదు. బంతికి బదులుగా తలలేని లేగదూడ కోసం

యుద్ధం చేస్తారు (ఈ మొండెం బరువు సుమారు యాభై పౌండ్లు). అశ్వారూఢుడైన క్రీడాకారుడు యితరులనుండి పోటీని తట్టుకుని తన బరిసెతో, ఆ మొండాన్ని ఎత్తి, క్రీడాప్రాంగణం సరిహద్దురేఖ దాకా పారిపోవాలి. ఇది ఆపటానికి ఏ పద్ధతులూ, నిబంధనలూ లేవు. ఎవరు ఎంత క్రూరంగావున్నా ఫరవాలేదు. అఫ్ఘానిస్తాన్‌లో నేటికీ ఆదరణ పొందుతున్న ఈ బజ్‌కషి యుద్ధంకాక మరేమిటి? అశ్వాలైనా, యుద్ధటాంకులైనా, చంగిజ్‌ఖాన్, హిట్లర్, స్టాలిన్ ఎవరైనా పరుల కష్టాన్ని దోచుకునేదే యుద్ధం. సంచార జీవితసరళి అంతరించి, స్థిరనివాసాలు ఏర్పడిన తర్వాత, సుమారు గత పన్నెండు వేల సంవత్సరాలుగా పురోగమించింది ఈ నాగరికత.

సంచారజీవితానికీ, స్థిరనివాసానికీ, మధ్య సంఘర్షణ గురించే మనం ప్రధానంగా చర్చిస్తున్నాం. ఇంతకూ సంచార జీవితం ఎప్పుడు, ఎక్కడ అంతరించింది? స్థిరనివాసంలేని చెంగిజ్‌ఖాన్ సంచారజీవన విధానం, పెర్షియాలోని సుల్తానియె వద్ద ముగిసిందని చెప్పవచ్చు. యుద్ధమే లక్ష్యంగా, దోపిడీ మూకల్లా బతికిన ఈ మంగోలులు యుద్ధ యంత్రాన్ని ఆవిష్కరించారు. యుద్ధం కేవలం పశుప్రవృత్తి అంటారు కొందరు. పులుల్లాగ, యితర క్రూరమృగాల్లాగ చంపటమే మనిషి నైజమా? ఒక ప్రణాళిక ప్రకారం చేసే యుద్ధం మనిషి సహజ ప్రవృత్తి కాదు. అది పరులసంపద అపహరించటానికి చేసిన ఒక సామూహిక ప్రయత్నం. రైతులు కష్టపడి పండించిన అదనపు ఆహార నిల్వల్ని దోచుకునే ఈ కార్యక్రమం పదివేల ఏళ్ల నాడు ప్రారంభమైంది. సంచారజీవులకు ఎప్పుడూ తిండి కరువే ఈ సమస్యను సులభంగా అధిగమించాలంటే, స్థిరనివాసులమీద దాడి చెయ్యాలి. చరిత్రపూర్వం జరిగిన ఈ యుద్ధానికి సాక్ష్యం జెరికో. క్రీ.శ. 1200 నుండి 1300 దాకా, చెంగిజ్‌ఖాన్, యితర మంగోలులు చేసినపని యిదే.



అయినా, ఈ ప్రయత్నాలన్నీ చివరికి విఫలం కాక తప్పలేదు. ఎంత కాలం దోచుకుంటారు? దోచుకోవటానికేమీ మిగలనప్పుడు, వాళ్ళు కూడా స్థిర జీవితానికి అలవాటు పడ్డారు. ముస్లింలను జయించిన మంగోలులు ఇస్లాంమతం స్వీకరించారు. ఎందుకంటే, అపహరణ, దోపిడీ, సంపద మీద హక్కు సంపాదించటానికి అంతిమ పరిష్కారంకాదు.

చెంగిజ్‌ఖాన్ వంశంలో అయిదవ తరం వాడైన సుల్తాన్ ఓల్జీటూ, పెర్షియాకు వచ్చి కొత్త రాజధాని సుల్తానియే నిర్మించాడు.

భూమి ఏర్పడి నాలుగులక్షల కోట్ల సంవత్సరాలు దాటింది. ఈ సుదీర్ఘకాలంలో రెండు మార్పులు జరిగాయి. ఒకటి భూమిలోపల కొన్ని పొరలలో జరిగిన పరిణామాల ఫలితంగా కొన్ని పొరలు వుపరితలం పైకి లేచాయి. వర్షం, తుఫానుల, సముద్రపు ఆటుపోట్లు, సూర్యుని వేడి ఫలితంగా వచ్చిన మార్పులు మరోరకం. ఇది ప్రకృతి సిద్ధంగా జరిగిన భూనిర్మాణమైతే, మనిషి చేసిన పునఃనిర్మాణం కూడా తక్కువేమీ కాదు. వీటిగురించి నేను మొదట అమెరికాలో (కొత్త ప్రపంచం) పరిశోధనలు జరిపాను. ఇవి కొత్తగా జరిగిన మార్పులు. యూరోపు, ఆసియాలలో లభించే ప్రాచీన నిర్మాణాలు కావు.

మొదట మనం, భూమధ్యరేఖకు అటూయిటుగా వున్న ఆఫ్రికా గురించి మాట్లాడుకున్నాం. మనిషి తన ప్రస్థానం ప్రారంభించింది అక్కడే గనక. ఆ తర్వాత తూర్పుదేశాల గురించి ప్రస్తావించాం – తొలి నాగరికత వికసించిందక్కడ. అయితే, మానవుడు తన ప్రయాణంలో ఈ భూమ్మీది ఏ ప్రాంతాన్నీ వదిలి పెట్టలేదు.

ఆరిజోనాలోని కాన్యన్‌డిచెలీకి ఓ ప్రత్యేకతుంది. గత రెండువేల సంవత్సరాలుగా ఇండియన్ తెగలిక్కడ నివసించాయి. అమెరికాలోని అత్యంత ప్రాచీన నివాస ప్రాంతం యిదే. సారవంతమైన మధ్యప్రాచ్యంలోనూ, యిక్కడా రెండువేల ఏళ్లనాడే వ్యవసాయం ప్రారంభమైంది.

ఇతర (తూర్పు యూరోపు) దేశాలతో పోలిస్తే, నాగరికత అమెరికాలో ఆలస్యంగా అభివృద్ధి చెందటానికి కారణాలేమిటి? సముద్రయానం ప్రారంభంకాని రోజుల్లోనే భూమార్గాన మనిషి యిక్కడికి చేరుకున్నాడు – అంటే క్రీ.పూ. 28,000 నుండి క్రీ.పూ. 23,000 సంవత్సరాల మధ్య. అయితే, ఆ తర్వాత



మంచుయుగంలో కదలికలు, వలసలు తగ్గాయి. మంచు కరిగిన తర్వాత, సముద్రమట్టం పెరిగి రాకపోకలకు ఆటంకం ఏర్పడి, ఇక్కడి మనుషులకు, యితర ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

మలిదశలో, మళ్లీ పదివేల ఏళ్లనాడు ఆసియానుండి వలసలు ప్రారంభమయ్యాయి. ఒకేసారి కాకుండా, అనేక దఫాలుగా చిన్నచిన్న బృందాలుగా యిక్కడికి చేరుకున్నారనటానికి నాకు కొన్ని జీవసంబంధమైన సాక్ష్యాలు లభించాయి. బ్లడ్‌గ్రూప్‌ల ఆధారంగా ఒక ప్రాంతంలోని మనుషుల గతాన్ని అంచనా వెయ్యవచ్చు. ఉదాహరణకు, యిక్కడి జనాభాలో ఒక్కరికి కూడా బ్లడ్‌గ్రూప్ 'ఎ' లేదు, 'బి' కూడా లభ్యం కాలేదు. మధ్య, దక్షిణ అమెరికాలలో అందరిదీ 'ఓ' గ్రూప్. ఉత్తర అమెరికా తెగల పరిస్థితీ అంతే. సుమారు 10–15 శాతం జనంలో మాత్రం యిది 'ఎ' తో కలిసివుంది.

మొత్తం మీద అమెరికాలో ఎక్కడా 'బి' గ్రూపు లేదని నిర్ధారణైంది. ఇక్కడికి వచ్చిన తొలి మనుషులది 'ఓ' గ్రూప్ అయివుంటుందని నా విశ్వాసం.

కాన్యన్‌డిచిలీలో వ్యవసాయం ఆలస్యంగా ప్రారంభమైంది. మధ్య, దక్షిణ అమెరికాలలో మొక్కజొన్న సేద్యం ప్రాచీనకాలం నుండి జరిగినా యిక్కడికది రెండువేల ఏళ్లనాడు మాత్రమే వచ్చింది. వీళ్ల జీవన విధానం ఆదిమ దశను దాటలేదు. అందరూ యింకా గుహల్లోనే నివసిస్తారు. క్రీ.శ. 500 ప్రాంతంలో మట్టికుండలు చెయ్యటం నేర్చుకున్నారు. గుహల్లోనే గోతులుతవ్వి, వాటిని యిళ్లుగా మార్చుకున్నారు. మట్టిగోడలు, మట్టితోనే యింటికప్పు వెయ్యడం ప్రారంభించారు.

సుమారు క్రీ.పూ. 1000 నాడు, రాళ్లతో నిర్మాణాలు చేపట్టిన పూబ్లో నాగరికత ఆవిర్భవించింది. ఆర్కిటెక్చర్ (భవననిర్మాణ శాస్త్రం) రెండు రకాలు. ఒకటి: మట్టి, లేదా రాతిని మలిచి నివాసయోగ్యం చేసుకోవటం. రెండవది, వివిధ భాగాలను, వస్తువులను సేకరించి వాటి అమరికతో యిళ్లు కట్టుకోవటం. మట్టి కలిపీ, రాళ్లను పగలగొట్టీ గోడలు కట్టడం చాలా సులభమే అంటారు కొందరు. కాని, ఇది మేధోపరిణితిలో ఒక దశను సూచిస్తుందంటాను నేను. మట్టిని పిసికేది, రాళ్లను పగలకొట్టేదీ చేతులతోనేగదా.

మట్టి, రాళ్లు ప్రకృతిలో సహజసిద్ధంగా లభిస్తాయి కాని వాటితో ఏ ఆకారం చేసినా, అది మనిషి వూహాశక్తి, చేతుల్ని తదనుగుణంగా వుపయోగించగలిగిన నేర్పు ఫలితమే. దుంగలను చీల్చటం (గొడ్డలి లేదా మరేదైనా పరికరంతో) మరో ఆవిష్కరణ. ఇది మానవమేధస్సు పరిణితిచెందిన దశను సూచిస్తుంది. ఆరిజోనాలోని వెయ్యి అడుగులకు పైగా ఎత్తున్న ఇసకరాతి కొండల్ని చూసిన పూబ్లో తెగవాళ్లు, ప్రకృతి మీద తమ హస్తముద్రలు వేశారు. వాటిని పలకలుగా నరికి తమ నివాసాలకు వాడుకోవచ్చు.

కొన్ని రాళ్లు సులభంగా పగులుతాయి. కొన్నిటికి ప్రత్యేక పనిముట్లు, నైపుణ్యం అవసరమవుతాయి. దుంగలను చీల్చటం ప్రారంభమైన తర్వాతనే, రాళ్లను కూడా చీల్చవచ్చుననే వూహ కలిగివుంటుంది. అలా చీల్చటం ద్వారా ప్రకృతిలో నిక్షిప్తమైన అంశాలను గ్రహించాడు మానవుడు.

ఒక పదార్థంలో అంతర్లీనంగా వున్న సత్యాన్ని గ్రహించడం ప్రకృతి అవగాహనలో తొలిమెట్టు. వస్తువులకే కాదు మానవ సమాజాలను అర్థం చేసుకోవటానికి కూడా ఈ అధ్యయనం అవసరం.

మొదట కుటుంబాలుగా, తర్వాత సంబంధాలు కలుపుకున్న గణాలుగా, తెగలుగా, రాజ్యాలు దేశాలుగా మానవ సమాజాలు పరిణామం చెందుతాయి. ఈ అంచెలంచెల బృందాలు పిరమిడ్‌లాగ ప్రకృతి నిర్మాణ క్రమాన్ని

ప్రతిబింబిస్తాయి. న్యూక్లెయి-అణువులుగా, అణువులు-మాలెక్యూల్స్‌గా, మాలెక్యూల్-బేసెస్‌గా, తిరిగి అవి అమీనోఆసిడ్స్‌గా, తరవాత దశలో ప్రోటీన్స్‌గా మారుతాయని మనకు తెలుసు. సామాజిక పిరమిడ్‌కూ, ఈ పిరమిడ్‌కూ సారూప్యం స్పష్టమేగదా.

కాన్యన్‌డిచిలీ, సంస్కృతి దశల్లో ఒక మూలకణం వంటిది. పూబ్లో తెగవాళ్లు, క్రీ.శ. 1000 తర్వాత, గొప్ప నిర్మాణాలు చేపట్టడం యిందులోని ప్రధానాంశం. వీళ్ల, రాతి గృహసముదాయాలు, కొన్నిచోట్ల అయిదారంతస్తుల ఎత్తున్నాయి. మూడునాలుగెకరాల విస్తీర్ణంలో వీటి నిర్మాణం జరిగింది. ఒక్కొక్క భవనంలో నాలుగువందలకు పైగా గదులుండేవి.

రాళ్లతో గోడకడతాం. గోడలు-యిళ్లుగా, యిళ్లు - వీధులుగా, వీధులు-నగరాలుగా విస్తరిస్తాయి. నగరమంటే రాళ్లు. నగరమంటే ప్రజలు. కేవలం రాళ్లు లేదా ప్రజలవల్ల నగరనిర్మాణం జరగదు. జనపదం నగరంగా అభివృద్ధి చెందిన క్రమంలో కొత్త సామాజిక సంబంధాలు కూడా ఏర్పడ్డాయి. ఇది అర్థం చేసుకోవాలంటే, మనం ఆ విస్తృత వీధుల్లో తిరిగినట్టుగా వూహించుకోవాలి.

దక్షిణ అమెరికాలో, ఆండీస్ పర్వతాగ్రాన, ఎనిమిదివేల అడుగుల ఎత్తున వుంటుంది మాచూ-పిచూ. క్రీ.శ.1500 లోనో, అంతక్రాస్తముందో (కొలంబస్ వెస్ట్ ఇండీస్ మీద అడుగుపెట్టినప్పుడు) 'ఇంకా' తెగవాళ్లు దీన్ని నిర్మించారు. ఈ నగర నిర్మాణమే. వాళ్ల సంస్కృతి వైభవానికి పరాకాష్ఠ. 1532లో స్పానిష్ మూకలు, పెరూ మీద దాడి చేసినప్పుడు, మాచూ-పిచూ, యింకా యితర చిన్న నగరాలూ ఎందుకోగాని వాళ్ల కంటబడలేదు. నాలుగువందల ఏళ్ల తర్వాత, యేల్



విశ్వవిద్యాలయానికి చెందిన ఒక యువ ఆర్కియాలజిస్టు హిరాం బింగాం, 1911లో ఒక అద్భుత నగరాన్ని ఆధునిక లోకానికి పరిచయం చేశాడు. ఇప్పుడక్కడ, మనకు కనిపించేవి శిథిలాలే అయినప్పటికీ, అనేక తరాల (ప్రాచీన) నగర నిర్మాణ శాస్త్ర రహస్యాలకు నిలయాలవి.

వ్యవసాయ భూములూ, అదనపు సంపదా వుంటే తప్ప, నగరజీవనం సాధ్యంకాదు. 'ఇంకా' అక్కడ, యింటికప్పులమీద పంటలు పండించేవాళ్లు. బంగాళాదుంప (యిది పెరూకు స్థానిక వుత్పత్తి), మొక్కజొన్న కూడా విరివిగా సాగుచేశారు. ఆ తర్వాత, రాజవంశీకులకూ, సంపన్నులకూ 'కోకా' అనబడే మత్తుపదార్థం కూడా దొరికింది (కొకెయిన్‌కు ముడిసరుకు యిదే).

ఇళ్లకప్పుల మీద సాగునీటి కాలువలు ప్రవహించాయి. నీటిపారుదలను నియంత్రించటానికి ఒక కేంద్రీకృత ప్రభుత్వం వుండక తప్పదు. మెసపొటేమియా, ఈజిప్టులో కూడా నాగరికతా మూలాలు యిలాగే వున్నాయి. రోడ్లూ, వంతెనలూ కట్టిన తర్వాత నగరం దానంతటదే ఏర్పడుతుంది. 'ఇంకా'ల విషయంలో మనకు అర్థంకాని మరో విషయమేమంటే, అంత బరువైన శిలలను పైకెత్తి నివాసాలు నిర్మించుకున్నా, వాళ్లకు చక్రాలు తెలియవు. చక్రం తిరగాలంటే యిరుసు తప్పనిసరి. చిక్కుముడిలాంటి మరో అంశం- 'ఇంకా'లు నిరక్షరాస్యులు. అయినా, సంఖ్యాపరమైన సమాచారం బాగానే భద్రపరచుకున్నారు.



*(5వభాగం వచ్చే సంచికలో)*

## ముళ్ళపొద - పూలబాట

*24వ పుట తరువాయి...*

తెల్లవారి అదేబండి తీసుకొని మావారి మొదటి అత్తగారింటికి అక్కడ 4, 5 రోజులుండి వంగపల్లిలో రైలు ఎక్కి ఘనపురం స్టేషన్ చేరినాం. అక్కడి నుండి మా తాతగారి వూరు ముకుందాపురం చేరినాం. ఆ వూరిలో ఎలాంటి లొల్లులు లేవు. అక్కడ 15 రోజులుండి ఆంధ్రాకు చేరినాం.

రజాకార్ల లొల్లులప్పుడు ఆంధ్రకు వెళ్ళినప్పుడు బందరు రోడ్డు, పునాదిపాడులో వున్నాము. అక్కడికి దగ్గరలో కంకిపాడు అను మండలము వుండేది. సినిమాకు అక్కడికి వెళ్లేవాళ్లం. ఇంటి పక్కన సుబ్బమ్మ అనే ఒక పెద్దావిడ వుండేది. ఆమె కూతురు అరుణ అనే ఆమె నాకు స్నేహితురాలైనది. అక్కడి ఆంధ్రా యాసతో మాట్లాడేది. నేనుకూడ అట్లాగే మాట్లాడేదాన్ని. అట్లా నాకు యాసతోని మాట్లాడే అనుభవము వచ్చింది. వాళ్ల యింటికి చల్లకని వెళ్లేదాన్ని. అప్పుడు 2 కాణీలకు పెద్ద సరివెడు (తప్పెలా) చల్ల పోసెడివారు. పెద్దవాళ్లు యాసతో మాట్లాడలేక తెలంగాణా మాండలికంలో మాట్లాడితే అర్థం కాకపోయేది. పెద్దమ్మ వాళ్లక్కూడా తెచ్చేదాన్ని చల్ల. నీళ్లు తోడే బావికాడ గిలక ఉండేది కాదు. బావిలో రాతిస్తంభాలు అడ్డంగా ఉండేవి. అందులో దిగి నీళ్లుతోడే వాళ్ళము. దొడ్డికి వెళ్ళాలంటే బయలు జాగాకు వెళ్లే వాళ్లం. ఇద్దరం, ముగ్గురం కలిసి వెళ్లేవాళ్లము. పెద్దమ్మ వాళ్ల దగ్గర అప్పుడు డబ్బులు లేకుండెను. మా వారి దగ్గర అప్పు తీసుకొన్నారు. మా పెద్ద పెద్దమ్మ, పెద్ద అబ్బాయి, చిన్న పెద్దమ్మ అబ్బాయిలిద్దరు హిందీ టీచరులుగా పనిచేసినారు. అట్లా జరిగినవి ఆ రోజులు. మేము బెజవాడలో ఉండగా, గాంధీగారు చనిపోతే అస్థికలు తీసుకుని వచ్చినారు. 'కృష్ణా నదిలో కలపటానికి రథములో పెట్టుకొని ఒక పక్క నెహ్రూ, ఒకపక్క వల్లభాయ్‌పటేల్ మధ్య కలశంపెట్టుకొని కూర్చొన్నారు. అప్పుడు మేమందరము మేడమీద నుండి చూచినాము. ఆంధ్రకు వెళ్ళిన కొత్తలో బెజవాడలో కొన్నిరోజులుండి, ఖర్చులు ఎక్కువవుతున్నాయని, పల్లెలకు వెళితే బాగుంటుందని ఆలోచించి మావారు, అన్నయ్యలిద్దరూ వెళ్లి వూర్లు అన్ని వెతికి పునాదిపాడు చూచి వచ్చినారు. ఇల్లుకూడ పెద్దది. రెండు, మూడుకుటుంబాలకు సరిపోయేంతది చూసుకొని వచ్చినారు. అట్లా ఆంధ్రలో 1 సం॥పాటు వుండి స్వాతంత్ర్యము వచ్చిందని జనం అనుకుంటుండగా (పోలీస్ యాక్షన్ 1948) పేపర్లో చదివి తిరిగి జనగామకు చేరుకున్నాం.

అప్పుడు మా వారు మా అమ్మను, తమ్ములను తీసుకుని వచ్చి వారికి గది ఏర్పాటు చేసినారు. ఒక టీచరుకు వంట చేయడానికి మంగమ్మను ఏర్పాటు చేసినాము. రవి అనే అబ్బాయి కూడా భోజనంచేసి పెట్టడానికి కుదిర్చినారు. ఒక్కొక్కరు 30 రూ॥లు చొప్పున ఇచ్చేవారు. బట్టలు కూడా కుట్టి జీవితం వెళ్లబుచ్చేది అమ్మ. అయితే ముకుందాపురంలో వున్నప్పుడే తాత మిషన్‌కొని దర్జీతో కుట్టుపని నేర్పించారు అమ్మకు. జనగామకు వచ్చాక బట్టలు కుట్టుకునేది. కాని అంతలో మావారికి ఆలేరు ట్రాన్సఫర్ అయ్యింది. ఇంకొకటి ఏమంటే జనగామలో 5వ తరగతి వరకే ప్రభుత్వ పాఠశాల వుండేది. 8వ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాల వుండేది కాని ఎక్కువ ఫీజుండేది. అందువల్ల భోనగిరిలో హైస్కూలు వరకు ప్రభుత్వ పాఠశాల వుండడంతో పిల్లలను, అమ్మను తీసుకొచ్చి భోనగిరిలో ఒక పెద్ద భవంతి అద్దెకు తీసుకొని అందులో మా అత్తగారు, మా ఇద్దరబ్బాయిలకు (సవతి కొడుకులు) కూడా ఏర్పాటు చేసినాం. మేము ఆలేరు మండలములో వుండేవాళ్ళం. 5, 6 సం॥లలో వేణుకు, మాధవ్‌కు హెచ్.ఎస్.సి. పూర్తి అయ్యింది. వేణుకు వరంగల్‌లో ఎల్.సి.ఇ.లో (ఇంజనీరింగు) సీటు వచ్చింది. మాధవ్ కూడా ఎం.బి.బి.యస్.లో సీటు వచ్చింది. స్కాలర్‌షిప్ కూడా వచ్చేది.

చెల్లయ్య మంగమ్మ కోడలు భర్త చనిపోయాక ఆయనకు వచ్చే డబ్బు దొంగ సంతకాలు చేసి తీసుకున్నాడు. ఇన్సూరెన్సు డబ్బు కూడా ఒక విధవరాలు సంతకం పెట్టించి కోడలుగా చూపించి డబ్బు తీసుకున్నాడు. మంగమ్మ పెద్దబిడ్డపేరు మీద ప్రీమియం కట్టినవి (పెళ్లికోసం) అవి కూడా తీసుకున్నాడు. వీటన్నిటి విషయాల మీద ధర్మయ్యగారికి చెల్లయ్యగారికి గొడవలు జరిగినవి. అందుకని రాకపోకలు ఆగిపోయినవి. అప్పటికే ధర్మయ్యగారి ఆస్తి హరించుకొని పోవటం జరిగింది. దొవ్వాన పైసలు శిస్తుకట్టలేక అవస్థ పడుతున్న గొల్లవాళ్లకు రెండు ఎకరాల భూమిని దానం ఇచ్చాడు. అందులో మేకలు మేపుకున్నందుకు ధర్మయ్యకు సంవత్సరానికి ఒక మేకను అమ్మి ఇచ్చేవారు. రైతులకు అన్నదానాలు చేసేవారు. ధర్మయ్యగారు సవతి అన్న అప్పయ్యగారు, ఆయనకు ముగ్గురు కొడుకులు వెంకట్, పాండు, తిరుమల్ ఇద్దరు ఆడ పిల్లలు. వెంకటమ్మ, తాయమ్మ, కొడుకులు దుర్మార్గులై ఉమ్మడి వ్యవసాయాన్ని ధర్మయ్య భూమిని నాశనం చేశారు. ధర్మయ్య సహాయంచేసిన రైతులందరూ నిస్సహాయ స్థితిలో వుంటే పంట ధాన్యమిచ్చి ఆదుకున్నారు. అప్పన్న కూతుళ్లకు పెండ్లిళ్లు, వాళ్ల

కాన్పులు చేసినాడు. వాళ్లను పుట్టింటికి తీసుకొని వచ్చి చీరె, సారె ఇచ్చి పంపించేవాడు. కార్యక్రమాలన్నీ తనే దగ్గరుండి చేయించెడివారు. ధర్మయ్య ఏ పని చేసినా తనకు తాను ధర్మం తప్పకుండా వుండాలని భావించేవాడు.

ఇక నా విషయానికి వస్తే మావారు చాలా మంచివారు. మా పెద్ద అబ్బాయికి 20 సం॥లప్పుడే టి.బి. వచ్చి ఆరు నెలల్లో చనిపోయినాడు. ఆయనకు తండ్రి మళ్లీ పెళ్లి చేసుకోవడం ఇష్టంలేదు. అందుకని ఏదో విధంగా ఇంట్లో గొడవపెట్టుకునేవాడు. ఇతనికి చిన్నతనం నుండి ఆరోగ్యం సరిగా ఉండేదికాదు. మండీ (పుండులాంటివి) అయ్యేది. ఒకసారి కంటి కొలుకుల్లో అయితే హైదరాబాదుకు తీసికెళ్ళినారు. తర్వాత రెండు మూడుసార్లు అలాగే మళ్లీ మళ్లీ వచ్చేవి. ఒకసారి ముకుందాపురం దగ్గర జఫర్‌గడ్డ దగ్గరికి తీసుకుని వచ్చారు. మా తాత బాగు చేయించి పంపించినాడు. మా అత్తగారు, మా అమ్మపట్టుకొని వున్నారు. టి.బి. ఎక్కువై హైదరాబాదులో ఎర్రగడ్డ హాస్పిటల్‌లో చాలా డబ్బు ఖర్చు చేసినారు. అయినా బతకలేదు. ఇక రెండవ సవతికొడుకు హెచ్.ఎస్.సి. పూర్తిచేసి టీచరుగా స్థిరపడినాడు. అప్పటికే మేనపిల్ల పెళ్లికి ఉండెను. మా అత్తగారు వాళ్లతో మాట్లాడి మాకు కబురు పంపినది. అంత తొందరగా పెండ్లి చేసుకొనుటకు ఇష్టం లేకుండెను. అయినా తప్పలేదు. పెండ్లి చేసినాము అయినవాళ్లని. చాలా తగాదాలు పెట్టినారు. అప్పటి నుండి నాకు కష్టాలు మొదలైనాయి. కూర్మయ్యగారి కొడుకు బిడ్డ ఆమె. ప్రతిదీ వాళ్ళ ప్రమేయం వుండేది. మావారు మెతకమనిషి. ఏమీ గట్టిగా మాట్లాడే వారు కాదు. మంచి బట్టలు కట్టనీయలేదని, సరిగా వుండనీయలేదని ప్రతి విషయంలో కలగచేసుకొని ఇంట్లో అందరం కలిసి పనిచేసుకునేది. ఏదైనా పనిచెప్తే నన్ను రాచి రంపాన పెడ్తున్నట్లు పితూరీలు వెళ్ళిపోయేవి. ఏడ్వని రోజు లేదు. జీవితం అంటే భరించరానిది అయ్యింది.అయినా ధైర్యంగా ఎదుర్కొన్నాను. మా కోడలు తండ్రి ఏడు చెరువుల నీళ్లు తాపిస్త అని దుర్భాషలు ఆడినాడు. అప్పటికే నాకు ఆరుగురు ఆడపిల్లలు. ఒక మగ పిల్లవాడు. నా పిల్లలు చాలా చక్కగా వుండేవారు. పిల్లలను చూసి వోర్చేవారు కాదు. చదువులు చెప్పించవద్దని ప్రతిదీ ఇబ్బంది పెట్టేవారు. చాలా చాలా కష్టాలు పడ్డా. పెద్దమ్మాయి హెచ్.ఎస్.సి. ఫస్టున పాసయ్యింది. పిల్లలు చక్కగా చదవటం చక్కగా వుండటం వల్ల సంబంధాలు మంచిగా వచ్చినాయి. పెద్దమ్మాయికి ఒక ఇంజనీరుకిచ్చి తొందరగా పెళ్లి చేసినాము. యం.బి.బి.యస్. చదువుతానంటే స్కూలు టీచర్లంతా వచ్చి ఒప్పించారు. పెళ్లి చేసాం. మగపెళ్లి వాళ్లు, మంచి సంబంధమని మా అత్తగారు, పెళ్లి చేయాలని పట్టుపట్టితే చేసాం. రెండవ అమ్మాయి కూడ ఇంటర్ చదువుకుంటుండగానే సంబంధం వచ్చింది. బ్యాంకులో ఉద్యోగం. డబ్బు ఖర్చు పెండ్లి చేస్తున్నారని పెద్ద రాద్ధాంతం చేసినారు (ఉమ్మడి ఆస్తి తరిగిపోతుందని వాళ్ల బాధ) పెళ్లి కొడుకు కట్నం వద్దని అన్నా, అతి తక్కువ ఖర్చు పెట్టి చేసినా వాళ్ళు చేసే ఆగడాలు ఆగలేదు. తన అల్లుడికి భూమి పంపకాలు కావాలని పెద్ద మనుషులను తీసుకుని వచ్చి తగాదా పెట్టినారు. మా కోడలి తండ్రి వైపు వాళ్లు. కోడలు కాపురానికి వచ్చినప్పటి నుండి కష్టాలు మొదలయ్యాయి. ఏ విషయంలోనైనా పెత్తనం చలాయిస్తూ నన్ను చిన్న చూపుతో సూటి పోటీ మాటలతో మనస్సు బాధ పెట్టేది. పిల్లలను చూస్తే సహించేదికాదు. కొద్దిరోజులలోనే వేరే కాపురం పెట్టింది. నాకు దిన దినగండం అయ్యింది. ఆడ పిల్లలను చదివించడానికి వీల్లేదని గొడవలు చేసేవారు. వాళ్లకు పెళ్లిళ్లు చేస్తే డబ్బు ఖర్చు అవుతున్నదని ఎవరికి కట్నాలివ్వకపోయినా పెళ్లిళ్లకు కూడా ఖర్చు పెట్టడానికి వాళ్ల ప్రమేయాలతో తగాదాలు పెట్టేవారు. ఒక్కో పెళ్లికి కొంత కొంత భూమి అమ్మి పెళ్లిళ్ళు చేసినాం. పెద్ద కొడుకుగా వాడు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అంతా మాకున్నంతలో సర్దుకునేవాళ్లం మాతో వేరుపడి వేరు కాపురం పెట్టినప్పుడు బంగారం, ఇల్లు, 10 ఎకరాల పొలం పంచి ఇచ్చినాము. అయినా ఊళ్లోవాళ్లకు అందరికీ మా మీద వ్యతిరేకంగా చెప్పి చాలా బదనాం చేసినాడు. మనసు బాధపడుతుంది. ఆడపిల్లల పెళ్లిళ్లకు రాలేదు. అయినప్పటికీ ఓర్చుకున్నాం.

ఒకసారి మా పెద్దమ్మాయి పుట్టి ఎనిమిది నెలలప్పుడు మా వారికి మహబూబ్‌నగర్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యింది. అంతదూరం పోవటం ఇష్టంలేక మావారు సెలవుపెట్టి రామన్న పేటలో ఒక ఇల్లు తీసుకుని ట్రాన్స్‌ఫర్ కొరకు ప్రయత్నం చేస్తున్నారు. అప్పుడు కూర్మయ్యగారు "కాసర ఫారాలని" వచ్చినవి. అందులో ఇద్దరి అబ్బాయిల పేర్లమీద అంటే రంగడు, కిషన్ పేర్ల మీద 50 ఎకరాల భూమిని పెట్టించినాడు. పట్వారికి చెప్పి రాయించినాడు. కృష్ణప్రసాదుకు తెలియకుండా రాయించుకున్నాడు. అయితే పట్వారి గారు కూర్మయ్యగారికి బంధువు. కృష్ణప్రసాదు తల్లికి చిన్నాయన కొడుకు కూడా అందుకని పట్వారిగారు కృష్ణప్రసాదు గారికి ఒక ఉత్తరం

ద్వారా తెలియపరచినారు ఇట్లా కాసరఫారాల్లో పేర్లు (కొడుకుల) పెట్టినట్లు. వెంటనే కృష్ణప్రసాదు ఊరికి వెళ్లి ఆపారట. చించి వేరే ఫారాలు పట్వారికి రాయించి వచ్చినారు. అట్లా నామీద దాడులు జరిగేవి. కూర్మయ్యగారు కడుపునిండా విషం నింపుకొని నన్ను 7 సం॥ పిల్లను, 30 సంవత్సరాల అతనికిచ్చి పెళ్ళి చేసినాడు. ఊరిలో దొరలకు, రైతులకు, బంధువులకు అందరికీ అతని గురించి తెలుసును. అందుకనే రజాకార్ల అల్లర్లప్పుడు కమ్యూనిస్టులు అతనిని చంపుతామని వచ్చినారు. అప్పుడు ఒక బంధువు పొలానికి కాలినడకన రాత్రి వెళ్లి చెరువుతూములో కూర్చుండి తెల్లవారి ముకుందాపురం చేరుకున్నాడు. నా జీవితం అట్లా ముళ్లపొదల మాటున గడిచినది. నా పిల్లలకు మంచి సంబంధాలు వచ్చినవి. తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లు చేసినాం. అయినా వారికి కళ్లమంటగా ఉండేది. దానితో మా సవతి కొడుకు లేనిపోని మాటలు అనేవాడు. "ఈ పీతిరి తట్టలు నేనెత్తుకోను" అని చెప్పమని పంపించారు అత్తగారువైపు వాళ్లు. అమాయ కత్వంతో ఆ మాటలువిని మమ్ములను ఏదిపడితే అదే మాట్లాడినాడు. తర్వాత తర్వాత పశ్చాత్తపడ్డాడు.

నాకు 20 సంవత్సరాలప్పుడు ఆలేరులో వున్నాం. అది మండలం. అప్పుడు మా వారికి వంటవండి పెట్టుటకు ఒక వంటస్వామి వుండేవాడు. మా వారితో 8 గంటల బడిలో దొరాలకు పోయేవాళ్లు. బండి మనిషి, వంటతను, మావారు పల్లెటూర్లకు వెళ్లి అక్కడ రెవెన్యూ వసూలు చేసుకొని, వంట చేసుకుని తిని రాత్రికి వచ్చేవాళ్లు. అప్పుడు పల్లెలకు బస్సులు లేకుండెను. అట్లా అతను లేనప్పుడు, నేను మడి కట్టుకుని బావి దగ్గరకు నీళ్ళకు వెళ్లేదాన్ని. కంపౌండు (లోవాకిలి) లోపల చాలా ఇళ్లు అద్దెకు వుండేవి. ఆ ఇళ్లలోని వాళ్లు నన్ను చూసి "ఆ పెద్దాయన నీకు మామ అవుతారా? నాన్నగారా?" అని అడిగే వాళ్లు. నేను సమాధానం ఇవ్వకుంటే గుచ్చిగుచ్చి అడిగేవాళ్లు. నేను "మా వారని" చెప్పేదాన్ని. నాకు చిన్నప్పటి నుండి అబద్ధం చెప్పడం అలవాటులేదు. ఏదికాని ధైర్యంగా చెప్పేదాన్ని. కాని ఇంటికి వచ్చాక చాలా ఏడ్చేదాన్ని. నా స్నేహితురాలు మా మేనత్త కూతురు సుగుణతో ఏ విషయమైనా చెప్పుకునేదాన్ని. పెళ్లైన కొత్తలో ఏడిపించేది. కాని ఇద్దరం మంచి స్నేహితురాళ్ళం. పెంచుకున్న అమ్మ దగ్గర ముకుందాపురంలో పెరిగింది. అందుకని మా ఇద్దరికి స్నేహం, విడదీయరాని బంధం. ఇప్పటికీ కలుసుకుంటాం. చిన్నప్పుడు ఒక కంచంలో అన్నం తినేవాళ్లం. ఇద్దరం ఒకే మంచంలో పడుకునే వాళ్లం. కథలు చెప్పుకునే వాళ్లం. కథలు ఎక్కువగా నేనే చెప్పేదాన్ని. దానికి కథలు వచ్చేవి కావు కాని కొద్దిగా పెద్దగా అయినంక హన్మకొండలో చదువుకున్నది. సెలవుల్లో ముకుందాపురం వచ్చినప్పుడు ఇంగ్లీషు చెప్పేది నాకు. అది సెలవుల్లో వున్నన్ని రోజులు వాళ్ల ఇంట్లో వుండేదాన్ని. పెళ్లైనంక కూడా నల్లగొండలో మా ఇంటికి దగ్గరలో వాళ్లు కూడా వుండేది. వాళ్లు, మేము తరచు కలుస్తూ వుండేవాళ్లం. పుట్టింటి వాళ్లు పండగలకు తీసుకెళ్లకపోయినా నా స్నేహితురాలిని ఎక్కడున్నా పిలిపించుకునే వాళ్లం, సకినాలు, గరిజెలు (కజ్జికాయలు) చేసి పెట్టేది నాకు. నేను చిన్నప్పటి నుండి అలాంటివి నేర్చుకున్నాను. మా అత్తగారికి మడి ఆచారము కదా పాలు జల్లి వేయించి పెట్టేది మాకు. మా అత్త చిత్రపోయేది సకినా-లు, గరిజెలు చేయటం.

నాకు చాలా బాధ అయ్యింది. 'పంటంతా వాళ్లు తినడమేమిటి?" అని. ఒకరోజు రకం కొరకు (శిస్తు) జీతగాడు వచ్చాడు. అత్తగారి ముందర మా వారితోని "వ్యవసాయం మీకు తెలుసుకదా ఒక జీతగాడిని పెట్టుకొని మనమే స్వయంగా చేయించుకుంటే బాగుంటుంది కదా" అని అన్నాను. దానికి మా అత్తగారు "అంతధైర్యం వుంటె బాగుండె ఇట్లా ఎందుకు నష్టపోతాం" అన్నది. తర్వాత మావారు ఊరికి వెళ్లి "మా వ్యవసాయం మేము చేయించుకుంటామని" సొంతంగా వ్యవసాయం చేసినాడు (చేయించినాడు). వడ్లు, మిరప, జొన్న, శనగలు, చింతపండు, ధనియాలు మొ॥ పంటలన్నీ ఇంటికి వచ్చేవి. అట్లా కృష్ణప్రసాదు ఉన్నత స్థితికి వచ్చి పేరు సంపాదించుకున్నారు. మొదటి భార్య కొడుకు కిషన్ ఉండెను. అతనికి కూర్మయ్యగారి కొడుకు కూతురిని ఇచ్చి పెళ్లి చేశాడు. అంతా ఆయన ఇష్టంగానే జరిగింది. ఆ అమ్మాయి మాకు ముందు నుండి తెలుసు. చాలా గడుసు స్వభావం గలది. అందుకని మా అందరికి ఇష్టం లేదు. అయినా తప్పలేదు. అమ్మాయికి 15 తులాల బంగారం పెట్టాం. పట్టుచీరలు, వెండి పట్టీలు పెట్టి చాలా బాగా చేశాం. అమ్మాయి కాపురానికి వచ్చినప్పటినుండి నాకు కష్టాలు మొదలైనాయి. అంతా పెత్తనం తను చేస్తూ నన్ను పనిమనిషిగా చూస్తుండేది. అప్పటికి మా అత్తగారు ఉన్నారు. 'అదేమిటే అది పెద్దది ఉండగానే నువు ఇట్లా నడుచుట ఏమీ బాగాలేదు అని గట్టిగా అన్నది. దానికి సమాధానంగా కోడలు తల్లి గారింటికి వెళ్లాక తనకు ఇద్దరు అత్తలు వున్నారని చెప్పినది. అట్లా ఏదో ఒక గొడవ చేసేది. అందుకని బీబీ నగరంలో

కాపురం పెట్టారు. పండుగలకు మాత్రం వస్తుండేవారు. తర్వాత మా ఇద్దరమ్మాయిల పెండ్లీలు అయినవి. ఎవరికీ కట్నం ఇవ్వలేదు. పిల్లలను చదివించాను. అప్పటి ఎవరు ఎక్కువ చదువలేదు బంధువుల్లో. పిల్లలకు కట్నాలు ఇచ్చి పెళ్లి చెయ్యలేదు. అయినా సంప్రదాయికంగా, చదువు, అందం వుండి ఆడపిల్లలందరికీ పెళ్లిళ్లు అవటంతో మా కోడలు తరపున వాళ్లకు కన్నుకుట్టింది. నాకు ఏమి మిగుల్తుంది? అని ఆస్తి ఇవ్వమని గొడవలు పెట్టి, ఏమైనా ఇస్తేనే ఇంటికి వస్తానని బెదిరింపులు మొదలు పెట్టారు.

మా నాన్నగారి తెలివి తేటలు, అమ్మగారి మంచితనం మా తాతగారి న్యాయం, ధర్మం, దానగుణం. ఇవన్నీ అపురూప మూలధనాలు నాకు. అంతకన్నా మాకు ఇంకేమికావాలి? ఎంతోమంది ఆస్తులు సంపాదించినా నిలుపుకోలేని వాళ్లు నాకు తెలుసు. కష్టాలు అందరికీ వస్తాయి. కాని నాకు వాళ్ల మాటల తూటాలు చాలా కష్టంగా వుండేవి. నా తమ్ముల ఆదరణ లేకపోతే ఏమయ్యేదాన్నో తల్చుకుంటే భయం వేస్తుంది.

నేను పడ్డ కష్టాలు నా పిల్లలు పడకూడదని వాళ్లను బాగా చదివించి పెళ్లిళ్లు చేశాను. డిగ్రీలు చదివితే ఉద్యోగాలు వస్తాయని తెలిసి అంతవరకు చదివించాను. కాని, ఉద్యోగాలు చేయనియ్యలేదు. ఏమి నిందలు వచ్చునో, ఎవరు ఏమి అందురో అని నాకు భయం. తండ్రి పెద్ద వయస్సున్న వారు. ఎప్పుడన్నా కష్టాలు వస్తే సదువుకొని వుంటే మంచిదని మా వాళ్లలో నేనే పట్టుపట్టి చదివించినదాన్ని.

వయస్సులో పెద్దాయనను చేసుకున్నాను అనే ఆలోచనను మనసులో ఏ పనిచేసినా గుర్తుపెట్టుకొని ముందు చూపుతో ఆలోచించి చేసేదాన్ని. చిన్న పిల్లలాగా ఆటగోలు తనంతో వుండేదాన్ని కాదు. చిన్నప్పుడే 5, 6 సం॥ల అప్పుడు స్కూల్లో అహల్య టీచరు పిల్లల బాధ్యత అప్పగిస్తే ఎంతో శ్రద్ధతో చేసేదాన్నని మెచ్చుకొనేది. నా పిల్లలు మంచి స్థితిలో వుండి చల్లగా కాపురాలు చేస్తున్నారు. వాళ్ల పిల్లలు కూడ ఉన్నత చదువులు చదివి డాక్టర్లు, ఇంజనీర్లు చదివి, విదేశాలకు వెళ్లారు. నాకు చాలా ఆనందంగా వుంది.

పెద్దవాళ్లందరు అంటారు నీ తెలివితనంలో సంసారాన్ని తీర్చిదిద్దుకున్నావని" నన్ను ముళ్ళపొదలో వేస్తే నేను పూల బాటగా చేసుకున్నాని అనుకుంటాను. ఆ దైవకృపవల్ల చేయగలిగాను. మి




మిసిమి మాసపత్రిక

చందాదారులుగా చేర్పించండి

**బహుమతి**

పొందండి!

**మీ** ఊరు, మీరు చదివిన బడి, మీరు పట్టభద్రులయిన కళాశాల – ఇవన్నీ మీకు అపురూపమైనవే కదా. మీకు ప్రియమైన వారు, స్నేహితులు – మీకు ఎంతో ముఖ్యం కదా. వీరందరికీ మీరు **మిసిమి** ని బహుమానంగా నెల నెలా పంపవచ్చు. మీరూ ఒక బహుమతిని పొందవచ్చు. మీరు కోరిన గ్రంథాలయానికి, లేదా మీరు చెప్పిన స్నేహితుల కోసం **మిసిమి**కి చందా **₹200** పంపండి (వారి పూర్తి చిరునామాతో). ప్రక్కన వున్న పుస్తకాలలో మీకు కావలసిన పుస్తకాన్ని ఎంపికచేసుకోండి. దాన్ని మీకు బహుమతిగా పంపిస్తాం. మీరు ఇచ్చిన చిరునామాకు నెల నెలా **మిసిమి** పత్రికను పంపిస్తాం. ప్రతినెలా మీరు వారిని పలకరించినట్లే – మంచి సారస్వతంతో...

**ఈ క్రింది పుస్తకాలలో మీకు కావలసిన పుస్తకాన్ని ఎంచుకోండి**

| | | ₹ |
|---|---|---|
| 1. | వేమన - *నార్ల వెంకటేశ్వరరావు* | 50.00 |
| 2. | VEMANA - *V.R. Narla* | 50.00 |
| 3. | VEMANA - Through Western Eyes - *V.R. Narla* | 50.00 |
| 4. | THE FIRST POETICAL READER (Walter Joyes and N.C. Sashacharloo) | 50.00 |
| 5. | వేమన ఉపదేశామృతం – *ఎస్.ఎమ్. సుభాని* | 25.00 |
| 6. | జాతక కథలు – *శివశంకర స్వామి* | 60.00 |
| 7. | తెలుగా, ఆంధ్రమా? – వాగరి | 40.00 |
| 8. | అమాహ (కథలు) వి. అశ్వినీకుమార్ | 60.00 |
| 9. | అంతర్వీక్షణం (వ్యాసాలు) " " | 60.00 |
| 10. | నాలో నేను (కవితలు) " " | 60.00 |

**మీ చందా మిసిమి పేర ఈ క్రింది చిరునామాకు పంపండి**

మిసిమి మాసపత్రిక

**Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads,
Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536
E-mail : misimi_monthly@yahoo.in
Visit us at : www.misimi-monthly.com

# చదవండి...




✦ **మూడు పుస్తకాలు :** మూడు పుస్తకాలుగా వచ్చిన ముకుంద రామారావు కవిత్వ సంపుటలు. ఇందులో 'అదే ఆకాశం' అన్న పుస్తకంలో ప్రపంచ వ్యాప్తంగా 23 దేశాల కవుల కవితలు అనుసరణలున్నాయి. ఇందులో రచయిత తనకి నచ్చినవి అక్కడక్కడా, తనకి నచ్చని కవితలను కూడా అనువాదం చేశారు. ఇది ఎక్కువగా హైకూ రచనలను పోలి ఉన్నవి. మరో మజిలీకు ముందులో చక్కటి కవిత్వాలున్నాయి. ప్రకృతిని ప్రేమించగలిగితేనే నిన్ను నీవు ప్రేమించుకోగలవని చెబుతాడు రచయిత. ప్రకృతి రమణీయకతను మానవ సంవేదనలలోని తాత్విక చింతనను తన కవిత్వంలో చక్కగా, చిక్కగా ఇమిడ్చి చూపాడు రచయిత. ఈ పుస్తకం నిలువటద్దంలా నిలువు ఫార్మాట్‌లో ప్రచురించారు. దానికి శిశిర్ సహానా వేసిన అర్థవంతమయిన చిత్రం అందంగా అమరింది. ఎంతో హృద్యంగా గుండెలపై వేసిన మృదుస్పర్శలాంటి కవితలు, ఆత్మానుగతమైన ఒక అన్వేషణ వీరి రచనలలోని కథా వస్తువు. **(ప్రతులకు : జూలూరు గౌరీశంకర్, జర్నలిస్టు, సంపాదకుడు, 1-8-702/33/20ఎ, పద్మాకాలనీ, నల్లకుంట, హైదరాబాద్-44)**




✦ **వల్లంపాటి కథలు :** ఉత్తమ సాహిత్య విమర్శకునిగా తెలుగులో ప్రామాణిక రచనలు చేసిన వల్లంపాటి వెంకట సుబ్బయ్యగారు 1958వ సంవత్సరం నుండి, 1998 సంవత్సరము వరకూ వ్రాసిన లభ్యమైన 35 కథలను సేకరించి చేసిన ప్రచురణ ఇది. ఎక్కువ కథలకు దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సంఘంలో ఏర్పడ్డ సామాజిక నైతిక పతనం ఇతివృత్తం. 'రానున్న శిశిరం' అన్న కథతో పాటు దాని నేపథ్యాన్ని గురించికూడా రచయిత చెప్పారు. **(ప్రతులకు : వల్లంపాటి ప్రసాద్, 9703255889)**




✦ **చందమామ రావే:** రచన డాక్టర్ పత్తిపాక మోహన్. పేరునుబట్టి తెలుసుకోవచ్చును ఇది బాల సాహిత్యమని. ఇవన్నీ జనవాడుకలో నుంచి సేకరించినవికాక, మోహన్‌గారు రచించినవి. తెలంగాణా ప్రాంతంనుండి బాలసాహిత్యం అంతగా రాలేదనే అపప్రదను తొలగించిన రచన. కొల్లోజు వేసిన రేఖా చిత్రాలు పాటలకు నిండుతనం చేకూర్చాయి. పాటలన్నీ పిల్లలలో సదాశయాలను నెలకొల్పేవే. రచన ఎంతో సరళంగా పిల్లలను దృష్టిలో పెట్టుకొని పాడుటకు వీలుగా సాగింది. **(ప్రతులకు : సెల్ : 9394449008)**

✦ **మిణుగురులు** : విశ్రాంతి ఉపాధ్యాయులు పొడగట్లపల్లి రావులపాలెం (తూ.గో. జిల్లా) నివాసయిన బండి ప్రసాద్‌రావుగారి మినీ కవితలు. 'నానీలు కావు నావి, సమాజపు బాణీలు" అని రచయితే చెప్పుకున్నారు. 'మనసు కాలుష్యం, మానవత్వాన్ని చంపుతుంద'ని వాపోతూ, సత్‌సమాజాన్ని చూసి సంబరపడాలనే ఆశతో కలంపట్టిన రచయిత స్వగతాలను మనము స్వాగతిద్దాం. **(ప్రతులకు : బండి ప్రసాదరావు, స్కూల్ అసిస్టెంట్ (రిటైర్డ్), పొడగట్లపల్లి రావులపాలెం – 533 236)**




✦ **బాలగేయాలు** : సంకలనకర్త డా॥ కోడూరు ప్రభాకరరెడ్డి. ఇప్పటికే ప్రజలలో నాటుకుపోయిన అనేక (234) బాలగేయాల సంపుటి ఇది. గేయాలకు అర్థాలేకాదు, కొన్నిచోట్ల నేపథ్యాన్ని కూడా వివరించారు. పసివాళ్ళ ప్రపంచంలోని పరమాత్మకంగా ప్రవేశించే ప్రమోదరాగాలు. ఐహిక జ్ఞానంతో బాటుగా ఆటపాటల సరదాలతోపాటు చిన్నారులకు దేశభక్తి, దైవభక్తి, నైతిక విలువలను కలిగించే పాటలున్నాయి. మొగపిల్లలు ఆడుకునే చెడుగుడు, గిల్లిదండనుంచి, ఆడపిల్లలు ఆడుకునే తొక్కుడుబిళ్ళా, దూదుంపుల్ల, గుడుగుడు గుంచం లాంటి ఆటపాటలను పరిచయం చేస్తూ, విశ్లేషణాత్మకమైన వాఖ్యానాలను జోడించారు – శిశు వైద్యనిపుణులైన కోడూరు వారు. ఇది చిరంజీవులకు ఆవశ్య పఠనీయం. పెద్దలకిదొక జ్ఞాపకాలపందిరి. పెద్ద బాలశిక్షలానే అందరిళ్ళల్లోనూ ఉండదగిన పుస్తకం. ఈ పుస్తకానికి అందమైన ముఖచిత్రం అందించిన (బహుశ బాలిక కావచ్చు) చిత్రకారుని పేరెత్తకపోవడం మాత్రము శోచనీయం. **(ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్, నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు వారిని సంప్రదించవచ్చు.)**




**✦ భారతీయ తాత్త్విక సమాలోచనము :** రచయిత అందరికీ సుపరిచితులయిన వేదాంతం లక్ష్మీ ప్రసాదరావుగారు (ఫోన్ : 040-23343782). వేదాంత ఉపనిషత్తులు, వైదిక, అవైదిక దర్శనాలు, భవద్గీతలపై సాగిన నిష్పక్షపాత సమాలోచన. ఏ సిద్ధాంతాన్ని అతిగా పొగడటంగాని, తెగడటంగాని చేయలేదు. వీలయినంత వరకు వాటి స్వరూప స్వభావాలను యథాతథంగా మనముందుంచారు. "వేదాంత గ్రంథాల పఠనం మనల్ని రక్షించదు. ఆధ్యాత్మిక చింతన మన అంతరాత్మను కదలించి, చైతన్యవంతం చేయగలిగినపుడే జీవితాలకు పరమార్థముంటుందం"టారు రచయిత.

**✦ పెళ్లి ఎందుకు? :** వేదాంతం లక్ష్మీ ప్రసాదరావుగారి రచన. ఇందులో అసలు వివాహ వ్యవస్థ ఎప్పుడు మొదలయింది? అది ఎంతవరకు సంఘానికి అవసరం? ఎన్ని రూపాంతరాలను పొందింది? ఇతర దేశాలలో, జాతులలో ఈ వ్యవస్థ ఎలా కొనసాగుతుంది? లాంటి విషయాలను అందరికీ అర్థమయ్యేలా ప్రశ్నలు, సమాధానాల రీతిలో వివరించబడ్డాయి. సెక్స్‌లో స్వేచ్ఛ, వివాహానంతర సంస్కారం లాంటి విషయాలు కూలంకషంగా చర్చించబడ్డాయి. వివాహమంత్రాలు, వాటి అర్థాలు, వివరణ రెండవ భాగంలో ఇవ్వబడ్డది. వివాహమంత్రాల గురించి తెలుసుకోగోరేవారు తప్పక చదవవలసిన పుస్తకమిది.




**✦ నరహంతలు - ధరాధిపతులై :** కొలంబస్ వారి నేలపై కాలుమోపిన దగ్గర్నుంచీ - నాలుగు శతాబ్దాల చరిత్రలో 'అమెరికా' అనే విశాల ఖండంలోని ఆదిమజాతి తెగలన్నీ (వీరినే రెడ్ ఇండియన్ అని, నేటివ్ ఇండియన్ అనే పిలిచారు) ఏ విధంగా తెగనరకబడ్డాయి వారి అమాయకత్వాన్ని ఆసరాగా వారి జన్మభూమిని, ప్రకృతి వనరులను సంస్కృతిని - చివరికి వారి జాతిని ఎన్ని రకాలుగా ఛిద్రం చేశారు ఎవరు? ఐరోపాజాతులన్నీ, ముఖ్యంగా - ఆంగ్లేయులు, స్పానిష్ వారు, ఫ్రెంచివారు కూడా) ఈ జరిగిపోయిన చరిత్రను, ఈ నెత్తురు ఎండిపోయిన పుటలను ఎంతో శ్రమకోర్చి డీ అలెగ్జాండర్ బ్రౌన్ మహాశయుడు "బరీ మై హార్ట్ విత్ 'వూండెడ్ నీ' " చరిత్రకాని చరిత్రలు ఒక పుస్తకంగా సంకలించారు. ఇది సామాన్యమైన కార్యంకాదు. అమెరికా ఖండంలోని జాతులన్నింటి లిస్ట్ ఎక్కుడా లేదు. కాని దొరికిన కొసలు పట్టుకుని అన్ని దెసలకూ ప్రయాణించి ఎన్నో గ్రంథాల, పురావస్తు ఆలయాలు ఆనవాళ్లతో ఈ చరిత్ర రాశారంటే - అది ఆయన నిశ్చయం - నిబద్ధతే. ఇప్పుడు అమెరికన్ పౌరులు అపరాధ భావంతో తలవంచుకుని బ్రతుకుతున్నారంటే దానికి కారణం ఇటువంటి గ్రంథమే కావాలి. ('ఏడు తరాలు' సందర్భం వేరు) ఈ గ్రంథాన్ని స్వేచ్ఛానువాదం చేసిన వారు ముక్తవరం పార్థసారథి. అన్నట్లు ఏదో సరదాగా చదివే పుస్తకం కాదు. పుటలు తిరుగుతుంటే రక్తం మరుగుతుంటుంది. మనకు సంబంధం లేదని అనుకోకుండా దారుణ మారణకాండకు గురైన అనేక జాతుల నాయకులతో, వారి వీరత్వంతో మనకు బంధం ఏదో ఉందని బాధపడతాం. 17 భాషలల్లోకి అనువదింపబడి ప్రపంచమంతా సంచలనం కలిగించిన దీన్ని హెచ్.బి.ఓ. వారు సినిమాగా కూడా తీశారు. ప్రజాశక్తి వారు ముందు ధారావాహికంగా వేసి, ఇప్పుడు పుస్తకంగా ప్రచురించారు. పేర్లు తప్ప తెలుగు పాఠం ఎంతో సరళంగా సాగిపోతుంది.




**✦ దీపశిఖ :** శ్రీరమణ మంచిమాటతో మొదలయిన 'దీపశిఖ' డా. సుశీలగారి జీవితానుభవాలను కథలు (?)గా, యాత్రా విశేషాలుగా చాలా సాదాసీదాగా చెప్పినట్లే వుంటుంది. కాని ఈ కథనం(?)లో ఒక ఆత్మీయత-ఆప్యాయత రచయిత్రికి - పాత్రలకు (?) సంబంధించినది పాఠకులను పెనవేసుకుపోతుంది. ఇవాళ రేపు వస్తున్న వస్తుప్రధానమైన కథలతో-వార్తల చుట్టూ తిరిగే కథనాలతో పోలిస్తే ఇది పెద్ద ఊరట! డా. సుశీల ఎటువంటి ముసుగులు లేకుండా నిజాయితీగా ఏకరువుపెట్టిన ఎన్నో అనుభవాల కథనాలు చదివే వాళ్ళను కూడా ఆ దృష్టితో చూడమని అడుగుతాయి. తనచుట్టూ వున్న సమాజంలో - జీవితంలో ఎన్ని చూడవలసిన పాత్రలు (వ్యక్తులు) ఉన్నారో; వారి కష్టసుఖాలు ఎలా పంచుకోవచ్చో కూడా మనకు చెప్పక చెపుతుంటారు. ఈ నాటి విలువల ఎడారిలో ఒయాసిస్ లాగానే వుంటుంది ఈ సంపుటి. 'దీపశిఖ'లో అమెరికా గృహిణి స్థైర్యం-సేవాతత్పరత; 'కరువు'లో అమ్మ లేని శూన్యం, 'మిఠాయి కొట్టు'లో కాలంతో పరుగెత్తలేని వ్యాపారి, 'నలుసంత నమ్మకం'లోని విస్తృతి-'నేను చూసిన చిట్టితల్లి' లో ఓ పసిదాని పరిపక్వత; ఇవన్నీ మనల్ని ఆశ్చర్యపరచకుండానే ఒక ఉద్వేగం కలిగిస్తాయి. ఇంకా మనం బ్రతుకుతున్న సమాజం ఆరోగ్యంగానే వుందనే నమ్మకం కలుగుతుంది. **(ప్రతులకు : 9391015063)**



*ఈ క్రింది పుస్తకాలు మీకు అవసరమయితే మాకు తెలియచేయండి. వాటి విలువకు తపాలా ద్వారా పంపిస్తాం.*

**I. మిసిమి ప్రచురణలు** ₹

| | | | |
|---|---|---|---|
| 1. | బాపు బొమ్మలు | (హార్డ్ బౌండ్) | 200.00 |
| 2. | మహాబౌద్ధ విజ్ఞాన సర్వస్వ నిఘంటువు | *అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి* | 500.00 |
| 3. | బుద్ధుని దీర్ఘ సంభాషణలు | " " | 200.00 |
| 4. | బుద్ధుని మధ్యమ సంభాషణలు-1 | " " | 200.00 |
| 5. | బుద్ధుని మధ్యమ సంభాషణలు-2 | " " | 200.00 |
| 6 | ఆచార్య నాగార్జునుడు | " " | 150.00 |
| 7. | దూర తీరాలలో... | *వల్లభనేని అశ్వినీకుమార్* | 60.00 |
| 8. | అమాహ | " " | 60.00 |
| 9. | అంతర్వీక్షణం | " " | 50.00 |
| 10. | సిద్ధార్థ | " " | 50.00 |
| 11. | నాలో నేను | " " | 30.00 |
| 12. | కథాంజలి-1 | *ఎస్సారె* | 80.00 |
| 13. | కథాంజలి-2 | " " | 110.00 |
| 14. | THE THUNDERCLOUD | S.R.A. | 120.00 |
| 15. | భట్టిప్రోలు కథలు | డా. నక్కా విజయరామరాజు | 150.00 |
| 16. | రెండు దశాబ్దాలు - కథ 1990-2009 | కథా సాహితి | 150.00 |
| 17. | IN QUEST OF UTOPIA | Mrs. Daggubati Purandeswari | 250.00 |
| 18. | గురవాయణం | డాక్టర్ *గురవారెడ్డి* | 150.00 |

**II. వేమన ఫౌండేషన్ ప్రచురణలు**

| | | |
|---|---|---|
| 1. | లోకకవి వేమన - *మరుపూరు కోదండ రామిరెడ్డి* | 100.00 |
| 2. | మన వేమన - *ఆరుద్ర* | 80.00 |
| 3. | వేమన - *నార్ల వెంకటేశ్వరరావు* | 50.00 |
| 4. | VEMANA - *V.R. Narla* | 50.00 |
| 5. | VEMANA - Through Western Eyes. - *V.R. Narla* | 50.00 |
| 6. | విశ్వకవి వేమన - *గుర్రం వెంకటరెడ్డి, పోచన రామిరెడ్డి* | 100.00 |
| 7. | పురాణ ప్రలాపం *(ప్రొ. హరిమోహన్ ఝా, అనువాదం : జె. లక్ష్మిరెడ్డి)* | 100.00 |
| 8. | THE FIRST POETICAL READER *(Walter Joyes and N.C. Sashacharloo)* | 50.00 |
| 9. | వేమన - *రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ* | 100.00 |
| 10. | వేమన ఉపదేశామృతం - *ఎస్.ఎమ్. సుభాని* | 25.00 |

**III. ధర్మదీపం ఫౌండేషన్ ప్రచురణలు**

| | | |
|---|---|---|
| 1. | బౌద్ధ ధర్మ దర్శనమ్ *(రాహుల్ సాంకృత్యాయన్ ; అనువాదం : బి. గోవర్ధన్)* | 70.00 |
| 2. | మహామానవ బుద్ధ *(రాహుల్ సాంకృత్యాయన్ ; అనువాదం : డా. జె. లక్ష్మిరెడ్డి)* | 75.00 |
| 3. | మిళిందపన్హ : ఉపమలు - *బోధ చైతన్య* | 75.00 |
| 4. | మహా పరిత్తం - *బోధ చైతన్య* | 100.00 |
| 5. | జాతక కథలు - *శివశంకర స్వామి* | 60.00 |
| 6. | బ్రాహ్మణ, బౌద్ధ, హిందూ మతాలు - అన్నపరెడ్డి బుద్ధఘోషుడు | 40.00 |

**IV. ఆర్ట్స్ & లెటర్స్ ప్రచురణలు**

| | | |
|---|---|---|
| 1. | తెలుగా, ఆంధ్రమా? - వాగరి | 40.00 |

మిసిమి
మాసపత్రిక

**Kala Jyothi Process Pvt. Ltd.,**

1-1-60/5, R.T.C. 'X' Roads, Musheerabad, Hyderabad - 500 020. Ph. 040-27645536

E-mail : misimi_monthly@yahoo.in ; Visit us at : www.misimi-monthly.com

**మిసిమి** *విజ్ఞాన దాయకం, వినోద ప్రసాదం!*

**మిసిమి** పత్రిక ప్రతినెలా మీ ముంగిట చేరేందుకు మీరు చేయాల్సిన చిన్న పని, ఈ క్రింది వివరాలు మీ సంవత్సర చందా ₹200/- తో పాటు పంపండి. బయటి చెక్కులకు అదనంగా ₹30/- కలపండి.

1. **పేరు :** ..............................................................

2. **చిరునామా :**

    ఇం.నెం. ..............................................................

    వీధి ..............................................................

    పేట ..............................................................

    ఊరు ..............................................................

    పిన్ ..............................................................

    సెల్ ..............................................................

3. **సంతకం :** ..............................................................

---

**Our A/c Details for Online Transfer :-**

| | | |
|---|---|---|
| Bank | : | STATE BANK OF INDIA |
| Account | : | MISIMI |
| A/c. No. | : | 10261569316 |
| Branch | : | Saifabad, Hyderabad, INDIA |
| IFS Code | : | **SBIN0007315** |

---

చందాలు **మిసిమి** పేర ఈ క్రింది చిరునామాకు పంపించగలరు.

మిసిమి
మాసపత్రిక

**Kala Jyothi Process Pvt. Ltd.,**
1-1-60/5, R.T.C. 'X' Roads, Musheerabad, Hyderabad - 500 020.
Ph. 040-27645536, E-mail : misimi_monthly@yahoo.in
Visit us at : www.misimi-monthly.com



కష్టాల కౌగిలి

MISIMI / మిసిమి / RNI Regd.No.45042/90 Telugu Monthly, Hyderabad - 500 020
Postal Regd.No.H/SD/191/2009-11



అందానికి వందనం...